**రిపబ్లిక్ డే శుభాకాంక్షలు**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ, 'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

26-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 356, పేజీలు : 10+4 వెల : 6.50

రాహుల్ గాంధీపై కేసు సిఐడికి బదిలీ 2లో

కుటుంబ పార్టీలను ఓడించండి: ప్రధాని మోడీ 5లో

## కాగ్ నియామకంపై 'సుప్రీం'లో పిల్

### కేంద్రం స్పందన కోరిన కోర్టు!



**న్యూఢిల్లీ, జనవరి 25:** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నియామక ప్రక్రియపై దాఖలైన పిల్‌పై సుప్రీంకోర్టు గురువారం కేంద్ర స్పందన కోరింది. కాగ్‌ను నియమించే కార్యనిర్వాహక వ్యవస్థలో పారదర్శకత లోపించిందని, నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా లేదంటూ సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ వాదనలను సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకున్నది. అనుపమ్ కులశ్రేష్టతో పాటు పలువురు పిల్‌ను దాఖలు చేయగా ధర్మాసనం కేంద్ర న్యాయ, ఆర్థిక మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. కాగ్ నియామకం కోసం అనుసరించిన ప్రక్రియ భారత రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుత విధానంలో కేంద్ర కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలోని క్యాబినెట్ సెక్రటేరియట్, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఆడిటర్ నియామకానికి సంబంధించి షార్ట్‌లిస్ట్ చేసిన పేర్ల జాబితాను ప్రధాని పంపుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. షార్ట్‌లిస్ట్ చేసిన పేర్లను ప్రధానమంత్రి పరిగణలోకి తీసుకుంటారని, ఇందులో ఒక పేరును రాష్ట్రపతి ఆమోదం కోసం సిఫారసు చేశారని, ఆమోదం పొందిన తర్వాత ఎంపికైన వ్యక్తిని కాగ్‌గా నియమిస్తారని పిల్ పేర్కొన్నది. ప్రస్తుత విధానంలో కేబినెట్ సెక్రటేరియట్ ప్రధానమంత్రి పరిశీలన కోసం స్థాపిత ప్రమాణాలు లేకుండా పేర్లను షార్ట్‌లిస్ట్ చేస్తుందని ప్రధానమంత్రి ప్రతిపాదించిన ఒకే పేరును రాష్ట్రపతి ఆమోదించే ఈ ప్రక్రియ కాగ్ స్వతంత్ర.. రాజ్యాంగం ఉద్దేశానికి విరుద్ధంగా ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. కాగ్ నియామకానికి ప్రస్తుత విధానంలో స్వతంత్రత లేనట్లుగా కనిపిస్తోందని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థాపకులు కార్యనిర్వాహక, శాసనసభ నుంచి కాగ్ స్వతంత్రత అతి ముఖ్యమైన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని, అనధికారిక ప్రభుత్వ వ్యయాన్ని నిరోధించడం ద్వారా కాగ్‌ని అప్రమత్తమైన పర్యవేక్షకుడిగా ఏర్పాటు చేయడమే వారి వారి ఉద్దేశమని పిల్ పేర్కొంది. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ రాజ్యాంగ ఆడిటర్‌గా వ్యవహరిస్తారు.

## రూ.3,119 కోట్లతో సెల్ టవర్లు

### గిరిజన శివారు ప్రాంతాలకు నెట్‌వర్క్ విస్తరణ: సిఎం జగన్



**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన,ఆదివాసీ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో 300 4జి సెల్‌టవర్స్‌ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్ గురువారం ప్రారంభించారు గిరిజన.ఆదివాసి శివారు ప్రాంతాల్లో సమర్ధవంతమైన టెలికాం సేవలు అందించేందుకు ఎయిర్‌టెల్ ఆధ్వర్యంలో 136,జియో ఆధ్వర్యంలో 164 టవర్లు ఏర్పాటు చేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 246,పార్వతీపురం మన్యం జిల్లాలో 44,ప్రకాశం జిల్లాలో 4,ఏలూరులో 3,శ్రీకాకుళంలో 2,కాకినాడలో 1 టవర్ ఏర్పాటయ్యాయి.ఈ సందర్భంగా వర్చువల్ సమావేశంలో గిరిజన ప్రాంతాల జిల్లా కలెక్టరేట్‌లనుంచి,ఇతర ప్రాంతాలను సిఎం జగన్ ఇంట్రాక్ట్ అయ్యారు.పలువురు తమకు టెలికమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినందుకు సిఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.సిఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ 300టవర్లు,జూన్‌లో 100 టవర్లు ఏర్పాటు చేసారన్నారు.దాదాపు రూ.400 కోట్లు ఖర్చు ఇందుకు చేసారన్నారు. 400టవర్లు ఏర్పాటు ద్వారా 2.42లక్షల మందికి ఉపయోగకరమన్నారు ఇవాళ ఏర్పాటుచేసిన టవర్లుద్వారా 2లక్షల మందికి ఉపయోగం అన్నారు. మొత్తంగా కలిపి 2887 టవర్లును ఏర్పాటు చేస్తున్నారు.మొత్తంగా రూ.3,119 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.టవర్లు అవసరమైన భూములను వెంటనే అప్పగించడం జరిగిందన్నారు. 5,549 గ్రామాలకు పూర్తిమెబైల్ టెలికాం సేవలు అందుతాయన్నారు. అత్యంత మారుమూల ప్రాంతాల నెట్‌వర్క్‌పరిధిలోకి వస్తాయన్నారు. సమాచార సంబంధాలు బాగా మెరుగు పడతాయన్నారు.ఈ ప్రాంతాలకు పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు.వేగంగా,పారదర్శకంగా పనులు ముందుకు సాగుతాయన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలు, ≫2

## మన వారసత్వ సంపద 'అయోధ్య'

### గణతంత్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25:** చరిత్రాత్మకమైన అయోధ్యరామమందిర ప్రారంభోత్సవంభారత నాగరికత వారసత్వ సంపదకు చిహ్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే కాకుండా న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి కూడా ఈ అయోధ్య రామమందిర నిర్మాణం స్పష్టంచేస్తుందన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి జాతికి సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలన్నింటికంటే నేడు భారత్‌లో సొంత ఇల్లులేని ≫2

## 27 నుంచి సిఎం జిల్లాల పర్యటన

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త:** మొత్తం 26 జిల్లాలకు కలిపి ఐదు బహిరంగ సభల ఏర్పాటు. భీమిలిలో తొలి బహిరంగ సభ ఏర్పాటు. ఫిబ్రవరి 10లోపు అన్నిసభలు పూర్తయ్యేలా షెడ్యూల్ ఖరారైనట్లు పార్టీ వర్గాల వెల్లడి. సిఎం జగన్మోహన్ రెడ్డి 27నుంచి జిల్లాల్లో పర్యటించనున్నారు. బహిరంగ సభల్లో పాల్గొనడంతోపాటు కేడర్‌తో సమావేశాలు నిర్వహిస్తారు. కొన్ని జిల్లాలకు కలిపి ఒకే చోటు బహిరంగ సభఏర్పాటు చేయడం అనంతరం జిల్లాల వారీగా కార్య కర్తలతో సమావేశమయ్యేలా జగన్ పర్యటన షెడ్యూల్ ఖరారుచేశారు. 27న ఉత్తరాంధ్రలోని భీమిలిలో తొలి బహిరంగ సభ జరుగుతుంది. మొత్తం 26జిల్లాలకు కలిపి అయిదుచోట్ల బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 10లోగా అన్ని సభలను పూర్తి చేసేలా షెడ్యూల్ ఖరారైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# రాష్ట్రంలో ఎన్నికల వేడి

## పర్యటనల్లో నేతలు బిజీబిజీ

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త :** ఏపిలో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఈ నెల 27 నుంచి సీఎం జగన్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 27 నుంచి రా కదలిరా రెండో షెడ్యూల్ రెడీ చేసుకున్నారు టీడీపి అధ్యక్షుడు చంద్రబాబు నెలాఖారులో క్షేత్రస్థాయి పర్యటనలు చేయనున్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీల నేతలంతా పర్యటనల షెడ్యూళ్ల ఫిక్స్ చేసుకున్నారు. వై నాట్ 175 అని టార్గెట్ పెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దానికి తగ్గట్టుగానే ప్రణాళికలు రచిసూనత ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే గత నెల రోజులుగా నియోజకవర్గాల వారీగా ఇన్‌ఛార్జ్‌ల మార్పులపై దృష్టి పెట్టారు. త్వరలో చివరి విడత జాబితా విడుదలపై కసరతునత చేస్తున్నారు. మిగిలిన స్థానాల్లో కూడా ఇన్‌ఛార్జ్‌ల మార్పులు చేర్పులను ఈ నెల 27 నాటికి పూర్తి చేయాలని జగన్ భావిస్తున్నారు.

మొత్తం అభ్యర్థుల ఎంపిక తర్వాత ప్రజల్లోకి వెళ్లనున్నారు. సీఎం జగన్ ఇప్పటి వరకూ సంక్షేమం అభివృద్ధిపై దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి ఈ నెల 27 నుంచి రాజకీయ సభలు పెట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఈ నెల 27లోగా అభ్యర్థుల ఎంపిక పూరినత చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్లనున్నారు. వైసీపీ అధినేత జగన్ ఈ నెల 27న ఉత్తరాంధ్రలోని భీమిలిలో మొదటి బహిరంగ సభలో పాల్గొంటారు. మొత్తం 26 జిల్లాలకు కలిపి అయిదు చోట్ల బహిరంగ సభలు ఏరానపటు చేస్తున్నారు. ఫిబ్రవరి 10వ తేదీలోగా అన్ని సభలను పూర్తి చేసేలా షెడ్యూల్ రూపొందించారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ కేడర్ కీలక పాత్ర పోషిస్తారు. అందుకే కేడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు సీఎం జగన్ పార్టీల అభ్యర్థుల మార్పు ఎందుకు చేయాల్సి వచ్చింది. ఎక్కడెక్కడ ఏ విధంగా ప్రజల్లోకి వెళ్లాలి వచ్చే ఎన్నికల్లో గెలుపునకు ఏం చేయాలి, కేడర్ క్రియాశీలత వంటి అంశాలపై జగన్ దిశానిర్దేశం చేయనున్నారు. ఇలా చేయడం ద్వారా కొత్తగా నియమించిన ఇంచార్జ్ లకు కేడర్ నుంచి మంచి సహకారం అందుతుందని భావిస్తున్నారు. ఈ నెల 27 నుంచి 3 రోజుల పాటు రా కదలి రా కదలిరా రెండో షెడ్యూల్ ప్రారంభం కానుంది. 27, 28, 29న ఆరు నియోజకవర్గాల్లో సభలుంటాయి. 27న పీలేరు, ఉరవకొండ, 28న నెల్లూరు రూరల్, పత్తికొండ, 29న రాజమండ్రి రూరల్, పొన్నూరులో చంద్రబాబు సభలుంటాయి. అలాగే ఈ నెలాఖరు నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలుంటాయి. రోజుకి మూడు సభల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు మొత్తం 5 జోన్లుగా విభజించుకుని ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్రా, రాయలసీమ జోన్ 1, రాయలసీమ జోన్ 2గా విభజించారు. ఎన్నికల కార్యక్రమాల కోసం 191 మందితో కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు మూడేసి చొప్పున సభలలో పాల్గొంటారు. పవన్ మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళికలు రూపొందించారు. అటు ఏపి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యాటనలకు శ్రీకారం చుట్టారు.

వైఎస్ షర్మిల చేపట్టిన జిల్లాల పర్యటన ఈ నెల 23 నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమై ఈ నెల 31న కడప జిల్లాలో ముగుస్తుంది. తొలిరోజున శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో షర్మిల పర్యటించారు. బుధవారం విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో స్థానిక నేతలతో సంప్రదింపులు జరిపారు. గురువారం కాకినాడ, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు. 26న తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలు, 27న కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలు. 28న బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు, 29న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలు, 30న శ్రీ సత్య సాయి అనంతపురం, కర్నూలు జల్లాలు, 31వ తేదీన నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో షర్మిల పర్యటన కొనసాగుతుంది. ఇడుపులపాయతో షర్మిల పర్యటన ముగుస్తుంది. ఈ పర్యటనలో జిల్లాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహిస్తారు షర్మిల. ఆయా జిల్లాల్లో పార్టీ పరిస్థితి ఎలా ఉంది. పార్టీని బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్య చేపట్టాలి అనే అంశాలపై చర్చిస్తారు.



చిరంజీవి



వెంకయ్య నాయుడు



ఉమామహేశ్వరి

## 132 మందికి 'పద్మ' పురస్కారాలు

### చిరంజీవి, వెంకయ్యలకు పద్మవిభూషణ్

### 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ

**న్యూఢిల్లీ, జనవరి 25:** వివిధరంగాల్లో సేవలందించిన నిష్ణాతులకు కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులుప్రకటించింది. కళలు, సాంస్కృతికం, ప్రజావ్యవహారాలు, వైద్యరంగం సామాజిక సేవల రంగాల్లో అనితరసాధ్యమైన సేవలందించినందుకుగాను వివిధ రంగాల ప్రముఖులకు ఈ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోతనసవం వేళ కేంద్ర ప్రభుత్వంపద్మపురస్కారాలను కూడా ప్రకటించడం విశేషం. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు ఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పురస్కారాలు ప్రకటించగా వీటిలో ఐదుగురికి పద్మవిభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. దేశ అత్యున్నత పురసానకరమైన భారత రతన్నను బీహార్ జననాయక్ మాజీ సీఎం కర్పూరిఠాకూర్‌కు మరణానంతరం ప్రకటించిన సంగతి తెలిసిందే. పద్మవిభూషణగా తమిళనాడునుంచి వైజయంతిమాల బాలి, ఎపి నుంచి కొణిదెల చిరంజీవి కళారంగంలోను, ≫2



గురువారం కాకినాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

## బాబు, జగన్‌ల వల్లే ఈ దుస్థితి

### పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే చంద్రబాబు, జగన్ అన్నే కారణమని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నా కుటుంబాన్ని చీల్చింది అని పెద్ద మాటలు మాట్లాడారు జగన్ ≫2

## ఎన్నికలకోసం 982 పోస్టులు

### నిఘా పెంచేందుకు 105 అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి



**విజయవాడ.జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న సాధారణ ఎన్నికల పటిష్ట నిర్వహణకుగాను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం (కలక్టరేట్లు) అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గ రిజర్నింగ్ అధికారుల కార్యాలయాలకు 982 పోస్టులను మంజూరు చేయడం జరిగిందని కావున ఆ పోస్టులను త్వరగా భర్తీచేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కటక్టర్లతో వీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎన్నికలతోసంబంధం ఉండి మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వివిధ శాఖల అధికారుల బదిలీ ప్రక్రియ దాదాపు పూర్తయిందని పేర్కొన్నారు. ఇప్పటికే పిఆర్ అండ్ ఆర్డీ, ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరోల్లో బదిలీల ప్రక్రియ పూర్తి అయిందని అన్నారు. పోలీస్, రెవన్యూ శాఖల్లో కొంత మేరకు బదిలీలు జరగా మిగాతా బదిలీలు ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖలో బదిలీలు కూడా రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సిఎస్ జబహర్ రెడినడ ఆదేశించారు.రానున్న ఎన్నికల్లో పటిష్ట నిఘాకై రాష్ట్ర వ్యాప్తంగా 105 అంతర్ రాష్ట్ర చెక్కు పోస్టులను ఏరానపటు చేయగా వాటిలో 20 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు కాగా పోలీసుశాఖద్వారా 62, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో ద్వారా 9, అటవీశాఖ ద్వారా 14 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని సిఎస్ జవహర్ రెడినడ పేర్కొన్నారు. గత నెల రోజుల్లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ద్వారా 2 కోట్ల 35 లక్షల నగదు, 51 వేల 143 లీటర్ల మద్యం, 1323కిలోల వివిధ మాదక ద్రవ్యాలను ఇతర విలువైన లోహాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు.

## ఉద్యమ ధీరులు అమరావతి రైతులు

### మహిళామణులకు పాదాభివందనాలు: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా రాజధాని అమరావతి విధ్వంసానికి శ్రీకారం చుట్టి జనవరి 25 నాటికి 1500 రోజులు పూర్తవుతుందని, రాష్ట్రభవిష్యత్ కోసం నిర్మించతలపెట్టిన అమరావతిని పూర్తిచేయలేని పాలకులు మూడు రాజధానులంటూ రాష్ట్రం పరువు తీశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. ఎపికి రాజధాని ఏది? అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థితిలో ఎపి ప్రజలకు దిగజార్చారన్నారు.. నాలు గున్నరేళ్లలో ఉద్యమాన్ని అణగదొక్కేందుకు , రైతుల గొంతు నొక్కేందుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం చేయని అరాచకాలు లేవన్నారు. రాజధానికోసం రైతులు పాదయాత్ర చేపడితే జగన్‌రెడ్డి దాన్ని విధ్వంసం చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు.. అమరావతి ఉద్యమాన్ని అణచి వేసేందుకు వైఎస్సార్సీ ప్రభుత్వం మొదట్నుంచి ప్రయత్నంచేస్తూనే ఉందన్నారు. దానిలో భాగంగానే 144 సెక్షనన, పోలీసు చట్టంలో సెక్షన్ 30 వంటివి ప్రయోగించి గ్రామాల్ని తన గుప్పిట్లో పెట్టుకుని అరాచకాలకు తెగబడ్డారన్నారు. అమరావతి కోసం 1500 రోజులుగా ఉద్యమాలు చేస్తున్న రైతులు, మహిళలు పెయిడ్ ఆర్టిస్టులంటూ అవమానాలకు గురిచేశారన్నారు. రాజధాని మహిళల కట్టుబొట్టులపైకూడ విమర్శ లకు పాల్పడ్డారన్నారు.

పోలీసుల లాఠీ దెబ్బల్ని, హింసా కాండను తట్టుకుని మహిళలు, రైతులు ముందు వరుసలో ఉండి అమరావతి ఉద్యమాన్ని నడిపిం చటం వారి ధీరత్వానికి నిదర్శనమన్నారు. న్యాయ దేవతను నమ్ముకునన రైతులు హైకోర్టు, సుప్రీం కోర్టులకు వెళ్లి విజయాలుసాధించటం జగన్‌రెడ్డికి చెంపపెట్టు అన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం 33 వేలఎకరాల భూములిచ్చిన రైతున్నల మనోభావాలను దెబ్బతీసేలా జగన్‌రెడ్డి కారకులయ్యారన్నారు. నూరుగొడ్లను తిన్న రాబందు ఒక్కగాలి వానకు చస్తుందన్నట్టుగా 151 సీట్లు వచ్చాయని విర్రవీగుతున్న జగన్‌రెడ్డికి ఒక్క అమరావతి అంశంతోనే మట్టికరవటం తథ్యమన్నారు.

## స్పీకర్ నోటీసులపై రెబెల్స్ లేఖాస్త్రాలు

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిడిపి ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. మూడేళ్ల క్రితం రాజీనామా చేసిన టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ ఆమోదించగా. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపికి అనుకూలంగా ఓటు వేయటంతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. వైఎస్సార్సీ ఫిర్యాదు ఆధారంగా ఆ నలుగురికి స్పీకర్ నోటీసులు జారీచేశారు.వైఎస్సార్సీ రెబెల్ ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణరెడ్డి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఉండవల్లి శ్రీదేవి స్పీకర్ తమ్మినేని సీతారాం నోటీసులకు రిప్లై ఇచ్చేందుకు నాలుగు వారాల గడువు కోరుతూ ఆ లేఖల్లో పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తనను విశ్రాంతి అవసరమని డాక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్‌ను స్పీకర్‌కు రాసిన లేఖకు జతచేశారు మేకపాటి. అయితే వైఎస్సార్సీ రెబెల్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు రాసిన లేఖలో ప్రధానంగా సహజ న్యాయ సూత్రాల ప్రకారం రిప్లై ఇవ్వడానికి 30 నుంచి 60 రోజుల సమయం ఇవ్వాల్సి ఉంటుంది. నోటీసుతో పాటు పంపిన పేపర్, విడియో క్లిప్పింగ్‌లు అసలైనవో మార్ఫ్ చేసినవో నిర్ధారించుకోవాలి. మాపై ఫిర్యాదు చేసిన వాళ్లు ఇచ్చిన ఆధారాల ఒరిజినల్స్ ఇవ్వాలి. సోషల్ మీడియా పోస్టింగులకు సంబంధించిన ఐపీ అడ్రస్సులు ఇవ్వాలని స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టికి తీసుకెళ్లారు.

## చంద్రబాబుతో జెసి సోదరులు భేటీ

### 'అనంత' ఎంపి సీటు కోసం వ్యూహాలు

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడును గురువారం జెసి సోదరులు హైదరాబాద్‌లో కలిశారు. తండ్రులు, కొడుకులు నలుగురు ప్రత్యేకంగా ఎన్నికల సమయంలో కలవడంచాలాసేపు చర్చించడం విశేషం. చంద్రబాబునాయుడు స్వగృహంలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు జెసి పవన్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి, ఆయన తనయుడు జెసి అస్మిత్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసినట్లు సమాచారం. అనంతపురం పార్లమెంట్‌కు రాబోయే ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేయాలని టిడిపి యువనేత జెసి పవన్‌రెడ్డి ఆశిస్తున్నాడు. అనంతపురం పార్లమెంట్ నుంచి తన పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇస్తే అనంతపురం పార్లమెంట్‌తో మిగతా శాసన సభ స్థానాలుకూడా గెలుపు బాధ్యతలను తీసుకొంటామని జెసి సోదరులు చెబుతున్నట్లు సమాచారం.పార్టీ అధినేత చందబాబు వారికి ఏమి హామీ ఇచ్చారు అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే వైఎస్సార్సీలో అనంతపురం పార్లమెంట్ సీట్‌ను శంకర్ నారాయణ (కురుభ), హిందూపురం పార్లమెంట్ సీటును మాజీ ఎంపి శాంత (వాల్మీకి)లకు ఇచ్చారు. వీరికి పోటీగా ఎంపి సీటులకు టిడిపితరపున మాజీ ఎంపిలు బి.కె.పార్థసారధి, కాలువ శ్రీనివాసులును బరిలోకి దింపే అవకాశం ఉందని టిడిపిలో చర్చ జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే వాళ్లు ఇద్దరు ఎంపిలు వెళ్లేందుకు ఒప్పుకోవటం లేదు. ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలని కాలువ, బి.కె.గట్టి పట్టుదలతో ఉన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి స్థానం నుంచి కల్లో టిడిపి తరపున జెసి అస్మిత్‌రెడ్డి పోటీ చేసిన ఓడిపోయారు. ఆయనే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గాఉన్నారు. అయితే తాడిపత్రి నియోజకవర్గంలో యువ చైతన్య యాత్రను జెసి ప్రభాకర్‌రెడ్డి గత ఐదు రోజులుగా చేస్తున్నారు. గురువారం నిలుపుదల చేసి హైదరాబాద్ పోవడంతో తాడిపత్రి సీటు విషయంలో పార్టీ అధిష్టానవర్గం పిలిచిందని చర్చ కూడా జరుగుతుంది. ఈ నేపథ్యంలో అనంతపురం పార్లమెంట్ టిడిపి టిక్కెట్‌ను జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి గట్టిగా అడుగుతున్నాడు.

వార్త, తాడేపల్లిగూడెం, శుక్రవారం 26 జనవరి 2024



గణతంత్ర దినోత్సవంకోసం ఢిల్లీలో రిహార్సల్స్ నిర్వహిస్తున్న దృశ్యం

# 31న మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి మండలి సమావేశం ఈ నెల 31వ తేదిన బుధవారం 11గంటలకు జరుగుతుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు యుఓ నోటు ద్వారా సమాచారం తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.పలు సంక్షేమ పథకాలు.,నూతన పథకాలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.వచ్చే నెల మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అంశంపైన ఈ సమావేశంలో చర్చకు రావొచ్చు.ఇప్పటికే ప్రభుత్వ శాఖలన్నింటి నుంచి ఆర్థికశాఖ ప్రతిపాదనలను కోరింది.అమలవుతున్న సంక్షేమ పథకాల చివరి విడత చెల్లింపు తేదిలపైన మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు.

# బాబు, జగన్‌ల వల్లే ఈ దుస్థితి

≫ అన్న దేవుడే గుణపాఠం చెప్తారని, ఇవ్వాళ వైఎస్ఆర్ కుటుంబం చీలిందని అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే అధికారంలోకి వచ్చాక మంత్రులను చేస్తా అన్నారు. ఇవ్వాళ వాళ్లలో ఎంతమంది మంత్రులుగా ఉన్నారు అని షర్మిల ప్రశ్నించారు. వాళ్ల రాజీనామాలు చేస్తే అమ్మ, నేను వాళ్ల కోసం తిరిగాం. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం. వాళ్ళను గెలిపించాం. వైఎస్సార్ కష్టాల్లో ఉందని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని, పిల్లలను పక్కన పెట్టి ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్నా ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కదా అని ఆ యాత్ర కూడా చేశా.. తెలంగాణాలో కూడా ఓదార్పు యాత్ర చేశా.. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడ కుండా అండగా నిలబడ్డా ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా .మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహనరెడ్డి ముఖ్య మంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహన్‌రెడ్డి వేరే మనిషిగా మారిపోయారు అని షర్మిల ఆవేదన వ్యక్తంచేశారు. నాకువ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా ఫర్వాలేదు అనుకున్నా. తాను మంచి ముఖ్యమంత్రి అయితే చాలు. వైఎస్ఆర్ పేరు ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్నా. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బీజెపికి బానిసలుగా మారారు. బీజెపికి ఒక్క ఎమ్మెల్యే లేడు, ఎంపి లేడు అయినా ఏపిలో బీజెపి రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని, రాష్ట్రాన్ని బీజెపి దగ్గర తాకట్టు పెట్టాడు. పోలవరం ప్రాజెక్టు వైఎస్ఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అంతకుముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్ఆర్ చేశారు. వైఎస్సార్ 2004లో ముఖ్యమంత్రి అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో 4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షలఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశాయని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదాకల్పించింది. బాబు అధికారంలోకి వచ్చాక అంచనా వ్యయం 30వేల కోట్లకు పెంచారే తప్ప ఉపయోగం లేదని వైఎస్ఆర్ పవిత్రం మీలో కనిపిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు.వైఎస్సార్ ప్రజల మనిషి. ప్రజల మధ్యే బ్రతికారు ఇప్పుడు జగన్ ఒక నియంత. పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నారు. ప్రజలకు కనపడరు. ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖరరెడ్డి వారసులు అని షర్మిల జగన్‌ను పరోక్షంగా ప్రశ్నించారు.ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్లను అందర్నీ దూరం చేశారు.నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని. నన్ను కాంగ్రెస్ ఏపికి వెళ్ల మంటే పని చేయాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ బీజెపి చేస్తున్న తెరవెనుక రాజకీయాలను తెలుసు కున్నా. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి నేను ఇక్కడ పని చేయాలని అనుకున్నా. ఇది వ్యక్తి గత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే 2019లోనే తీసుకున్న ఈ నిర్ణయంతో నేను టార్గెట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు. అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమేనని షర్మిలారెడ్డి అన్నారు.



గురువారం ఓటర్లు దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# ప్రజాస్వామ్య పరిరక్షణ అస్త్రం ఓటు

## గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటు అనేది విలువ కట్టలేని పరికరమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఈ సాధనంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సుస్థిరమైన ఆలోచన విధానంతో ఓటును వినియోగించుకోవడం వల్ల, మనం ఆశించిన ప్రయోజనాలను సాధించవచ్చున్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారితో ఆయన ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగం నిర్దేశించిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.పలువురు యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు,నమోదు ప్రక్రియపై విశేషంగా అవగాహన కల్పించిన కృష్ణాజిల్లా కలెక్టర్ ఢిల్లీరావుతో సహా పలు ఉన్నతాధికారులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి గమనాన్ని నిర్దేశించడంలో పౌరులంతా బాధ్యతను నెరవేర్చాలన్నారు. సామాజిక ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విధానాలు సక్రమంగా ఉండాలంటే పౌరులు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు అనేది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగ నిర్దేశిత పౌర బాధ్యత కలిగి ఉండాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ట పునాదులు కలిగిఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఓటు కీలకమైన అంశమని తెలిపారు.ఏపీలో 4.08 కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు.2024 తుది జాబితా నాటికి 18-19 ఏళ్ళ వయస్సున్న కొత్త ఓటర్లు 5.07లక్షలని వివరించారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమన్నారు. ఓటరుగా నమోదు కావడం ఎంత ముఖ్యమో,ఆ హక్కును వినియోగించుకోవడం అత్యంత కీలకమన్నారు.యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాహుల్ గాంధీపై కేసు.. సిఐడికి బదలీ

**గువాహటి, జనవరి 25:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అస్సోంలో నిర్వహించిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో ఇటీవల ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. దీంతో రాహుల్ సహా ఇతర నేతపై రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా దీన్ని సిఐడికి బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో సమగ్రమైన దర్యాప్తు కోసం కేసును సిఐడికి అప్పగిస్తున్నట్లు రాష్ట్ర డిజి వెల్లడించారు. ఇటీవల రాహుల్ యాత్ర గువాహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఈ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో ఈ యాత్ర చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందుకు బదులుగా బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. ఈ క్రమంలోనే యాత్ర నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు బారికేడ్లను అడ్డుపెట్టారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు, పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. సమూహాన్ని రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. యాత్ర పేరుతో అస్సోంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడమే కాంగ్రెస్ ఉద్దేశమని, లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీని అరెస్టు చేస్తామని సిఎం పేర్కొన్నారు.

# 'పద్మ' పురస్కారాలు

≫ ప్రజావ్యవహారాలపరంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీహార్‌కు చెందిన సామాజిక సేవకుడు బిందేశ్వర్‌పాఠక్, తమిళనాడునుంచి కళారంగంలో పద్మసుబ్రహ్మణ్యంలు ఎంపికయ్యారు. అలాగే పద్మభూషణులుగా కేరళనుంచి ఎం ఫాతిమా బీవీ, సాహిత్యం విద్య జర్నలిజంలో మహారాష్ట్రకు చెందిన హార్మస్‌జీ ఎన్‌కామా, బెంగాల్‌నుంచి కళారంగంలో మిథున్ చక్రవర్తి, వాణిజ్యం పరిశ్రమలనుంచి కర్ణాటకకు చెందిన సీతారామ్ జిందాల్, తైవాన్‌కు చెందిన యువాంగ్ లీయు, మహారాష్ట్రకు చెందిన అశ్విన్ బాలచంద్‌మెహతా, ప్రజావ్యవహారాల్లో సత్యబ్రత ముఖర్జీ బెంగాల్‌నుంచి ఎంపికయ్యారు. ముఖర్జీకి మరణానంతరం ఈ పురస్కారం అందిస్తున్నారు. మహారాష్ట్రనుంచి ప్రజావ్యవహారాల్లో రామ్‌నాయక్, వైద్యపరంగా గుజరాత్ నుంచి తేజస్ మధుసూధన్‌పటేల్, కేరళనుంచి ఓలంచేరి రాజగోపాల్, మహారాష్ట్రనుంచి దత్తాత్రేయ యఅంబాదాస్‌మయాలు, లడ్డాక్‌నుంచి తోగ్దాన్ రిన్‌పోచే, మహారాష్ట్రనుంచి ప్యారేలాల్‌శర్మ, బీహార్‌నుంచి చంద్రేశ్వర్‌ప్రసాద్ ఠాకూర్, ప్రముఖగాయని ఉషా ఉతప్, మరణానంతరం ప్రముఖ తమిళనటుడు కెప్టెన్ విజయ్‌కాంత్, మహారాష్ట్రకు చెందిన జర్నలిస్టు కుందన్ వ్యాస్‌కు లభించాయి. కాగా తొలుత అన్‌సంగ్ హీరోస్‌పేరిట 34 మందికి పద్మశ్రీ అవార్డులుప్రకటించగా వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు కళాకారులున్నారు. ఎపిలోని తూర్పుగోదావరిజిల్లా కపిలేశ్వరపురానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి, తెలంగాణలో నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన బుర్రవీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, జనగామకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డుల వరించాయి. పద్మశ్రీ అవార్డుల జాబితా విడుదలయ్యాయి. కళారంగంలో పద్మశ్రీ అవార్డులపరంగా డి.ఉమామహేశ్వరి(ఎపి, తెలంగాణనుంచి గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప రా.స్థాన్‌కు చెందిన జానకీలాల్, ఒడిశాకు చెందిన గోపీనాథ్ స్వైన్, త్రిపురకు చెందిన స్మృతిరేఖచక్మా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఓంప్రకాష్‌శర్మ, కేరళనుంచి నారాయణన్ ఈపీ, ఒడిశానుంచి భాగబత్‌ప్రధాన్, పశ్చిమబెంగాల్‌నుంచి సనాతన్‌రుద్రపాల్,తమిళనాడునుంచి భద్రప్పన్ ఎం, సిక్కింనుంచి మచిహన్‌సాసా ,బీహార్‌నుంచి శాంతిదేవీ పాసవాన్, శివన్‌పాసవాన్, బెంగాల్‌నుంచి రతన్‌కహార్, బీహార్‌నుంచి అశోక్‌కుమార్ బిశ్వాస్, కేరళనుంచి బాలకృష్ణన్ సాథనమ్ పుథియ వీతిల్, ఉత్తరప్రదేశ్‌నుంచి బాబూరామ్ యాదవ్, బెంగాల్‌నుంచి నేపాల్‌చంద్రసూత్రదార్‌లు ఎంపికయ్యారు. ఇక సామాజిక సేవారంగంలో కర్ణాటకనుంచి సోమన్న, అస్సాంనుంచి పార్బతి బారువా, ఛత్తీస్‌గఢ్‌నుంచి జగేశ్వర్‌యాదవ్, జార్ఖండ్‌నుంచి చామి ముర్మ్, హరియాణానుంచి గుర్విందర్‌సింగ్, పశ్చిమబెంగాల్‌నుంచి దుఖు మార్ఝి, మిజోరంనుంచి సంగ్థాన్‌కిమాలు ఎంపికయానయరు. ఇక వైద్యరంగంలో ఛత్తీస్‌ఘడ్‌నుంచి హేమచంద్ మాంఝి, గుజరాత్‌నుంచి యజ్దీమాణెక్‌షా ఇటాలియా, కర్ణాటకనుంచి ప్రేమ్‌ధన్‌రాజ్, మహారాష్ట్రనుంచి ఉదయ్‌విశ్వనాథ్‌దేశ్‌పాండేలు ఎంపికయ్యారు. ఇతర రంగాలపరంగా యనుంగ్ జామెహ్‌లెగో, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాంనుంచి సర్వేశ్వర్ బాసుమతరి, కేరళనుంచి సతనయనారాయణ బెలేరి, అండమాన్ నికోబార్‌నుంచి కె.చెల్లమ్మాళ్‌లు ఎంపికయ్యారు.

# రూ.3,119కోట్లతో సెల్ టవర్లు

≫ విలేజీ క్లినిక్స్, ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఇవన్నీ కుడా గ్రామ రూపురేఖలను మారుస్తాయన్నారు.ఈ ప్రాంతంలో టెలికాం సేవలు కారణంగా ఇవి మరింత బలోపేతంగా నడుస్తాయన్నారు. భవిష్యత్తులో 4 జీ సేవలను 5 జీసేవలుగా రిలయెన్స్ అప్‌గ్రేడ్ చేస్తుంది,ఆయా పల్లెల్లో గ్రామ సచివాలయాలు, ఆర్డీకేలు,విలేజీ క్లినిక్స్, ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికి మరింత కనెక్టివిటీ మెరుగైన నాణ్యతతో అంతర్జాల సేవలు అందుతాయి. దీంతో పాటు విద్యార్థులకు ఇ-లెర్నింగ్ అందుబాటులోకి వస్తాయి.ఆరోగ్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయి.ఆర్థికంగాను ఆయా ప్రాంతాలకు మరింత లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని 5,459 ఆవాసాలకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖలతో మాట్లాడుకుని, మార్గదర్శకాలను సులభతరం చేసుకుని, సెల్‌టవర్లు ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఈ వ్యవస్థకు అవసనమైన మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ వ్యవస్థలో అంతర్భాగంగానే టవర్స్‌ను ఏర్పాటు చేసి 4జీ సేవలను గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిన సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ అందరికి అభినందనలు తెలిపారు, కేంద్ర ప్రభుత్వ టెలీ కమ్యూనికేషన్స్ విభాగానికి, జియోకు,ఎయిర్‌టెల్,బీఎస్ఎన్ఎల్ అందరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా,వైద్యం,వ్యవసాయం,పారిశ్రామిక రంగాల్లో మనం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.మహిళలందరి సంక్షేమానికి చర్యలు తీసుకున్నామన్నారు.ఈ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించాలంటే సాంకేతికంగా మనం అభివృద్ధి సాధించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు.అందుకే ఎక్కడో శివారుల్లో ఉన్న గ్రామాల్లో సైతం ప్రతి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అంతర్జాల సేవలు విస్తరించామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కడ ఎటువంటి మార్కెటింగ్ డిమాండ్ ఉందో గుర్తించ వచ్చునన్నారు.

# మన వారసత్వ సంపద 'అయోధ్య'

≫ కుటుంబాలు అత్యంత తక్కువగా ఉండటం మనకు గర్వకారణమని సంక్షేమపథకాలు ప్రపంచంలో ఏదేశంలోనూ లేనివిధంగా అమలు అవుతున్నాయని గుర్తుచేసారు. భారత రత్న అవార్డు పొందిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు ముర్మునివాళులర్పించారు. సామాజిక న్యాయంకోసం ఆయన అవిశ్రాంతంగాపోరాడారని కొనియాడారు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితం అంకితంచేసిన నేత ఠాకూర్ అని అన్నారు. భారత దేశం ప్రజాస్వామ్యానికి తల్లివంటిదని పేర్కొన్న రాష్ట్రపతి పాశ్చాత్యప్రజాస్వామ్య భావన కంటే భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పురాతనమైనదని అన్నారు. భారత్ ప్రస్తుతం అమృత్‌కాల్‌దశలో ఉన్నదని పేర్కొన్న ముర్ము దేశాన్ని కొత్తశిఖరాలకు తీసుకెళ్లే సువర్ణావకాశం దేశప్రజలకు ఉన్నదన్నారు. మనలక్ష్యాలను సాధించడంలోప్రతిపౌరుడి సహకారం చాలా కీలకమని ఆమె అన్నారు. కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్‌పైనా రాష్ట్రపతి ప్రస్తావించారు. టెక్నాలజీ మన జీవితంలో ఎలా సింహభాగం అయిందో కూడా చెప్పారు. అమృత్‌కాల్ కాలం అపూర్వమైన సాంకేతిక మార్పుల కాలం అని పేర్కొన్న ద్రౌపదిముర్ము కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ వంటిసాంకేతిక పురోగతులు మన దైనందిన జీవితంలో కీలకభాగం అవుతున్నాయన్నారు. యువత కొత్త సరిహద్దులను అన్వేషిస్తోందని వారి మార్గంనుంచి అడ్డంకులు తొలగించేందుకు పూర్తిసామర్థ్యం వెలికితీసేందుకు మనం చేయగలిగినంతా చేయాలని యువతను మరింతగా ప్రోత్సహించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వర్ధమాన్ మహావీర్,సామ్రాట్ అశోక, మహాత్మాగాంధీల భోదనలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని కోరారు. అయోధ్యరామమందిరం ప్రనారంభోతనసవం భవిష్యత్తు చరిత్రకారులకు కరదీపికగా ఉంటుందని అన్నారు. ప్రపంచదేశాలకుధీటుగా ప్రతిష్టాత్మకంగా భారత్‌లో జి20 సదస్సును నిర్వహించామని, వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు దౌత్యబంధాలను కూడా మరింత పటిష్టంచేసుకోగలిగామన్నారు. దక్షిణాదిప్రపంచ వాణిగా భారత్ నిలిచిందని, ఆఫ్రికా ఖండానికి జి20 కూటమిలో భాగస్వామ్యం భారత్ వేదికగానే జరిగిందని పేర్కొన్నారు. సంక్షేమపథకాలను అమలుచేయడమే కాకుండా కేంద్రప్రభుత్వం వాటి అమలును మరింత విస్తరించిందని అన్నారు. అభివృద్ధిపథంలోభారత్ శరవేగంగా ముందుకుపోతున్నదని, మన స్థూల దేశీయోత్పత్తి వృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. 2024లో భారత్ అగ్రరాజ్యాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకున్నదన్నారు. నిరుపేదలసంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందని, 81 కోట్లమందికి ఐదేళ్లపాటు ఉచిత బియ్యం పంపిణీ దేశంలోని సంక్షేమపథకాల్లో అత్యంత పెద్దది అని ఆమె కొనియాడారు. ఇంటింటికి కుళాయి పథకం కింద దేశంలో రక్షితమంచినీటిని అందించగలుగుతున్నారని, ప్రజల కనీస అవసరాలు తీరిస్తే అభివృద్ధి మొదలవుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం వల్ల డిజిటల్ విభనను ఏకీకృతంచేస్తుందని, దేశవ్యాప్తంగా ఒకేవిధమైన విద్యావ్యవస్థను తీసుకువస్తున్నదన్నారు. దీనివల్ల విద్యకు నోచుకోని వర్గాలకు సైతం చేరువచేస్తున్నట్లయిందన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీం కింద అందరు లబ్దిదారులకు ఒకే గొడుగు కిందకు తెచ్చామని అందువల్ల కార్పొరేట్ వైద్యం పేదలకు సైతం చేరువ అయిందన్నారు. స్వేచ్ఛ సమానత్వం అనేది ఇపుడు సుసాధ్యం అవుతున్నదని, ఆదిత్య ఎల్‌వన్, చంద్రయాన్ వంటివిచేపట్టి మన అంతరిక్ష శాస్త్రపరిశోధనలు ప్రపంచంలోని అగ్రదేశాలకు ధీటుగా నిలిచాయని అన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నారీశక్తి వందన్ అభియాన్ చట్టంతో మహిళా సాధికారతకు పరిపూర్ణత ఏర్పడిందన్నారు. సుపరిపాలన, సుస్థిర పాలనలో ఇపుడు మహిళల భాగస్వామ్యం కూడాపెరుగుతున్నదన్నారు. మహిళా భాగస్వామ్యం పెరుగుతున్న కొద్దీ అన్నిరంగాల అభివృద్ధిపరంగా మరింత ముందుకు పోతామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టంచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా. 1.20,పుష్యమి ఉ. 10.27,
వ.రా. 12.37-2.23,దు.ఉ. 9.04-9.49
2) మ. 12.50-1.35, శ్రావణ కార్తె
శుభసమయం ఉ. 9.45-10.15
రాహుకాలం-ఉ. 10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ తెలివితేటలు నైపుణ్యం ప్రదర్శించటానికి ఒక చక్కని అవకాశము మీ ముందుకు వస్తుంది.

**వృషభం :** కొనుగోలు అమ్మకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగ యత్నాలపై దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ప్రశాంతంగా ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం వలన ఆర్థికంగా లాభపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటు పాట్లు తప్పక పోవచ్చు. వస్తులాభాలు.

**సింహం :** అనుకున్న కొన్ని కార్యక్రమాలు వాయిదా వేసుకోవలసి వస్తుంది. ధనలాభం.

**కన్య :** రావలసిన బాకీలు సమయానికి అందుతాయి. స్నేహితులతో కాలక్షేపం చేస్తారు.

**తుల :** మీ తెలివి తేటలు మీకన్నా ఇతరులకు ఎక్కువగా ఉపకరిస్తాయి. వైరాగ్య ధోరణిని అవలంబిస్తారు.

**వృశ్చికం :** మీ అనుభవం, సమర్థత మీ వృత్తి ఉద్యోగాలకు చక్కగా ఉపకరిస్తాయి. వాహన కొనుగోలు.

**ధనుస్సు :** బంధువుల నుండి ఆశించిన ఒక ఋణం గురించి వ్యతిరేక వార్తను వినవలసి ఉంటుంది. దైవదర్శనం.

**మకరం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలలో అనుకూలత బాగుంటుంది. రుణాలు తీరుస్తారు

**కుంభం :** సాధించింది కొంతైనా ఎంతో సాధించారనే ప్రచారం అధికంగా ఉంటుంది.

**మీనం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 718707
2nd Prize Rs.7000/- 11232
3rd Prize Rs.3500/-
00000 04336 20120 24606 37307
39540 40970 58573 81674 97142
4th Prize Rs.200/-
0361 0598 1238 4838 6152 6178 6888
7570 7601 9283
5th Prize Rs.100/-
0891 1677 2659 3635 4251 6213 7846
8222 8322 9857
6th Prize Rs.50/-
0209 1320 3366 4463 5734 7049 8398
0373 1472 3424 4479 5753 7215 8417
0409 1499 3559 4619 5946 7242 8467
0696 1547 3667 4656 6146 7274 8474
0838 1578 3668 4666 6402 7292 8832
0839 1872 3673 4783 6447 7310 8948
0950 2318 3684 4957 6453 7402 8987
0955 2367 3782 4977 6559 7442 9227
1040 2407 3975 5179 6595 7673 9343
1075 2434 4000 5260 6603 7706 9677
1094 2674 4008 5313 6614 7714
1117 2699 4199 5336 6794 7716
1122 2809 4364 5379 6797 7813
1267 3009 4379 5677 6821 7917
1270 3229 4383 5731 7042 8193

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 544545
2nd Prize Rs.7000/- 37015
3rd Prize Rs.3500/-
03224 09239 11422 23427 26770
38267 50268 73180 76970 98582
4th Prize Rs.200/-
0325 0627 4419 4589 4863 6735 7506
7517 7617 9172
5th Prize Rs.100/-
1268 1516 3812 4700 6231 6385 7144
7200 8150 8367
6th Prize Rs.50/-
0245 1673 3120 4452 6584 7746 8902
0392 1803 3151 4493 6603 7846 8931
0465 1851 3218 4732 6995 7865 8942
0513 2069 3231 4841 7016 8055 8987
0570 2146 3467 4963 7059 8093 9011
0592 2266 3611 5028 7215 8227 9019
0682 2302 3640 5666 7259 8297 9027
0930 2380 3711 5946 7324 8310 9580
0937 2402 3899 5968 7477 8363 9926
1059 2430 3947 6024 7526 8487 9950
1172 2489 4092 6347 7553 8533
1317 2502 4149 6415 7562 8559
1480 2911 4163 6468 7594 8768
1549 2919 4322 6533 7628 8801
1616 3023 4441 6538 7684 8874

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:25/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 379573
2nd Prize Rs.7000/- 28716
3rd Prize Rs.3500/-
04462 30103 42552 47784 66305
69689 70258 72868 74623 87091
4th Prize Rs.200/-
0212 1142 2046 2842 4484 6550 7190
7220 8086 8982
5th Prize Rs.100/-
0288 0822 1190 1290 2964 4338 4734
8017 8445 9234
6th Prize Rs.50/-
0070 1950 2980 4902 6246 7568 8666
0102 2069 3006 4922 6285 7611 8702
0322 2196 3044 5056 6328 7663 8842
0541 2329 3269 5243 6338 7690 8986
0578 2373 3337 5280 6416 7755 9170
0651 2436 3350 5283 6574 7955 9230
0788 2466 3351 5394 6694 8000 9706
1051 2594 3364 5469 6954 8085 9842
1100 2616 3474 5827 7006 8233 9927
1289 2719 3579 5892 7118 8306 9938
1365 2790 3642 5894 7228 8325
1422 2848 3876 5896 7470 8406
1697 2873 4093 5913 7475 8413
1702 2911 4535 6041 7518 8418
1735 2942 4879 6170 7567 8505

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 273570
2nd Prize Rs.7000/- 76822
3rd Prize Rs.3500/-
00893 08512 09994 14854 42431
62441 65852 69857 72556 95950
4th Prize Rs.200/-
0055 0110 0776 2882 4726 4871 6650
6850 7504 7579
5th Prize Rs.100/-
0213 0940 4629 5735 5919 6446 6514
7987 8159 9708
6th Prize Rs.50/-
0012 1658 2942 3899 5528 6968 8919
0124 1807 3014 4002 5558 7163 8997
0228 1835 3019 4038 5624 7200 9001
0503 1963 3038 4099 5797 7221 9059
0517 2110 3055 4204 5822 7279 9106
0581 2127 3066 4431 5995 7303 9150
0668 2270 3328 4511 6087 7340 9278
0685 2346 3418 4840 6140 7393 9374
0894 2393 3476 4946 6216 7567 9498
0975 2581 3553 4983 6285 7589 9823
1087 2640 3592 5005 6422 7814
1372 2752 3665 5090 6647 7856
1412 2820 3855 5133 6829 8102
1510 2848 3866 5358 6891 8734
1617 2913 3867 5455 6928 8838

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 914176
2nd Prize Rs.7000/- 05282
3rd Prize Rs.3500/-
05729 10904 25304 31740 38293
46598 62932 74130 91570 93619
4th Prize Rs.200/-
0838 1102 1350 2854 4717 4956 5670
5999 6360 7902
5th Prize Rs.100/-
3160 3599 3909 4336 4693 5577 6045
6692 7324 9879
6th Prize Rs.50/-
0122 1693 3241 4396 5396 6440 8509
0242 1719 3588 4415 5552 6487 8622
0374 1823 3604 4528 5649 6763 8732
0389 1847 3632 4627 5691 6946 9192
0420 1930 3663 4629 5694 7092 9458
0586 2015 3810 4633 5748 7361 9502
0661 2214 3825 4681 5797 7424 9655
0675 2234 3930 4793 5808 7544 9672
0706 2248 3933 4999 6030 7611 9842
0830 2380 3954 5031 6078 7688 9881
0958 2511 3960 5066 6174 7920
1246 2906 4141 5110 6213 7940
1327 3075 4157 5233 6226 8200
1328 3224 4200 5248 6241 8206
1660 3238 4319 5262 6334 8414

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 173701
2nd Prize Rs.7000/- 81611
3rd Prize Rs.3500/-
30535 31233 41590 41850 46483
51155 53228 79407 87203 98303
4th Prize Rs.200/-
1261 1580 2184 2851 3656 5166 5425
5826 6446 7183
5th Prize Rs.100/-
0950 1062 1280 1518 1578 2826 3185
4896 6787 7261
6th Prize Rs.50/-
0062 1669 3267 4445 5858 7422 9308
0213 1678 3419 4684 6058 7794 9344
0476 1813 3585 4734 6186 7864 9440
0480 1815 3643 4778 6309 7945 9684
0484 1820 3734 4902 6454 7968 9705
0684 1995 3999 5063 6492 8275 9871
0687 2068 4012 5113 6546 8296 9891
0758 2415 4056 5147 6577 8403 9907
1004 2441 4117 5173 6963 8860 9924
1060 2713 4159 5215 7079 8916 9957
1183 2732 4172 5240 7086 8919
1460 2752 4177 5395 7098 9008
1500 2859 4247 5447 7255 9080
1538 3099 4404 5452 7332 9197
1562 3110 4414 5761 7367 9224

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 633259
2nd Prize Rs.7000/- 57439
3rd Prize Rs.3500/-
05441 09309 20171 30431 32263
41842 53355 72408 74492 99810
4th Prize Rs.200/-
0030 1869 3194 4417 6695 7767 9069
9489 9844 9882
5th Prize Rs.100/-
0112 1246 1288 1512 2027 2375 6094
6413 7382 9468
6th Prize Rs.50/-
0062 1992 3300 5363 6842 8131 9432
0069 2261 3353 5594 7088 8139 9502
0090 2317 3387 5685 7091 8163 9558
0176 2388 3512 5815 7105 8181 9569
0292 2423 4048 5970 7207 8337 9593
0378 2493 4300 6147 7295 8414 9699
0435 2627 4433 6206 7619 8493 9704
0483 2661 4434 6344 7665 8574 9747
0552 2928 4437 6348 7911 8657 9873
1123 2966 4586 6415 8006 8774 9990
1145 3024 4594 6451 8017 9022
1204 3026 4772 6456 8029 9105
1251 3050 4925 6523 8030 9130
1669 3127 4946 6539 8120 9150
1894 3230 5084 6774 8130 9395

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 449387
2nd Prize Rs.7000/- 90448
3rd Prize Rs.3500/-
00109 01460 07013 25388 64769
64989 71412 71530 83909 99562
4th Prize Rs.200/-
0110 0558 5451 5498 6367 6849 7614
7790 8699 9441
5th Prize Rs.100/-
0737 2059 2326 2367 4168 5884 6551
7603 8185 9007
6th Prize Rs.50/-
0226 2387 4420 5582 6742 7762 9530
0234 2478 4534 5741 6789 7767 9541
0318 2795 4587 5777 6811 7800 9599
0359 2805 4607 5881 6815 7853 9600
0402 2957 4639 5929 6825 7861 9674
0577 3096 4916 5998 6953 8558 9889
0807 3110 4952 6014 6956 8862 9909
0912 3311 4967 6019 7190 8933 9969
1161 3482 5171 6020 7320 8976 9976
1685 3531 5192 6025 7402 9077 9999
1745 3897 5341 6026 7408 9097
1844 4004 5368 6209 7533 9182
1889 4093 5394 6308 7598 9187
1997 4224 5477 6436 7628 9245
2327 4315 5504 6532 7629 9438

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 923989
2nd Prize Rs.7000/- 54627
3rd Prize Rs.3500/-
02175 25225 49695 53799 59334
65512 67704 70662 72798 76005
4th Prize Rs.200/-
0402 0990 3199 3494 4084 4949 6055
6998 8051 8479
5th Prize Rs.100/-
0054 0090 2338 2627 2906 3095 4156
4908 4922 9555
6th Prize Rs.50/-
0043 1292 3194 5233 6824 8026 8826
0116 1430 3331 5297 6859 8181 9103
0168 1570 3388 5334 7005 8196 9229
0320 1791 3408 5341 7087 8227 9230
0330 1880 3460 5441 7127 8265 9291
0349 1900 3509 5497 7196 8272 9381
0766 1910 3804 5660 7329 8310 9462
0822 2189 3935 5812 7607 8389 9561
0846 2231 3967 5991 7669 8439 9918
0869 2301 4318 6024 7706 8458 9966
0888 2370 4414 6033 7822 8515
0988 2484 4492 6351 7857 8556
1037 2660 4800 6396 7877 8640
1143 3064 4808 6612 8002 8751
1234 3138 5116 6654 8024 8777

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 437506
2nd Prize Rs.7000/- 67919
3rd Prize Rs.3500/-
03595 08670 13481 44330 51371
56308 72125 85727 86170 89224
4th Prize Rs.200/-
1441 2511 2980 3335 5704 6017 8000
8538 9212 9861
5th Prize Rs.100/-
1653 1886 1887 3987 4663 5750 7061
7730 8713 9779
6th Prize Rs.50/-
0010 2456 3710 4471 6176 7803 9366
0043 2583 3856 4494 6278 8019 9437
0156 2657 3957 4659 6487 8151 9489
0181 2761 3975 4662 6504 8191 9503
0350 2849 3989 4800 6682 8209 9598
0396 2920 4042 4844 6782 8497 9619
0762 2967 4072 4912 6796 8589 9639
0811 3001 4075 5059 6834 8598 9659
1236 3009 4207 5088 6982 8935 9832
1241 3305 4245 5096 6987 8988 9959
1366 3352 4268 5156 7192 9041
1416 3449 4363 5214 7355 9146
1591 3515 4402 5348 7407 9197
1791 3625 4456 5831 7606 9255
2259 3707 4463 5936 7693 9339

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 241501
2nd Prize Rs.7000/- 74121
3rd Prize Rs.3500/-
17283 28663 39694 41936 52843
63525 74637 85504 96170 96830
4th Prize Rs.200/-
0877 1073 1179 1522 2477 3462 4958
5377 6081 9326
5th Prize Rs.100/-
0553 1092 1154 2117 3331 4417 4530
5235 6410 9026
6th Prize Rs.50/-
0175 1201 2927 4157 6026 7479 8843
0349 1320 2974 4178 6028 7506 9235
0365 1321 3059 4644 6334 7591 9414
0370 1403 3069 4682 6361 7627 9436
0392 1448 3114 4687 6380 7632 9453
0617 1503 3130 4690 6441 7814 9688
0716 1666 3295 4697 6585 7890 9714
0763 1671 3371 4790 6819 7955 9843
0773 1813 3428 4888 6824 7963 9865
0786 1881 3437 4912 6972 8316 9914
0832 2207 3713 4994 7076 8338
0850 2291 3847 5380 7121 8387
0857 2446 3892 5748 7204 8419
0960 2636 3992 5821 7441 8474
1150 2889 4154 6007 7442 8700

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 262100
2nd Prize Rs.7000/- 51148
3rd Prize Rs.3500/-
16618 27137 38527 38622 49821
51973 62374 73959 84643 95199
4th Prize Rs.200/-
1209 2547 3014 3171 3563 4740 5669
5914 6375 8703
5th Prize Rs.100/-
0914 1641 2221 2566 5069 6743 8230
8913 9720 9881
6th Prize Rs.50/-
0170 1612 2750 3748 5429 6880 8785
0291 1635 2854 3860 5618 6983 8864
0295 1770 2857 3898 5661 7225 8954
0372 1844 2881 3938 5920 7393 9266
0383 1907 3108 4012 5999 7521 9380
0683 2054 3114 4131 6048 7575 9387
0760 2095 3145 4216 6054 7727 9627
0810 2131 3165 4415 6071 7752 9730
0864 2140 3204 4489 6132 7777 9797
1003 2321 3232 4572 6326 7795 9858
1066 2354 3435 4859 6385 7875
1275 2477 3455 5122 6516 8192
1400 2512 3525 5250 6623 8233
1554 2610 3545 5263 6766 8253
1572 2647 3713 5346 6851 8540

# పాడిపరిశ్రమ వృద్ధి రంగంలో స్త్రీలకు ప్రాధాన్యం



## 'వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో బీమా సౌకర్యం: సీఎం జగన్

**విజయవాడ, జనవరి25, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధరంగాల్లో స్త్రీల భాగస్వామ్యం వృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వ్యవసాయంతో పాటుగా పాడిపరిశ్రమ,ఇతర అనుబంధ శాఖల్లో స్త్రీల కనబరిచే ఆసక్తిని ప్రభుత్వం గుర్తించింది.అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది.సీఎం జగన్ మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన వ్యవసాయంలో రైతులు కీలక పాత్రను పోషిస్తున్న వాస్తవాన్ని గుర్తించాలని స్పష్టం చేసారు.వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే' జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశంమన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు,సీఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబందించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు.ఇప్పటికే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది.మరింత మంది లబ్ధిదారులను ఈ పథకం తీసుకుని రావాలని సీఎం జగన్ ఉద్దేశం.గతంలో వ్యవసాయ అనుబంధరంగాలపై ఇప్పటి వరకు ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ హయంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయినట్లు ఆయన అధికారులకు వివరించారు.వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. చిత్తశుద్దితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణంగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే ' జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని గమనించాలన్నారు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా.. రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందనా న్నరు గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని ఉద్దేశంగా నిర్లక్ష్యం చేశాయని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు,. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు.' జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు..

మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇంచుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నామన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కనబరుస్తోందన్నారు.' వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకల యూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది. జగనన్న క్రాంతిపథకం అత్యంత తృప్తినిచ్చే పథకం అన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయన్నారు. రైతన్నలకు అక్క చెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.

## 29నుండి విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ విచారణ



**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడి సిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 29వతేదీ నుండి 31వరకు మూడురోజులు రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ /ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విశాఖపట్నంలోని ఏపిఇడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుండి ఈనెల 29,30,31 తేదీల్లో ఉదయం 10,30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వినియోగదారులు /అభ్యంతరదారులు లైవ్‌స్ట్రీమింగ్ లింక్‌ను సంప్రదించాలి. హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఎపి ఈఆర్‌సిపవర్. కామ్/ఏపిఇ ఆర్‌సి పబ్లిక్‌హియరింగ్ ద్వారా వీక్షించవచ్చని తెలిపారు. ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతదారులు తమకు సమీపంలోని ఏపిఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి పాల్గొనవచ్చన్నారు.టారిఫ్ ప్రతిపాదనలపై సలహాలు తెలియ జేయవచ్చన్నారు.

# తిరుమల సమాచారం

## బర్డ్ ట్రస్టుకు రూ.11లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న బర్డ్ ట్రస్టుకు ఓ దాత 11లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర ఈ విరాళాల డిడిని జెఇఓ సదాభార్గవికి అందజేశారు.

## కొండపై కల్యాణకట్టలో అనధికార తనిఖీలు



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని ప్రధాన కల్యాణకట్టలో ఏక్‌నిరంజన్ తనకు సంబంధంలేని విభాగంలో తలదూర్చి పెత్తనం చలాయించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. తోటి ఉద్యోగులను కించపరిచే విధంగా అక్కడ విధుల్లో ఉన్న వారిని తనిఖీల పేరుతో బెంబేలెత్తించారు. ఇంతకీ ఆ ఏక్‌నిరంజన్ కల్యాణకట్టలో పెత్తనం చేయాల్సిన అవసరం ఏముందనేది కూడా సంచలనంగా మారింది. ఈ ఏక్‌నిరంజన్ పెత్తనంతో టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెలుగుచూసింది. టిటిడిలో సీనియర్ అసిస్టెంట్‌గా చలామణి అవుతున్న ఏక్‌నిరంజన్ 2019లో జరిగిన ఉద్యోగుల బ్యాంకు ఎన్నికల్లో ఓడిపోయాడు. దీంతో ఆయన తన పెత్తనం లేకపోయిందని తన నాయకత్వంతో ఉద్యోగులపై పట్టుకోసం పాకులాడుతున్నాడు. సీనియర్‌అసిస్టెంట్ హోదాలో ఉన్న ఆ ఉద్యోగి తన క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందితో కుటుంబసభ్యునిలా మెలగి, వారి సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన ఉద్యోగి ఏకంగా తన ఆధిపత్యం చలాయించడం కోసం తిరుమలలో తనకు సంబంధంలేని విభాగంలో తలదూర్చాడు. ఏకంగా అక్కడ విధుల్లో ఉన్న క్షురకులను పైకి లేపి తనిఖీలు చేయడంతో ఒక్కసారిగా ఉద్యోగులు బెంబేలెత్తిపోయారు. చేసేది ఏమీలేక ఆయన వికృతచేష్టలతో కల్యాణకట్టలో నాయీబ్రాహ్మణులను భయభ్రాంతులకు గురిచేశాడు. ఏడుకొండలవాడా గోవిందా గోవింద నామంతో తిరుమలకు వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడంలో భాగంగా తలనీలాలు సమర్పించే భక్తులు తమకు తోచినంత గౌరవప్రదంగా ఇచ్చుకునే నగదుపై కన్నేశాడా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కల గాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలి పారు. విఐపి బ్రేక్‌లో ఎమ్మెల్సీలు రఘువర్మ, చిరంజీవిరావు, తమిళ సినీనటుడు కృష్ణ, సినీరైటర్ డేనియల్ బాలాజీ శ్రీవేంకటేశ్వర స్వా మిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇకపై జగన్ కుటుంబ సభ్యులకూ భారీ భద్రత

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి** :ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల కోసం ఏపీలో ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చారు.దీని కోసం తీసుకొచ్చిన ఏపీ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ యాక్ట్ 2023కు ఆమోదముద్ర వేయడంతో చట్టరూపం దాల్చింది.చట్టం అమల్లోకి వచ్చినట్టు హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తా నోటిఫికేషన్ విడుదల చేశారు.ప్రస్తుతం ఉన్న సీఎం సెక్యూరిటీ వింగ్ తో పాటు అదనంగా సీఎం భద్రత కోసం స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ద్వారా ముఖ్యమంత్రి,భార్య, భర్త,తల్లితండ్రులు, పిల్లలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తారు.సీఎం నివాసం వద్ద,రోడ్డు,రైలు,వాయు,జల మార్గాల్లో ప్రయాణించేటప్పుడు,నడక సమయంలో వారికి భద్రత ఉంటుంది.ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పుడే కాకుండా విదేశాల్లో ఉన్నప్పుడు కూడా భద్రత కల్పిస్తారు.ప్రస్తుతం జగన్ కుమార్తెలు విదేశాల్లో చదువుతున్నారు.ఈచట్టం ప్రకారం విదేశాల్లో ఉన్న జగన్ కుమార్తెలిద్దరికీ అక్కడ భద్రతను కల్పిస్తారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చును భరిస్తుంది.

## 'ఎన్నికలకు సిద్ధం' టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి బొత్స, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి




**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల సమరానికి వైఎస్సాఆర్ సిద్ధమైంది. ఈనెల 27 నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా భీమిలిలో తొలిక్యాడర్ సమావేశం గురువారం నిర్వహించారు. ఎన్నికల శంఖారావం సభను సిద్ధం టైటిల్‌తో అభివర్ణించారు. సిద్ధం టైటిల్ పోస్టర్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వైవీ సుబ్బారెడ్డిలు ఆవిష్కరించారు. దీంతోపాటు సిద్ధం థీమ్ పాటను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్‌తో తొలిక్యాడర్ సమావేశం జరగబోతోందన్నారు.ఎన్నికల వేళ మొదట ఉత్తరాంధ్రలో ఉన్న పార్టీ కేడర్‌ను సమయాత్తం చేస్తున్నామన్నారు. సిఎం జగన్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న దుష్ట శక్తులను ఎలా ఎదుర్కోవాలో ఈ సభలో సీఎం చెబుతారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎంత అభివృద్ధి చేశామో, సంక్షేమం కార్యక్రమాలు చేశామో వివరిస్తారని ఆయన తెలిపారు. సీఎం మాట చెబుతున్నానను, మేము చేసిన మంచిని చూసే మళ్లీ మాకు అవకాశం ఇవ్వండి అని చెప్పారన్నారు. ఏ రాజకీయ నాయకుడు ఇలా చెప్పడం చూడలేదన్నారు. ఓటు లేని వ్యక్తులు ఈ రాష్ట్రంలోకి వచ్చి రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ రాష్ట్రానికి సంబంధంలేని వాళ్లు ఎలా ఉద్ధరిస్తారని చెబితే ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్నికలలో భాగంగా 34 నియోజకవర్గాల కార్యకర్తలు, గృహ సారథులు పాల్గొంటారని పార్టీ సమన్వయకర్త వైవీ .సుబ్బారెడ్డి చెప్పారు. 27న జరిగే సభలో ఈనాలుగున్నర ఏళ్లల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియజేస్తామన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం జగన్ పై , ప్రభుత్వంపై పక్క రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చేస్తున్న కుట్రలను కార్యకర్తలకు తెలియజేయడానికి ఈ సభలను ఏర్పాటు చేస్తున్నామనా న్నరు. మొదట సభను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారనే బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సభకు రెండున్నర లక్షల నుంచి మూడు లక్షల వరకు కార్యకర్తలు హాజరవుతారని అంచనా వేస్తున్నామని ఆయన చెప్పారు. వైస్సాఆర్ చనిపోయినప్పుడు ఉన్న పరిస్థితులు అందరికీ తెలుసునని, అలాంటి పార్టీలో షర్మిల ఉందని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాంటి కాంగ్రెస్‌లో ఉండి విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. కుటుంబ విషయాలను ఇలా సమావేశాల్లో పెట్టడం ఆమెకే తెలియాలని, చంద్రబాబు స్క్రిప్ట్ చదవి అబద్ధాలు చెబుతున్నారని ఆయన విమర్శించారు.



## ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తూర్పు రాయలసీమ ( చిత్తూరు,ప్రకాశం, నెల్లూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఎన్నికయా ్యరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అసోసియేషన్‌లో 300కు పైచిలుకు కాలేజీలు సభ్యత్వాలు పొంది ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తమ అసోసియేషన్ తగు సలహాలు, సూచనలు అందిస్తుందన్నారు.ప్రైవేట్ ఇంజపీరింగ్ కాలేజీ యాజమాన్యాల సమస్యలపై ప్రభుత్వంతో సమన్వయకర్తగా అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. ఈ పదవి ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. సభ్యుల సహకారంతో రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## అధైర్యపడొద్దు.. కార్యకర్తల కుటుంబాలను ఓదార్చిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. చంద్రబాబు అరెస్టుతో తట్టుకోలేక చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను ఓదార్చేందుకు తలపెట్టిన ఈ యాత్ర జిల్లాలో ఏవిధమైన హంగామా లేకుండా బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడొద్దని కుటుంబ సభ్యుల కెప్పుడూ పార్టీ అండగా ఉంటుందని ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చారు. అమలాపురం, పి.గన్నవరం, రాజోలు, మండపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ యాత్ర నిర్వహించి, చనిపోయిన కార్యకర్తల చిత్ర పటాల వద్ద పూలు సమర్పించి వారి మృతికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేణా అందజేశారు. అమలాపురం నియోజకవర్గ పరిధి ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో కార్యకర్త సలాది విశ్వనాథం కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో గతేడాది అక్టోబర్ 20న గుండెపోటుతో విశ్వనాథం ( 58) మరణించినట్లు వెల్లడించారు. కన్నీరు మున్నీరైన విశ్వనాథం కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలు అడిగి భువనేశ్వరి తెలుసుకున్నారు. అలాగే అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామంలో కార్యకర్త నడిపల్లి పల్లంరాజు కుటుంబాన్ని కూడా ఆమె పరామర్శించారు. పల్లంరాజు (77) అక్టోబర్ 1వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
నిట్ నెం.46-51/టిఓ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 24.01.2024
జంగారెడ్డిగూడెం పరిధిలో MPLADS గ్రాంటులో మంజూరు కాబడిన 6 పనులకుగాను అంచనా విలువ: రూ.73.80 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణ తేది: 29.01.2024 నుండి 12.02.2024, మ.3.00గం.ల వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, జంగారెడ్డిగూడెం.
DIPR.No. 12597/CL/Advt/1/1/2022-23 తేదీ: 25.01.2024

CSB Bank
Trusted Heritage Smart Future
PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS
The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 05th February 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 24-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | TADEPALLIGUDEM | GONGALLAMUDI PRASAD | 7514734 | 2 | 127482.31 | 26 |
| 2 | TANUKU | SHAIK ASHA | 7548266 | 2 | 109952.45 | 23.2 |
| 3 | TANUKU | UBA NAGA VARAPRASAD | 7720828 | 1 | 20616.92 | 18.6 |
| 4 | DEVARAPALLI | PENUMATSA VEERANJANEYA RAJU | 7698467 | 2 | 219049.84 | 44.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net
Authorised Officer
CSB Bank
WEST GODAVARI | 26 January 2024

## 'కోటి' మెట్రిక్ టన్నుల బెరైటీస్ నిల్వల విక్రయానికి జగన్ సర్కార్ నిర్ణయం

**రాజంపేట అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కడప జిల్లాలోని బెరైటీస్ గనుల్లో గత కొన్నేళ్లుగా విస్తారంగా నిల్వ ఉన్న ఒక కోటి మెట్రిక్ టన్నుల బెరైటీస్ ఖనిజాన్ని విక్రయించేందుకు జగన్‌సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ(ఎపిఎండిసి) టెండరు నోటిఫికేషన్ తాజాగా జారీ చేసింది. 2021లో కూడా 75 లక్షల టన్నుల ఖనిజాన్ని విక్రయించేందుకు ఇదేవిధంగా ఎపిఎండిసి టెండర్లు పిలిచినా బయ్యర్లు ఆసక్తి చూపకపోవడంతో ఫలితం లేకుండా పోయింది.

28వ వర్ధంతి
26 జనవరి 2024



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 28వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
(Non-Govt. Public Charitable Trust)

వార్త

పది రూపాయల ఆదాయానికి వంద రూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.

- బెర్నార్డ్ షా

# పోలీసు సంస్కరణల అమలెప్పుడు?

మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో సంస్కరణలు తీసుకువచ్చి ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులను తయారు చేయాలనే ప్రయత్నాలు అంతగా ఆచరణరూపం దాల్చలేకపోతున్నాయి. ఉన్నవారిని చూస్తే భయం, లేనివారిని చూస్తే లోకువ అన్నట్టుగా వ్యవహరించడం పరిపాటిగా మారిపోయింది. ఇలాంటి వారు పోలీసుశాఖలో కొద్దిమంది మాత్రమే ఉన్నావారు చేసే వికృత చేష్టలు మొత్తం శాఖనే అప్రతిష్టపాలు చేస్తున్నాయి. పోలీసుశాఖలో సంస్కరణలు తీసుకురావాలని ప్రధానంగా ప్రజలతోవారి వ్యవహారశైలిలో మార్పులు తీసుకువచ్చి స్నేహపూర్వకంగా ఉండేలా చేయాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో వ్యవసాయ యూనివర్సిటీలోని భూములను హైకోర్టుకు ఇవ్వొద్దంటూ ఆందోళనచేస్తున్న విద్యార్థులపై ఒకమహిళా పోలీసుకానిస్టేబుల్ వ్యవహరించిన తీరు సర్వత్రావిమర్శలకు తావిస్తున్నది. ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఆందోళన చేస్తున్న ఒక విద్యార్థిని జుట్టుపట్టుకొని లాక్కెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆమె కిందపడి స్వల్పగాయాలయ్యాయి. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్ని స్థాయిల్లోనూ చర్చకు తెరలేపింది. ఇదే కాదు పోలీసు స్టేషన్లలో జరుగుతున్నహింస కూడా పెరిగిపోతున్నదనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతున్నది. మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు చట్టంలో విధివిధానాల్లో కూడా మార్పులు తీసుకురావాలనే ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నా అవి ఆచరణకు నోచుకోలేకపోతున్నాయి. 1861లో బ్రిటిష్ పాలకులు తెచ్చిన పోలీసు చట్టాన్ని ఆధారం చేసుకొని మనదేశంలో నేటికీ పోలీసు వ్యవస్థ కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడు కొన్ని మార్గదర్శక సూత్రాలు ఇవ్వడం మినహా, పూర్తిస్థాయి సంస్కరణలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయడం లేదనిచెప్పొచ్చు. దీనిపై ఎన్నో అధ్యయనాలు, నివేదికలు సమర్పించినా అటకెక్కించారు. నేషనల్ పోలీసు కమిషన్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించి 1981 నాటికే దాదాపు ఎనిమిది నివేదికలు కేంద్రానికి అందినా అనేక ప్రతిపాదనలు ఫైల్స్‌కే పరిమితమయ్యాయి. అంతేకాదు పోలీసు సంస్కరణల కోసం అనేక కమిషన్‌లు, కమిటీలు ఏర్పాటు చేశారు. 1971లో ఏర్పాటు చేసిన గోరేకమిటీ, 1993లో ఏర్పాటు చేసిన రెబరో కమిటీ, 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసిన పద్మనాభయ్య కమిటీ, 2001లో సెక్యూరిటీ మీద మంత్రుల బృందం ఇచ్చిన నివేదిక, 2003లో మలిమత్ తదితర కమిటీలు అధ్యయనం చేసి ఇచ్చిన నివేదికలు కాగితాల్లోనే ఉన్నాయి. ఆ తర్వాత 1996లో ప్రజాప్రయోజన వ్యాజ్యం విశ్రాంత ఐపిఎస్ అధికారి ప్రకాశ్ దాఖలు చేసిన పిటిషన్‌తో మళ్లీ చర్చలోకి వచ్చింది. చివరకు ఈవిషయంలో సుప్రీంకోర్టు కలిగించుకోవాల్సి లేదో అనే విషయం తర్జనభర్జనలు జరిగాయి. అంతకుముందు వేసిన కమిషన్‌లు, కమిటీలు చేసిన సిఫార్సులను ప్రభుత్వం పెండింగ్‌లోపెట్టడం పోలీసు సంస్కరణలు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అత్యవసరమని భావించి సుప్రీంకోర్టు 2006లో చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు ప్రకారం ప్రతి రాష్ట్రంలో స్టేట్ సెక్యూరిటీ కమిషన్ ఏర్పాటు చేసుకొని పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకునేలా నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాల్సి ఉంటుంది. పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ ఏర్పాటు చేసి శాఖలోని ఉన్నతాధికారుల నియామకాలు, బదలీలు, క్రమబద్ధీకరణ చేపట్టాలి. పోలీసులపైవచ్చే ఫిర్యాదులను విచారించేందుకు 'పోలీసు కంప్లైంట్స్ ఆథారిటీ'ని నెలకొల్పాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎంత ఒత్తిడి తెచ్చినా అనేక రాష్ట్రాల్లో పోలీసు సంస్కరణలకు గూర్చి పట్టించుకోవడం లేదనే చెప్పొచ్చు. సుప్రీం తన ఆదేశాలను రాష్ట్రాలుపాటిస్తున్నాయా?లేదా?అని2008లో ముగ్గురుసభ్యులతో పరిశీలన కమిటీని కూడా నియమించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీం ఆదేశాలను అమలుచేయడం లేదని వెలుగు చూసింది. ఆతర్వాత కొన్నిరాష్ట్రాల్లో కొంతమేరకు అమలు అవుతున్నా ఇప్పటికే దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు కావడంలేదు. ఇక పోలీసు స్టేషన్‌లో నిందితులు చిత్రహింసలకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్‌లు, వాటి పరిసరప్రాంతాల్లో నలుమూలలు కన్పించేలా సిసిటీవిలు ఏర్పాటు చేయాలని పరమవీర్ సింగ్ సైని వర్సెస్ బల్దీద్‌సింగ్ కేసులో సుప్రీం2020లో ఆదేశించింది. నేటికీ దేశంలో అనేక రాష్ట్రాల్లో పోలీసు స్టేషన్లలో పూర్తిస్థాయిలో సిసికెమెరాలు ఏర్పాటు చేయలేదనే చెప్పొచ్చు. కేంద్ర ప్రభుత్వం లెక్కలప్రకారం పోలీసు నేరాలపై యేటా మూడువేలకుపైగా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం కిందిస్థాయి పోలీసు అధికారులు తప్పు చేస్తే పైస్థాయి అధికారులకు ప్రజలు ఫిర్యాదుచేస్తున్నారు. వాటిపై ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు. అలా అంతర్గత విచారణలు సుదీర్ఘకాలం జరిగి ఆ తర్వాత శాఖాపరమైన నామమాత్రపు చర్చలతో ముగింపు పలుకుతున్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియడంలేదు. సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా దేశంలోని అన్నిరాష్ట్రాలు పోలీసులఫిర్యాదుల ప్రాధికార సంస్థ (సిసిఎ) ఏర్పాటు చేస్తే పోలీసు నేరాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది. ఇది పోలీసువ్యవస్థపై సామాన్యుల్లో సైతం నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికైనా పాలకులు ప్రజల హక్కులను, భద్రతలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.



స్వామి వివేకానంద

కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టు తన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా ఆతిథ్యం ఇవ్వాలి.



ఫిలిప్స్

## ప్రజావాక్కు



### ప్రజాసంక్షేమమే ముఖ్యం

ఇటీవల కొందరు రాజకీయ నాయకులు ప్రజాసంక్షేమం కన్నా దేవుడు, భక్తి, గుళ్లు, గోపురాల వంటి వాటికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ఆర్భాటంగా దేవుడికి ఉత్సవాలు వేడుకలు చేస్తున్నారు. ఈ విషయంలో ఇతరులను విమర్శిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఇది సమంజసంకాదు. పూజలు, పునస్కారాల వంటి ఆధ్యాత్మిక భావాలు పూర్తిగా వ్యక్తిగతమైన విషయాలు. వీటిని ఎవరిష్ట ప్రకారం వారు చేసుకోవచ్చు. వాటి గురించి ప్రశ్నించే హక్కు, అధికారం ఎవరికి ఉండవు. ఎన్నికల్లో గెలుపుశాశ్వత అధికారంకోసం పాకులాడే స్వార్థబుద్ధిగలవారికి అసలే ఉండవు.

-మిథునం, హైదరాబాద్

### అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడేనా?

భారత్ గత సంవత్సరంలో సాధించిన అంతర్జాతీయ ప్రగతిని స్థిరీకరణ చేసుకోవడం అవసరం. అంతేకాదు ఆసియా భారత్ యూరప్‌లను కలుపుతూ ప్రతిపాదించిన ఎకనామిక్ కారిడార్‌ను పట్టాలెక్కించడం అవసరం. అంతేకాదు చైనాతో ఉద్రిక్తతలు నెలకొనకుండా మన చుట్టూ ఉన్న బంగ్లాదేశ్ నేపాల్ లాంటి దేశాలతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెరవేడం అవసరం. అంతేకాదు రష్యాతో ఉన్న సంబంధాలతో ఉక్రెయిన్ యుద్ధం ఆపడం కూడా అంతే ముఖ్యం. ఇజ్రాయెల్ పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం ఆపుదలకు ప్రపంచ దేశాలతో కలిసి ప్రయత్నం చేయడం అవసరం. పెరిగినయువజనాభాకు ఉపాధిఅవకాశాలు కల్పించడం అవసరం. ఇన్ని పనుల మధ్య భారత్ తన కొత్త సంవత్సరపు ప్రస్థానం కొనసాగించవలసిన అవసరం ఉన్నది.

-బి. అవినాష్, జనగామ

### కేంద్రం సహకరించాలి

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన పచ్చిమోసమని బిజెపి రాష్ట్రశాఖ విమర్శిస్తోంది. ఈ పథకంలో నిజంగా మోసం అనేది ఉండి ఉంటే అది ఎంతోకాలం దాగదు. ఎప్పుడో అప్పుడు ఆ మోసం బయటపడి తీరుతుంది. అప్పుడే విమర్శలు చేయాలి. అయితే విమర్శలు చేయడం కాదు ఇక్కడ ముఖ్యం. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో కృషి చేయడం, ఆరు గ్యారెంటీల అమలులో తాము కూడా భాగస్వాములై పేద ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

### పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఎంతో మంది నవాబులు, రాజులు పరిపాలించిన చారిత్రక నేపథ్యం కలిగిన నగరం మన భాగ్యనగరం. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలా ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. చిలుకూరు, బాలాజీ, కీసరగుట్ట, పెద్దమ్మగుడి లాంటి దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇంకా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల, సూర్యాపేటజిల్లా

### అతిథి గృహాలను నిర్మించాలి

కనీసం పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి. జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు వారు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, సేద తీరడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు. కావున ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు ఎంతో ఖర్చుచేస్తుంది. కాబట్టి అతిథి గృహాల నిర్మాణానికి, నిధులు విడుదల చేసి అవి నిర్మితమయ్యే విధంగా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### రైతులను ఆదుకోవాలి

గత సంవత్సరం 2023 వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తిక్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-ఎం.నారాయణ, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 75 వసంతాల భారత గణతంత్ర ప్రస్థానం

*ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. 235 సంవత్సరాల చరిత్రగల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27సవరణలు మాత్రమే జరిగాయి. కేవలం 75 సం॥రాల భారత గణతంత్ర దేశంలో మన రాజ్యాంగం వందకుపైగా సవరణలకు గురైనది. దేశంలో జరిగే మార్పులకు అనుకూలంగా ప్రజాశ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని సవరించడం అవసరమేకాని, రాజకీయ ఉద్దేశాలతో చీటికీమాటికీ సవరణలు చేయడంవలన రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినే అవకాశ ముంది. రాజ్యాంగాన్ని సవరించడానికి దేశంలోని రాజ్యాంగ నిపుణులతో, మేధావులతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజ్యాంగ సవరణ సభ ఏర్పాటు చేయాలి. వారి సూచనల మేరకే రాజ్యాంగ సవరణలు జరగాలి.*



సుంకవల్లి సత్తిరాజు

ప్రజాస్వామ్య పద్ధతిలో దేశాన్ని సక్రమదిశలో నడిపించడానికి ఉద్దేశించిన మహోన్నతమైన శాసన గ్రంథమే 'భారత రాజ్యాంగం'. ఇలాంటి ఉత్కృష్టమైన రచనకు శ్రీకారం చుట్టిన రాజ్యాంగంలో మహోమహులైన రాజనీతి కోవిదులు, అపారమైన మేథాశక్తి సంపన్నులు, బహుముఖ ప్రజ్ఞావంతులు, విద్యావంతులు ఎంతో మంది తమ అమూల్యమైన అభిప్రాయాలను క్రోడీకరించి భారతదేశ సార్వభౌమత్వ పరిరక్షణకు సమైక్యతకు భిన్నత్వంలో ఏకత్వ సాధనకు రాజ్యాంగాన్ని ఒక ప్రతిరూపంగా మలచి, దేశ ప్రజలకు అందించారు. అప్పట్లో దేశంలో నెలకొన్న పరిస్థితులను, అంటరాని తనాన్ని కుల వివక్షతను, మత సంఘర్షణలను అంచనావేసి మేధోమథనం జరిపి, సాంఘిక రుగ్మతలను రూపుమాపి, దేశాన్ని ఏక తాటిపై నడిపించాలన్న తపనతో అవిశ్రాంతమైన కృషితో, దేశహితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఆలోచనలు సాగాయి. విస్తృతమైన చర్చలు, అనేక తర్జనభర్జనల అనంతరం భిన్న వైరుధ్యాలు గల సువిశాల భారతానికి అనువైన భారత రాజ్యాంగం రూపొందించాలన్న సంకల్పానికి అంకురార్పణ జరిగింది. డా. బి. ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులముసాయిదా కమిటీ రాజ్యాంగానికి తుది మెరుగులు దిద్దింది. అంబేద్కర్ మేథస్సుకు ప్రతిబింబమే భారత రాజ్యాంగం అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే ఆయనను భారత రాజ్యాంగ రూపశిల్పిగా అభివర్ణించడం జరిగింది. ప్రస్తుత భారత రాజ్యాంగం 448 ఆర్టికల్స్, 25భాగాలు, 12 షెడ్యూల్స్‌తో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా పేరొందింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సుమారు రెండున్నర సంవత్సరాలకు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. స్వాతంత్ర్యానికి కొద్ది నెలల ముందు రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ సభ ఏర్పడిన సుమారు మూడు సంవత్సరాలకు భారత రాజ్యాంగం ఆమోదం పొంది, ఆ తర్వాత రెండు నెలలకు అమల్లోకి వచ్చింది. 1950 జనవరి 26వ తేదీన భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డేగా యావద్భారతం జరుపుకుంటున్నది. ప్రజలు తమను తాము పాలించుకునే ప్రజాస్వామ్య ప్రక్రియను గణతంత్రం లేదా రిపబ్లిక్ అంటారు. భారతదేశంతోపాటు అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, డెన్మార్క్, న్యూజిలాండ్ వంటి దేశాలు లిఖిత రాజ్యాంగాలను కలిగిఉన్నాయి. అమెరికాలో 235 సంవత్సరాల నుండి లిఖిత రాజ్యాంగం అమల్లో ఉంది. భారతదేశం 75 వసంతాల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంలో భారత రాజ్యాంగ రచన ఎలా కొనసాగింది? రాజ్యాంగంద్వారా పౌరులకు ఎలాంటి హక్కులు లభించాయి? ప్రజాస్వామ్యాన్ని ఎలాకాపాడుకోవాలి? స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారత జనాభా సుమారు 34కోట్లు. అప్పట్లో అదేఎక్కువ జనాభాగా భావించేవారు. బ్రిటిషు వారు దేశం వదలిపోయే నాటికి దేశప్రజలు కులాలవారీగా, మతాలవారీగా చీలిపోయారు. పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక విపరిణామాలకు దారితీసింది. ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగం రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వమే పురుడుపోసుకుంది. దేశ ప్రజలమధ్య ఎలాంటి విబేధాలు లేకుండా శాంతియుత వాతావరణంలో జీవించడానికి అనేకఏర్పాట్లతో కూడిన చట్టబద్ధ మైన యంత్రాంగం అవసరమనే భావన రాజ్యాంగ రూప కల్పనకు దారితీసింది. ఎంతోమంది మేధావులు సూచించిన ఫలితంగానే రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచన కోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషిచేశారు. బ్రిటిష్, అమెరికా, రష్యా, కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను సునిశితంగా పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగ సభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విస్తృతప్రయోజనాలకోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల, మత, ప్రాంత, భాషా, సంస్కృతులతో నిండిన భారతదేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ్యసభ భారత లిఖిత రాజ్యాంగాన్ని సుదీర్ఘకసరత్తు తర్వాత 1949 నవంబరు 26వ తేదీన ఆమోదించింది. 1950 జనవరి 26వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం 74 సంవత్సరాలు పూర్తి చేసుకొని 75వ సంవత్సరంలో ప్రవేశించింది. గణతంత్ర దేశంగా ఆవిష్కరించబడిన భారతదేశంలో రాజ్యాంగం పౌరులకు అనేక ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కాలా నుగుణంగా మనం రాజ్యాంగంలో మార్పులుచేర్పులు చేసు కుంటూ ముందుకు సాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణ లు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్ప పాలితుల సౌకర్యానికి కాదన్న భావనప్రజల్లో గూడు కట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి. ఎన్ని సవరణలువచ్చినా, ఎంతగా రాజకీయ చైతన్యం పెల్లుబికినా దేశం ఇంకా వెనుకబడే ఉండడం బాధాకరం. దేశంలో ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతూనేఉంది. ప్రభుత్వాలు ఎన్నిసంక్షేమ పథకాలు ప్రకటించినా ఆర్థికఅంతరాల మధ్య పేద, మధ్య తరగతి ప్రజల జీవనం కడు దుర్భరంగాఉంది. 'గుడ్ గవ ర్నెన్స్' గగన కుసుమంలా మారింది. ప్రజలకు కావలసిన దీర్ఘకాలిక ప్రయోజనాలకై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. అభివృద్ధితోనే ప్రజల అవసరాలు తీరుతాయి. తాత్కాలిక ప్రయోజనాల వలన ప్రజలజీవితాలు బాగుపడవు. ప్రగతికి ప్రతిబంధకంగా మారిన పథకాలకు అన్నిరాజకీయపక్షాలు స్వస్తివాక్యం పలకాలి. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థలు కలుగచేసుకుని రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాలపై నిషేధం విధించాలి. దీర్ఘకాలిక అవసరాలపై దృష్టి సారించినట్టు అన్ని రాజకీయ పక్షాలకు దశాదిశా నిర్దేశించాలి. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ఓట్లకొనుగోలుతో ప్రజాస్వామ్యం పరిహాస ప్రాయమవుతున్న నేపథ్యంలోఅభివృద్ధిని ఆశించడం అత్యాశేకాగలదు. దశాబ్దాల తరబడి ఓట్లవేటలోపడి అన్ని పక్షాలు ఉచితానుచితాలు మరచి, అనుచితంగా ఉచిత పథకాలతో ప్రజలకు ఓట్లగాలం వేస్తున్నాయి. యథాశక్తి మనం కూడా తాత్కాలిక ఉపశమనం కోసం వెంపర్లాడుతున్నాం. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా దేశ అభివృద్ధికి పాటుపడాలి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో తగిన మార్పులు చేయాలి. రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. రాజ్యాంగం అందరికీ ఒకేవిధంగా వర్తించే విధంగా న్యాయ వ్యవస్థలు చొరవ తీసుకోవాలి. ఇతర రాజ్యాంగాల కంటే భారతదేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా, జనాభాలో ప్రపంచంలో మొదటిస్థానం ఆక్రమించింది. ఇంతటి జనాభా గలదేశాన్ని సమర్థవంతంగా పాలించడానికి రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమనిబంధనలు సజావుగా కొనసాగాలి. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. 235 సంవత్సరాల చరిత్ర గల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27సవరణలు మాత్రమే జరిగాయి. కేవలం 75 సం॥రాల భారత గణతంత్ర దేశంలో మన రాజ్యాంగం వందకుపైగా సవరణలకు గురైనది. దేశం లో జరిగే మార్పులకు అనుకూలంగా ప్రజాశ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని సవరించడం అవసరమేకాని, రాజకీయ ఉద్దేశాలతో చీటికీ మాటికీ సవరణలు చేయడం వలన రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినే అవకాశముంది. రాజ్యాంగాన్ని సవరించడానికి దేశంలోని రాజ్యాంగ నిపుణులతో, మేధావులతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజ్యాంగ సవరణ సభ ఏర్పాటు చేయాలి. వారి సూచనల మేరకే రాజ్యాంగ సవరణలు జరగాలి. ●




నేడు గణతంత్ర దినోత్సవం

# ఇజ్రాయెల్‌లోని భారతీయులను ఆదుకోవాలి

ఆళవందార్ వేణు మాధవ్

ఘోర యుద్ధం జరుగుతున్న ఇజ్రాయెల్‌లో వేలాది మంది భారతీయ కార్మికులు ఉద్యోగాల కోసం రిక్రూట్ అవుతున్నారు. జనవరి 16న, రోహ్‌తక్‌లో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ప్రారంభించబడింది. అంతకుముందు డిసెంబరు 2023లో, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో నిరుద్యోగ అభ్యర్థులను ఇంటర్వ్యూలు, జాబ్ స్క్రీనింగ్‌లకు రావాలని నోటిఫికేషన్‌లు జారీ చేశాయి. హర్యానా ప్రభుత్వ ప్రకటనలు ఇజ్రాయెల్‌లో కార్పెంటర్లు, ఐరన్ బెండర్లు, సిరామిక్ టైల్స్ ఫిక్సర్లు, మేసన్‌లు వంటి 10 వేలస్థానాలను భర్తీచేయాలని అభ్యర్థులకు ప్రత్యేకంగా పిలుపునిచ్చాయి. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తున్న తరుణంలో ఈరిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరుగుతోంది. 100 రోజులకుపైగా సాగిన యుద్ధంలో, కనీసం 25వేలమంది పాలస్తీనియన్ ప్రజలు ఇప్పటికే మరణించారు. వారిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలు ఉన్నారు. కర్మాగారాలు, నిర్మాణ స్థలాలు, ఆస్పత్రులలో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికులను భారతదేశం, ఇతర దేశాలకు చెందిన వ్యక్తులతో భర్తీ చేయడానికి ఇజ్రాయెల్ దీర్ఘకాలిక విధానాన్ని అనుసరిస్తోంది. ఈవిధానంలో భాగంగా 9మే, 2023న ఇజ్రాయెల్ ప్రభుత్వం 42వేలమంది భారతీయ కార్మికులు ఇజ్రాయెల్‌లో పనిచేయడానికి అనుమతించే ఒక ఒప్పందం అమలు తాత్కాలికంగా నిలిచిపోయింది. నవంబర్ 2023లోభారతదేశం నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వశాఖ భారతీయ నిర్మాణ, నర్సింగ్ కార్మికులను తాత్కాలిక ఒప్పందాలపై ఇజ్రాయెల్‌లో నియమించడానికి మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదించబడింది.



రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే ప్రకటనలను ఈఒప్పందం వెలుగులో చూడాలి. రిక్రూట్ అవుతున్న కార్మికులకు వారిపని విధానాలు, వారి భద్రత రిక్రూట్‌మెంట్‌ను నిర్వహిస్తున్న భారతదేశ ఒప్పందం గురించి ఎటువంటి సమాచారం లేదు. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇజ్రాయెల్‌లో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానించాయి. కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించడమే మాకు ఉన్న ఆదేశం అని చెబుతున్నారు. ఈ నైపుణ్యశిక్షణ కోసం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఒక్కో కార్మికుడి నుంచి రూ.10వేల వసూలు చేస్తోంది. ఈ అంశంపై కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తన వైఖరిని వివరించలేదు. హర్యానా కార్మిక మంత్రి రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని బాధ్యతలను తిరస్కరించారు. అటువంటి కార్మికుల వలసలను పర్యవేక్షిస్తున్న కేంద్ర, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖదే అని చెప్పారు. ఇజ్రాయెల్ లేబర్ ఏజెన్సీ వారు వలస కార్మికులకు ఎలాంటి హామీలు ఇచ్చారో తెలియడం లేదు. ఈ కార్మికులకు ఎవరు బాధ్యులని స్పష్టం చేయడానికి విదేశీ వ్యవహారాల శాఖ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. భారతీయ కార్మికులు ఎదుర్కొంటున్న జీవనోపాధి, అభద్రత, విదేశాలలో అత్యంత ప్రమాదకరమైన, తాత్కాలిక ఉపాధికి వారిని ఆకర్షించడానికి ఉపయోగించబడుతోంది. అధికారులు, కేంద్రంలోని విదేశీ వ్యవహారాల శాఖ లేదా రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు, తమ బాధ్యతను గుర్తించి, కార్మికుల భద్రతకు జవాబుదారీగా ఉండేందుకు సిద్ధంగా లేరన్నది తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అధికారుల నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ, ఈ నియామకాలను నిలిపివేయాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ అనూహ్యమైన నేరాలకు పాల్పడుతున్న తరుణంలో భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు కార్మికులను పంపకూడదు. ●

# కృత్రిమ మేధతో కొలువుల్లో కోత!

ఇస్కా రాజేష్‌బాబు

విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువతకు కష్టాలు మొదలయ్యాయి. డాలర్ డ్రీమ్స్ ఇక వారికి కలగానే మిగలనుంది. ప్రముఖ కంపెనీలు భారీగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే ఇందుకు కారణం. అగ్రరాజ్యం అమెరికాను ఆర్థిక కష్టాలు చుట్టుముడుతున్నాయి. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలుజాబ్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగాచిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. లేబర్ కాస్ట్ ఎక్కువ. కాబట్టే ఈయేడాది సైతం సంస్థలు పొదుపు మంత్రం జపిస్తున్నాయి. కొవిడ్ పరిణామాల్లో దాదాపు అన్ని రంగాల సంస్థలు, తమ కార్యకలాపాలను డిజిటలైజేషన్ చేశాయి. ఈ కామర్స్ కొనుగోళ్లు అధికంగా జరిగాయి. లాక్‌డౌన్‌ల కారణంగా, ఇళ్ల వద్ద ఖాళీగా ఉన్నవారు సామాజిక మాధ్యమాలను, యూట్యూబ్‌లో వీడియోలను ఎక్కువగా తిలకించారు. ఆన్‌లైన్‌లోనే పాఠ్యాంశాలు బోధించే ఎడ్యుటెక్ సంస్థలకూ అమిత డిమాండ్ ఏర్పడింది. దీంతో సాంకేతిక నిపుణులకు ఒక్కసారిగాగిరాకీ పెరిగింది. ఇందువల్లే అంతర్జాతీయ సంస్థలైన మెటా, గూగుల్, అమెజాన్, యాక్సెంచర్, కాగ్నిజెంట్‌లాంటి వాటితోపాటు దేశీయంగా టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలతోపాటు చాలా స్టార్టప్ కంపెనీలు తమకు వచ్చిన ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. 2023ఏ రంగాలకు ఎలా ఉన్నా టెక్ కంపెనీలకు, స్టార్టప్‌లకు కొంత నష్టమే వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఈ యేడాదంతా కూడా చాలా కంపెనీలు తమఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. కొవిడ్-19వంటి సమయాల్లో ఓ వెలుగు వెలిగిన ఐటిరంగం కృత్రిమ మేధవంటి టెక్నాలజీ కారణంగా నేల చూపులు చూస్తోంది. ఆర్థిక మాంద్యం, ప్రాజెక్ట్ లేమీవంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఆయా టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకునే పనిలోపడ్డాయి. అందుకు ఏఐ టెక్నాలజీ అస్త్రంగా ఉపయోగించుకుంటున్నాయి. టెక్నాలజీ తర్వాత ఈ రంగాల్లో తొలగింపులుఎక్కువే. 2023లో రీటైల్ కంపెనీలు 78,840 మందిని తొలగించాయి. అమెజాన్, మెటా బాటలో మరో ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఈబే వెయ్యిమంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ఖర్చులను తగ్గించుకునే ప్రక్రియలో భాగంగా వెయ్యి మందిని బయటకు పంపింది. సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఏకంగా 9శాతం మందిని ఒకేసారి వదిలించుకుంది. తొలగింపు విషయాన్ని ఈమెయిల్ ద్వారా



ఉద్యోగులకు తెలియచేసింది. రానున్న రోజుల్లో మరింత మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. వ్యాపార వృద్ధిని మించి ఉద్యోగులు, ఖర్చులు ఉన్నందున, ఆ సమస్యలను పరిష్కరించడానికి ఈ సంస్థాగత చర్యలు తీసుకున్నారు. కొవిడ్ తర్వాత ఈసంస్థ భారీ సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంది. అయితే అందుకు అనుగుణంగా వ్యాపారవృద్ధి మాత్రం జరగలేదు. ఓవర్ హైరింగ్ కారణంగా నష్టాలు మొదలయ్యాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ గూగుల్ కూడా గతేడాది వెయ్యి మంది ఉద్యోగులను తొలగించింది. ఆర్థికంగా అమెరికాను కష్టాలు చుట్టుముడుతున్నాయి. దీని కారణంగా చిన్నస్టార్టప్ కంపెనీలు మొదలుకొని పెద్ద పెద్ద కంపెనీల వరకు ఉద్యోగులను జాబ్ నుంచి తొలగిస్తున్నారు. 2022వ సంవత్సరంలో అమెరికన్ కంపెనీలు 3,63,832 మంది ఉద్యోగులకు లే ఆఫ్స్ ప్రకటించింది. 2023వ సంవత్సరంలో ఏకంగా 7,21,677 మంది ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం లేబర్ కాస్ట్ ఎక్కువ ఉంది. కాబట్టి ఈ యేడాది సైతం సంస్థలు పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని అనిశ్చితులే అమెరికాలో ఉద్యోగుల తొలగింపునకు కారణం అని ఆదేశ ప్రముఖ స్టాఫింగ్ సంస్థ 'ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్' నివేదిక తెలిపింది. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలతో అగ్రరాజ్యం అమెరికా వణికిపోతుంది. ముఖ్యంగా జాబ్ మార్కెట్‌పైవీటి ప్రభావం ఎక్కువగా పడింది. ఫలితంగా చిన్నచిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా కంపెనీలు ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నాయి. టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు ఎక్కువగా ఉంటాయని, అందుకు ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించడమే అందుకు కారణమని నివేదిక పేర్కొంది. 2023లో రీటైల్ కంపెనీల్లో 78,840 మందిని తొలగించాయి. ఈమొత్తం అంతకుముందు యేడాదితోపోలిస్తే ఈ మొత్తం 274శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ యేడాది మొత్తం సంస్థలు ఆర్థికసామర్థ్యాలకు అనుగుణంగా ఉద్యోగుల్ని నియమించుకునేలా కసరత్తు చేస్తున్నట్లు ఛాలెంజర్ చెప్పారు. రీటైల్ తర్వాత హెల్త్‌కేర్, ప్రొడక్ట్ మ్యానిఫ్యాక్చరర్, హాస్పిటల్స్ సైతం ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని పైన పేర్కొన్న విభాగాల్లో లేఆఫ్స్ 2022 కంటే 2023లో 91శాతం ఎక్కువగా ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదిక హైలెట్ చేసింది. 2023లో సుమారు100ఇండియన్ స్టార్టప్ కంపెనీలు 15వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా, మార్కెటింగ్ ఖర్చులను తగ్గించుకోవడం, వ్యయనిర్మాణాలను సరిచేయడం, కాస్ట్‌కటింగ్ వంటివాటిలో భాగంగా ఉద్యోగులను తొలగించాల్సివచ్చినట్లు కంపెనీలు స్పష్టం చేశాయి. ●

# బిజెపివైపు నితీష్ అడుగులు!



**పాట్నా, జనవరి 25:** బీహార్ రాజకీయ క్షేత్రంలో కీలక మలుపులు చోటుచేసుకోబోతున్నాయి. బీహార్ సిఎం నితీష్‌కుమార్ మరోసారి బిజెపితో కలిసిపోనున్నారని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మహాకూటమి నుంచి వైదొలగనున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఇండియా కూటమికి అతిపెద్ద షాక్ తగలనుంది. నితీష్‌కుమార్ 2013 నుంచి ఎన్డీయే, మహాఘట్‌బంధన్ మధ్య ఊగిసలాడుతున్నారు.

నిత్యం పొత్తులతో జిమ్మిక్కులు చేస్తూ సిఎం పదవిని చేజిక్కించుకుంటూ వచ్చారు. మహాకూటమి నుంచి వైదొలిగి ఎన్డీయేలో చేరిన రెండేళ్లకే చివరిసారిగా 2022లో ఆయన మళ్లీ మహాకూటమిని ఏర్పరిచారు. 2020లో బీహార్‌లో చివరిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జెడియూ, ఆర్జేడీ, కాంగ్రెస్‌సహా స్థానిక పార్టీలతో కలిసి మహాకూటమి పేరుతో ప్రభుత్వం ఏర్పడింది. నితీష్‌కుమార్ సిఎం అయ్యారు. దివంగత సిఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత రత్న ప్రకటించడాన్ని నితీష్ ప్రభుత్వం స్వాగతించింది. అంతేకాకుండా వంశపారంపర్య రాజకీయాలను ఎత్తిచూపుతూ ఆర్జేడీ టార్గెట్‌గా నితీష్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్పూరీ ఠాకూర్ చూపిన మార్గంలోనే తమ పార్టీ పయనిస్తోందని నితీష్ పేర్కొన్నారు. కొన్ని పార్టీలు తమ వారసులకు రాజకీయ భవిష్యత్ కోసం పోరాడుతారని విమర్శించారు. నితీష్ వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత లాలూ కుమార్ కుమార్తె రోహిణీ ఘాటుగా స్పందించారు. కొందరు తమ సొంత లోపాలను చూసుకోలేరు. ఇతరులపై బురద జల్లుతారు అంటూ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఈ పరిణామాలు బిజెపి వైపు నితీష్‌కుమార్ అడుగులు పడుతున్నాయనడానికి అనుమానాలను పెంచుతున్నాయి.

అటు జనవరి 30న బీహార్‌లో ప్రవేశించే కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్రలో నితీష్‌కుమార్ హాజరుకాబోరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు షకీల్ అహ్మద్ ఖాన్ ద్వారా నిన్న సాయంత్రం ఆహ్వానం అందిందని, అయితే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల చర్చల్లో జాప్యం జరగడంతో నితీష్ కుమార్ కలత చెందారని వెల్లడించాయి.

## కుటుంబ పార్టీలను ఓడించండి

### యువ ఓటర్లకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, జనవరి 25:** కుటుంబ పార్టీలను, రాజకీయాలను ఓడించేందుకు మీ ఓటు అనే శక్తిని ఉపయోగించాలని ప్రధాని నరేంద్రమోడీ యువ ఓటర్లను కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో కొత్త ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఓటర్లే అన్నారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి వ్యతిరేకంగా యువత ఉన్నారన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీల నేతల ఆలోచనలు విధానం మాత్రం యువతకు వ్యతిరేకంగా ఉంటోందన్నారు. కుటుంబ పార్టీలను మీ ఓటు బలంతో ఓడించాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో మీ పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ఇప్పుడు మీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యభూమిక పోషించనున్నారని పేర్కొన్నారు. మనదేశం అమృత్‌కాల్ దిశగా వెళుతోన్న తరుణంలో మీరంతా ఓటరు జాబితాలో నమోదు చేసుకున్నారన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మీ బాధ్యత కొనసాగుతుందన్నారు. అభివృద్ధి భారతంలో మీ పేర్లను సువర్ణాక్షరాలతో లిఖించుకోవడానికి మీ అందరికీ ఇదో గొప్ప అవకాశమన్నారు. భారత అభివృద్ధి వేగం, దిశ, విధానం నిర్ణయించడంలో మీదే అసలైన పాత్ర అన్నారు. ఇందుకు ఓటు సరైన ఆయుధంఅన్నారు. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడానికి స్థిరమైన, పూర్తి మెజారిటీ ప్రభుత్వం అవసరమన్నారు. మీ ఒక్క ఓటుకు చాలా పెద్ద శక్తి ఉంటుందని దేశంలో స్థిరమైన, పూర్తి మెజారిటీ ప్రభుత్వం ఉంటే దేశానికి మంచి జరిగే కీలక నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, మౌలిక సదుపాయాల పెంపు, స్టార్టప్స్ వంటి వాటివల్ల యువతకు అపారమైన అవకాశాలు వస్తున్నాయన్నారు. మీ కలలే నా సంకల్పం ఇది నా హామీ. యువతే తన ప్రాధాన్యత అని ప్రధాని మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొనడం పట్ల ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు.

## ఆస్ట్రేలియాలో నీటమునిగి నలుగురు భారతీయులు మృతి

**మెల్‌బోర్న్, జనవరి 25:** ఆస్ట్రేలియాలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. విక్టోరియా రాష్ట్రంలోని ఫిలిప్ ఐలాండ్‌కు చెందిన బీచ్ వద్ద వారంతా నీట మునిగి మరణించారు. 20యేళ్లలో ఆ ప్రాంతంలో ఈ తరహా విషాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఫిలిప్ ఐలాండ్ బీచ్ సమీపంలో వారిని గుర్తించిన సిబ్బంది కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అక్కడే ముగ్గురు మరణించగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారు. దీనిపై కాన్‌బెర్రాలోని భారత హైకమిషన్ స్పందించింది. 'ఆస్ట్రేలియాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నీటమునిగి నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియచేస్తున్నాం. ఇతర సహాయచర్యల నిమిత్తం మెల్‌బోర్న్ అధికారులు మృతుల సన్నిహితులతో టచ్‌లో ఉన్నారు' అని వెల్లడించింది.

## బెంగాల్‌లోకి ప్రవేశించిన రాహుల్ యాత్ర



**కోల్‌కతా, జనవరి 25:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోకి ప్రవేశించింది. అస్సాం నుంచి బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలోకి రాహుల్ అడుగుపెట్టారు. వయనాడ్ ఎంపికి స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా అక్కడికి చేరుకున్నారు. అయితే ఇండియా కూటమిలో కీలక భాగస్వామి అయిన టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో తాము ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై చర్చలు విఫలమయ్యాయని, దీంతో ఆ పార్టీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆమె స్పష్టం చేశారు. అంతేగాక రాహుల్ యాత్ర రాష్ట్రంలోకి వస్తున్న సమయంలో దీనిపై తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బెంగాల్‌లో పోటీ సీట్ల పంపకంపై కాంగ్రెస్, టిఎంసి మధ్య విభేదాలు నెలకొన్న వేళ రాహుల్ యాత్ర ఎలా సాగబోతుంది. ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయనున్నారనే విషయాలపై ఉత్కంఠ నెలకొంది. బెంగాల్‌లో యాత్ర ప్రారంభమైన సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతోన్న అన్యాయానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి పోరాడుతుందని తెలిపారు. దేశంలో అన్యాయం రాజ్యమేలుతోందని అందుకే తమ యాత్రకు 'న్యాయ' అనే పదాన్ని చేర్చినట్లు చెప్పారు.

పశ్చిమబెంగాల్‌కు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల మాటలు వినడానికి, వారికి అండగా ఉండేందుకు ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. దేశంలో బిజెపి, ఆర్‌ఎస్సెస్ విద్వేషాలు పెంపొందిస్తుందని మండిపడ్డారు. హింస, అన్యాయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని విమర్శించారు. అందుకే ఇండియా కూటమి సమష్టిగా అన్యాయంపై పోరాడబోతోందని తెలిపారు. జనవరి 14న ప్రారంభించిన రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర గురువారం 12వ రోజుకు చేరుకుంది. మణిపూర్, నాగాలాండ్, మేఘాలయా, అస్సాం రాష్ట్రంలో ఇప్పటి వరకు పర్యటించారు. అయితే బిజెపి పాలిత రాష్ట్రాల్లో రాహుల్ యాత్ర తీవ్ర ఉద్రిక్తతల నడుమ సాగుతోంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. మొత్తం 15 రాష్ట్రాల గుండా 6,200 కిలోమీటర్లు పర్యటించనున్నారు.



## ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌కు ఘనస్వాగతం

**జైపూర్, జనవరి 25:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ భారత్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం మధ్యాహ్నం ఆయన రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో అడుగుపెట్టారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, రాష్ట్ర గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, సిఎం భజన్‌లాల్ శర్మ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు మేక్రాన్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్న విషయం విదితమే.

జైపూర్ సమీపంలోని ఆమెర్‌కోటను మెక్రాన్ సందర్శించనున్నట్లు సమాచారం. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన 'జంతర్‌మంతర్' వద్దకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనతో కలిసి రానున్నారు. తర్వాత అక్కడి నుంచి సంగనేరి గేట్ వరకు వీరిద్దరూ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యలో హవా మహల్ వద్ద జైపూర్ స్పెషల్ మసాలా చాప్ ఆస్వాదించనున్నట్లు తెలుస్తోంది. అక్కడే యుపిఐ చెల్లింపుల ద్వారా హస్తకళాకృతులు కొనుగోలు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రాంబాగ్ ప్యాలెస్‌లో మెక్రాన్ కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

గణతంత్ర వేడుకలకు తొలుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ఆహ్వానించగా, వివిధ కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరుకాలేనని చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిని ఆహ్వానించగా ఆయన అంగీకరించారు. గతేడాది జూలైలో పారిస్‌లో నిర్వహించిన ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ 'బాస్టిల్ డే' పరేడ్‌లో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## ఇకపై బహ్మోస్ క్షిపణుల ఎగుమతి!




**న్యూఢిల్లీ, జనవరి 25:** రక్షణ రంగంలో స్వావలంబన దిశగా ఎదుగుతున్న భారత్ మరో ఘనతను సొంతం చేసుకోబోతున్నది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ యేడాది మార్చి నాటికి బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేయనుంది. ఈ విషయాన్ని డీఆర్డీవో చీఫ్ సమీర్ వీ కామత్ ధృవీకరించారు. డీఆర్డీవో చీఫ్ గురువారం జాతీయ మీడియాతో మాట్లాడారు. డీఆర్డీవో రాబోయే పది రోజుల్లో క్షిపణుల గ్రౌండ్ సిస్టమ్‌లను ఎగుమతి చేయడం ప్రారంభిస్తుందన్నారు. అంతేకాకుండా డీఆర్డీవో అభివృద్ధి చేసిన, భారత్ ఫోర్జ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తదితర ప్రైవేట్ రంగ సంస్థలు తయారు చేస్తున్న ఎటిఎజిఎస్ 307 గన్స్‌కు విదేశాల నుంచి ఆర్డర్స్ ఈ ఆర్థిక సంవత్సరం నాటికి రావచ్చన్నారు. ఫిలిప్పీన్స్‌తో పాటు పలు దేశాలు బ్రహ్మోస్ క్షిపణిపై ఆసక్తి చూపుతున్నాయని డీఆర్డీవో చీఫ్ తెలిపారు. ఎగుమతికి సిద్ధంగా ఉన్న ఎటిఎజిఎస్ గన్స్ ట్రయల్స్ అన్నీ పూర్తయ్యాయని తెలిపారు. వాటికి మార్చి 31 వరకు ఆర్డర్ వస్తుందని ఆయన అంచనావేశారు. ఇప్పటి వరకు డీఆర్డీవో ఉత్పత్తి చేస్తున్న ఆయుధాలను త్వరలో సైన్యంలోకి మూడు విభాగాల్లో చేరనున్నాయని ఆయన వెల్లడించారు. ఎల్‌సిఎ ఎంకె , 1ఎ, అర్జున్ ఎంకె 1ఎ, క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ తదితర క్షిపణులు త్వరలోనే సైన్యంలో భాగమవుతాయన్నారు.

## ప్రైమరీలో ట్రంప్‌కు మరో గెలుపు



**వాషింగ్టన్, జనవరి25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీల్లో డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఇప్పటికే అయోవా ప్రైమరీలో గెలిచిన ఆయన న్యూహాంప్‌షైర్ ప్రైమరీలో నెగ్గారు. అయితే భారతీయ అమెరికన్ నాయకురాలు నిక్కీ హేలీ ఆయనకు గట్టిపోటీ ఇచ్చారు. ట్రంప్‌కు 55 శాతానికిపైగా ఓట్లురాగా ఆమె 44 శాతం సాధించాడు. న్యూహాంప్‌షైర్ ప్రైమరీని మూడుసార్లు గెలిచిన తొలి రిపబ్లికన్ ప్రైమరీ అభ్యర్థిగా ట్రంప్‌చరిత్ర సృష్టించారు. తాజా ఫలితాలపై నిక్కీ హేలీ మాట్లాడారు. హ్యాంప్‌షైర్‌లో గెలిచిన ట్రంప్‌కు శుభాకాంక్షలు. అయినా ఇంకా డజన్ల కొద్దీ రాష్ట్రాల ప్రైమరీ ఎన్నికలు జరగాల్సి ఉంది. పార్టీ ఓటర్ల అంతిమతీర్పు వెలువడటానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. ఈ పోటీలో నేను చిట్టచివరిదాకా పోరాడతా. రేస్‌లో కొనసాగుతా. ఈ పోరు మొదలైనప్పుడు రేసులో మొత్తం 14 మంది ఉండేవాళ్లం. నాకు రెండు శాతం ఓట్లు వచ్చేవి. ఇప్పుడు ట్రంప్‌కు గట్టిపోటీ ఇస్తున్నది నేను మాత్రమే అని హేలీ ప్రసగించారు. ట్రంప్‌కు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వం దక్కాలని డెమొక్రాట్లు కోరుకుంటున్నారు. ట్రంప్‌ను అయితే తేలిగ్గా ఓడించవచ్చని వారి ఆశ. నిజంగా ట్రంప్‌కు అభ్యర్థిత్వం దక్కితే బైడెన్, కమలాహారిస్‌ల విజయం తథ్యం అని హేలీ అన్నారు. మరోవైపు ఈ రోజు హేలీకి కాళరాత్రి. అయినా తానే గెలిచినట్లు ప్రసంగాలు దంచేస్తోంది అని ట్రంప్ ఎద్దేవా చేశారు. సౌత్ కరోలినాలో డెమొక్రటిక్ పార్టీ ప్రైమరీలో అధ్యక్షుడు బైడెన్ నెగ్గారు.

## యూపిలో రోడ్డు ప్రమాదం

### 12 మంది మృతి

**లక్నో, జనవరి 25:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. షాజహాన్‌పూర్ జిల్లాలో ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి చెందారు. దట్టమైన మంచు కారణంగా గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు జలలాబాద్ నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఎదురుగా రాంగ్ రూట్లలో వస్తున్న ఒక ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మంది అక్కడికక్కడే మరణించారు. బరేలీ-ఫరూఖాబాద్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలు తెలియ రాలేదు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మూఢనమ్మకానికి బాలుడిమృతి

### కేన్సర్ నయమవుతుందంటూ.. చిన్నారిని గంగలో ముంచిన ఘటన

**డెహ్రాడూన్, జనవరి 25:** కాలం మారుతున్నా కొందరు మాత్రం ఇంకా మూర్ఖంగానే ప్రవర్తి స్తున్నారు. బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలుడిని మూఢనమ్మకానికి బలి చేసింది ఓ కుటుంబం. ఈ ఘటన ఉత్తరాఖండ్‌లో బుధవారం చోటు చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు, ఢిల్లీకి చెందిన ఓ ఐదేళ్ల బాలుడు బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు తమ కుమారుడిని కాపాడమంటూ ఎంతోమంది వైద్యు లను సంప్రదించారు. కానీ అతడి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో బాలుడిని కాపాడలేమంటూ డాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో తమ బిడ్డను కాపాడుకునేం దుకు ప్రయత్నించారు. బాలుడిని గంగలో ముంచితే రోగం నయం అవుతుందని అనుకు న్నారు. దీనిలో భాగంగా బాలుడిని తీసుకొని తల్లిదండ్రులతో పాటు అతడి అత్త హరిద్వార్‌కు బయలుదేరారు. ఒకవైపు తల్లిదండ్రులు పార్థనలు చేస్తుండగా, మరోవైపు అనారోగ్యంతో బాధపడు తున్న చిన్నారిని అతడి అత్త చల్లగా ఉన్న నది నీటిలో ముంచింది. ఇదంతా అక్కడున్న వారు గమనించారు. ఎంతకీ బాలుడిని బయటకు తీయకపోవడంతో ఆమెను అడ్డుకున్నారు. దీంతో ఆమె వారిపై దాడికి యత్నించింది. బాలుడిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 198

### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 198 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,548కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,342మంది కోలుకోగా 1764మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33, 442కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,74,955కి చేరగా,80,25,996మంది వరకు కోలుకున్నారు.1,48,581 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,432కి చేరింది.అందులో 68,45,239మంది కోలుకున్నారు.72,097మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,94,798కి చేరింది.అందులో 40,54,020మంది కోలుకున్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### వంతెనపై ఢీకొన్న బహుళ వాహనాలు.. నలుగురు దుర్మరణం

**చెన్నై, జనవరి 25:** తమిళనాడులో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ధర్మపురం జిల్లాలోని తొప్పూరుఘాట్ రోడ్ వద్ద ఓ వంతెనపై బహుళ వాహనాలు ఢీకొన్నాయి. మూడు ట్రక్కులు, రెండు కార్లు ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఎనిమిది మందికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వారిని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.

వేగంగా దూసుకొస్తున్న ట్రక్కు ఎదురుగా వెళ్తున్న రెండు ట్రక్కులను ఢీకొంది. దీంతో.. ఒక ట్రక్కు అదుపుతప్పి వంతెనలో పడి పోయింది. ఈ మూడు ట్రక్కుల మధ్య వెళ్తున్న ఒక కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఇంతలోనే ఓ ట్రక్కుకు మంటు అంటుకున్నాయి. మరోవైపు.. ఈ ప్రమాదంలో అనుసరిస్తున్న మరో కారు కూడా ధ్వంసం అయ్యింది. ఫలితంగా.. ఇద్దరు మహిళలతో కలిపి మొత్తం నలుగురు మృతి చెందారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న తమిళనాడు సిఎం స్టాలిన్.. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే.. గాయపడిన వారికి రూ. 50 వేల సహాయాన్ని అందజేశారు.

ఈ ఘటనపై ధర్మపురి డిఎంకె ఎంపి సెంథిల్ కుమార్ స్పందిస్తూ.. పెండింగ్‌లో ఉన్న ఎలివేటెడ్ నేషనల్ హైవే పనులను వీలైనంత త్వరంగా పూర్తి చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటాయన్న భయంతోనే తాము తొప్పూరు ఘాట్ సెక్షన్ వద్ద మంజూరైన ఎలివేటెడ్ హైవేను సత్వరమే అమలు చేయాలని పట్టుబడుతున్నామని ఆయన అన్నారు.

## 'భారత్‌తో వివాదం మనకే ప్రమాదం'

### మాల్దీవుల అధ్యక్షుడికి ప్రతిపక్షాల హెచ్చరిక!



**మాలె, జనవరి 25:** చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుకు దేశీయంగానూ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ వివాదం మాల్దీవుల అభివృద్ధికే చేటు చేస్తుందంటూ అక్కడి ప్రతిపక్షాలు ఆయన్ను హెచ్చరించాయి. చైనాకు చెందిన పరిశోధన నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించిన తరుణంలో ప్రతిపక్షాల నుంచి హెచ్చరిక రావడం విశేషం. మాల్దీవుల అభివృద్ధిలో సుదీర్ఘ భాగస్వామ్యం ఉన్న మిత్రులను దూరం చేసుకోవడం దేశానికే హానికరం అంటూ 'మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ', ది డొమొక్రాట్స్ అక్కడి ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

భారత్‌ను దీర్ఘకాల మిత్రుడిగా అభివర్ణిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాయి. ఎప్పటి నుంచో అనుసరిస్తున్నట్లుగా అన్ని అభివృద్ధి భాగస్వామ్య పక్షాలతో మాల్దీవులు కలిసి పనిచేయాలంటూ మారుతున్న 'విదేశాంగ విధాన వైఖరి'ని ఎత్తిచూపాయి. హిందూ మహా సముద్రంలో శాంతి, సుస్థిరత మాల్దీవుల భద్రతకు చాలా కీలకమని గుర్తుచేశాయి. ఎండిపి చైర్మన్ ఫయాజ్ ఇస్మాయిల్, పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ అహ్మద్ సలీమ్, డెమొక్రాట్స్ అధిపతి హసన్ లతీఫ్, పార్లమెంటరీ గ్రూప్ నేత అలీ అజీమ్ ఇటీవల నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మార్చి 15కల్లా తమ భూభాగం నుంచి భారత దళాలు వైదొలగాలని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు ఇటీవల తుది గడువు విధించడంతో వివాదం మొదలైంది.

భారత సేన వెనక్కి తిరిగి వస్తే, ఆ స్థానంలో చైనా దళాలు ప్రవేశించే అవకాశం ఉంది. లక్షద్వీప్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనపై మాల్దీవుల మంత్రులు ముగ్గురు ఇటీవల విమర్శలు చేయడంతో వివాదముదిరింది. చైనా పరిశోధన నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించడంపైనా భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## 'ఎన్నికల్లో విదేశీ జోక్యం'పై దర్యాప్తులో భారత్ పేరు

### మళ్లీ రెచ్చగొట్టిన కెనడా

**ఒట్టావా,జనవరి 25:** భారత్ విషయంలో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారుతున్నాయి. నిజ్జర్ హత్య విషయంలో ఇప్పటికే దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న వేళ, తాజాగా ట్రూడో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోస్తోంది. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్ పేరును కెనడా చేర్చడమే ఇందుకు కారనం. తమ దేశంలో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు చైనా యత్నించిందంటూ వెలువడిన కథనాల నేపథ్యంలో వాటిపై విచారణ నిమిత్తం ట్రూడో ప్రభుత్వం గత సెప్టెంబర్‌లో ఒక స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు భారత్ పేరును ఆ దర్యాప్తులో చేర్చారు. ఈ క్రమంలో 2019-2021 ఎన్నికల్లో



న్యూఢిల్లీ జోకనయం ఆరోపణలపై సమాచారం ఇవ్వాలంటూ ఆ కమిషన్ తమ ప్రభుత్వాన్ని అడిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలిస్తామని, అలాగే ప్రతిపాదనలు చేస్తామని కమిషన్ తెలిపింది. చైనా, భారత్‌తో పాటు రష్యా వంటి దేశాలపైనా కెనడా ఈ ఆరోపణలు చేసింది.

# ఓటు హక్కు వినియోగంతో సుపరిపాలన సాధ్యం: కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరం జనవరి 25 ప్రభాతవార్త : గురువారం స్థానిక బివి రాజు కళాశాల నందు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఓటు హక్కు అవగాహన పై ఏర్పాటు చేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం బీవీరాజ్ కళాశాల ప్రధాన ద్వారం నుండి ఆడిటోరియం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజలులతో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించారు. జాగృతి టీమ్ ఎలక్షన్ థీమ్, జె లాస్య టీం జయహెూ, ఉదయ్ టీ ఇండియా వాలే నృత్య ప్రదర్శనలు ఆహూతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు హక్కు వినియోగంపై సందేశాన్ని వర్చువల్ గా అందరూ తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించడం ద్వారా వారు కోరిన పరిపాలనను పొందవచ్చునన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్.వి.డి.ఎ కార్యక్రమాలు జరుగుచున్నాయని, కానీ జిల్లా కార్యక్రమాన్ని విద్యాసంస్థలో ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం యువత ద్వారా విలువలతో కూడిన మంచి సందేశాన్ని అందించడమే అన్నారు. మన రాజ్యాంగం రూపొందిందే ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కల్పించడానికి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందడంతో పాటు, వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. రాజ్యాంగం నియమ, నిబంధనల ప్రకారం ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి పరిపాలన పొందగలుగుతామని, వ్యవస్థని విమర్శించే ముందు ఓటు హక్కు ద్వారా సరైన పరిపాలనను ఎంచుకోవాలన్నారు. స్వేచ్ఛ,



నిష్పక్షపాతమైన ఓటు ద్వారానే మన హక్కులను, మన బాధ్యతలను గుర్తుచేసే ప్రభుత్వం మన ముందు ఉంటుందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. "ఓటింగ్ కు మించింది ఏదీ లేదు" అనే నినాదంతో కేంద్ర ఎన్నికల సంఘం 2024 ఎన్నికలకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఓటర్లగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి" నిజం గెలవాలి" కార్యక్రమం లో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా వారిని రాజోలు నియోజక వర్గం , శివకోటి లో మర్యాద పూర్వకంగా కలిసిన డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు. ఈ కార్యక్రమంలో బోరా చిన్నాయమ్మ, చల్లా పద్మావతి, బొమ్మిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. నర్సాపురం. ప్రభాతవార్త

# బిజెపితో పొత్తులు పెట్టుకున్న బానిస పార్టీలు వైకాపా, టిడిపి..!

## -ప్రత్యేక హెూదా, రాజధాని నిర్మాణం కాంగ్రెస్తోనే సాధ్యం
## -ఏలూరులోని కార్యకర్తల సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిళ

ప్రభాతవార్త ప్రతినిధి–ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెట్టి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పొత్తులు పెట్టుకుని బానిసలుగా మారాయని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్. షర్మిళ విమర్శించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఓటు వేసినప్పటికీ అవి బిజెపి ఖాతాలో చేరతాయన్నారు. అందువల్ల రానున్న రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైన్యంలాగ మారి బిజెపి, వైసిపి, టిడిపి కుతంత్రాల గురించి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హెూదా, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గురువారం ఏలూరులోని ఖండ్రికగూడెం సెంటర్లో గల సుఖీభవ కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో షర్మిళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిళ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి, టిడిపి పార్టీలు గెలుపొందినప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాదన్నారు. ఏపికి ప్రత్యేక హెూదా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఎన్నికల సమయంలో వైకాపాగాని, టిడిపిగాని ప్రత్యేక హెూదా నినాదంతో గద్దెనెక్కి పదవి చేపట్టిన తర్వాత ఆ వాగ్ధానాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే సమయానికి ఏపి అప్పులు 1.80 లక్షల కోట్లు వుంటే చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత మరో 1.80 లక్షల కోట్లు అప్పు చేయడంతో అది కాస్త 3.60 లక్షల కోట్లకు చేరిందన్నారు. తదనంతరం వైఎస్. జగన్మోహన రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగున్నర ఏళ్ళలో ఏకంగా 8 లక్షల కోట్లు అప్పు చేశారని దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పులు 11.50 లక్షల కోట్లకు చేరిందన్నారు. అయితే ఇన్ని లక్షల కోట్లు అప్పు తీసుకువచ్చిన సిఎం వైఎస్. జగన్మోహనరెడ్డి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంగాని, రాజధాని నిర్మాణంగాని పూర్తి చేయలేకపోయారని దుయ్యబట్టారు. తన తండ్రి వైఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను గుర్తించి అప్పట్లో 10 వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టి 4,500 కోట్లతో పోలవరం ప్రాజెక్టుకు ఒక రూపు రేఖలు తీసుకువచ్చారన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు 2018వ సంవత్సరంలోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని మాయమాటలు చెప్పి కేంద్రంతో సొమ్ములు ఇస్తే తామే ప్రాజెక్టు నిర్మించుకుంటామని పూర్తి చేయలేదని విమర్శించారు. తదనంతరం 2019వ సంవత్సరంలో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూ.55 వేల కోట్లు



ఖర్చవుతుందని అంచనా వేసి 2021వ సంవత్సరానికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీలు గుప్పించి పోలవరం టిఎంసి స్థాయిని తగ్గించినప్పటికీ నేటికీ ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శించారు. బిజెపి పార్టీ రాష్ట్ర విభజన సమయంలో పోలవరం నిర్మాణానికి హామీ ఇచ్చి నేటి వరకు పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టుగా నిలవడంతో పాటు 20 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షల మందికి త్రాగునీరు అందుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తే ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 8 లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చినప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. నేటికీ ఆంధ్రప్రదేశు ( రాష్ట్ర రాజధాని నిర్మించలేదని విమర్శించారు. జగన్ పాలనలో మూడు రాజధానుల పేర్లు చెబుతూ అభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నారన్నారు. బిజెపి పార్టీ పోలవరం నిర్మాణం పూర్తి చేసి వుంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆ పార్టీకి రుణపడి వుండేవారని కాని కల్లబొల్లి మాటలు చెబుతూ బిజెపి ఏపిలో తన బానిస పార్టీలైన వైకాపా, టిడిపి, జనసేనలతో పొత్తులు పెట్టుకుంటుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన మోదీ ఏపిలో 10 లక్షల ఉద్యోగాలు సైతం ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రం ప్రభుత్వం చూస్తుంటే వైకాపా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. పేరుకు మాత్రమే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపితే సరిపోదని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై వైకాపా ఎంపిలు పార్లమెంట్లో ప్రత్యక్ష ఆందోళనకు దిగాలని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే 30 వేల మంది ఉద్యోగులకు భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే పార్లమెంట్లో 22 మంది ఎంపిలు స్టీల్ ప్లాంట్ విషయంలో పోరాడేవారని, చిత్తశుద్ధి లేదుగనుకే గత 3 సంవత్సరాలుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆందోళన నిర్వహిస్తున్నారని విమర్శించారు. వైకాపా తమ స్వార్ధం కోసం ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతుందని అన్నారు. ఏపిలో రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, ప్రత్యేక హెూదా సాధన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉప సంహరణ వంటివి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాహుల్గాంధీ ప్రధాని అయిన వెంటనే ఏపికి ప్రత్యేక హెూదా ఇస్తానని తనకు మాట ఇచ్చారని, అందువల్ల రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో వుంచుకుని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని షర్మిళ కోరారు. ఈ సమావేశంలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు జెడి శీలం, సిడబ్ల్యుసి సభ్యులు పల్లంరాజు, రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లాం తాంతియ, ఏ ఐసిసి సభ్యురాలు అమర్ జహాబేగ్, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు సత్యేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దాల ప్రసాద్, జిల్లా నాయకులు ముప్పిడి శ్రీనివాస్, ఆలపాటి నరసింహమూర్తి, అలపాటి వెంకట్, నల్లగట్ల అనిల్ బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటర్ లిస్టు లో అవకతవకలు వెలికి తీయాలి

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ఫతేపురం గ్రామములో ఇంటిగ్రేడ్ శిక్షణ కార్యక్రమం గ్రామంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి అధ్యక్షతన సమావేశం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ మండలంలో వోటర్ లిస్టులో జరుగుతున్న అవకతవకలను వెలికి తీసి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లాలని అన్నారు అలాగే బూత్ లెవెల్ ఇన్స్ట్రక్షన్లు శిక్షణ ఇవ్వడం జరిగింది ఎలక్షన్ సమయం సమీపిస్తున్న అందున నాయకులు కార్యకర్తలు బాధ్యతాయుతంగా పార్టీకి సేవ చేయాలని ఎవరికి ఎమ్మెల్యే హ్యాండిటట్ ఇస్తే వారికి మనం బాధ్యతాయుతంగా ముందుకు వెళ్లాలని జనసేన పార్టీ కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని అన్నారు అధికార పార్టీ నాయకులు గొడవలకు దిగుతారు వారితో మీరు గొడవలు పడకుండా ముందుకు వెళ్లాలని అన్నారు ప్రతి 60 మందికి వాటకు సాధికారిక సభ్యునికి



నియమించాలని అన్నారు నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా సాహెబ్ పత్తేపురం కొండరాజు రఘు నెహ్రూ నిడమర్రు సతినిడి వెంకటేశ్వరరావు ( నాని) సంపంగి రంగారావు అంబల్ల భాస్కర్ రావు మండల పార్టీ కన్వీనర్ సింహాచలం పోశి ట్టి రామ్మూర్తి నక్షత్ర. శివాజీ

# ఫుడ్ పాయిజన్‌తో ఇద్దరు బాలురు మృతి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ఫుడ్ పాయిజన్ కారణంగా గురువారం బాలురు మృత్యువాత పడిన దుస్సంఘటన జరిగింది. మృతుల తండ్రి రవి తెలిపిన సమాచారం మేరకు – బుధవారం సాయంత్రం స్థానిక ఏలూరు రోడ్డులోని చర్చి ఎదురుగా ఉన్న బండి వద్ద కుటుంబ అంతా పానీ పూరి తిన్నారు. అయితే, అర్ధరాత్రి ఇద్దరు పిల్లలు రామకృష్ణ (10), విజయ్ (6) కడుపు నొప్పి వస్తోందని, పెద్దబ్బాయి రామకృష్ణ చెప్పగా ముందుగా స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించామని, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం రామకృష్ణను రాజమహేంద్రవరం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని తెలిపారు. కొద్ది సేపటి కే మరో బాలుడు విజయ్ కూడా కడుపులో నొప్పి అని గిలగిల లాడుతుండగా ఏలూరు తరలిస్తుంటే మార్గమధ్యలో కామవరపుకోట సమీపంలో మృతి చెందాడని తెలిపారు.తాము నంద్యాల జిల్లా రేచర్ల నుంచి బతుకు దెరువు కోసం ప్లాస్టిక్ డబ్బాలు విక్రయించేందుకు ఇక్కడకు వచ్చామన్నారు. కాగా, ఆసుపత్రిలో బాలుర మృతదేహాలను డీఎస్పీ ధనుంజయుడు పరిశీలించారు. సీఐ పి.రాజేష్ ఆధ్వర్యంలో ట్రయినీ డీఎస్పీ శ్రీవిద్య, ఎస్సై మల్లిఖార్జునరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. బాలుర మృతదేహాలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను తమ స్వగ్రామం తీసుకెళ్ళి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తామని మృతుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనతో రోడ్డు పక్కన అమ్మే ఆహార పదార్థాలు తినడానికి పలువురు భయపడుతున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరంగా కొనసాగించనున్నారు. పానీపూరి వలనా..? మరే ఇతర కారణాల వల్ల వారు మృతి చెందారా ? అనేది తెలియవలసి ఉంది. కాగా, మృతుల కుటుంబాలను జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ పరామర్శించారు.

## సీసలి పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం



కాళ్ల జనవరి 25, (ప్రభాతవార్త) :మండలంలోని సీసలి పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చినట్లు కాళ్ల పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించి కాళ్ళ పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి.సీసలి గ్రామానికి చెందిన కాపు శెట్టి త్రిమూర్తులు , కట్రేడ్డి శ్రీనివాసరావుల చెరువుల మధ్యన ప్రవహిస్తున్న సీసలి పంట కాలవలో ఊరు పేరు తెలియని గుర్తుతెలియని సుమారు 55 సంవత్సరాలు వయసు గల మగ శవము నీటిపై వెల్లకల పడి ఉందన్నారు. సీసలి వి.ఆర్.ఓ.గుర్రం చిట్టి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాళ్ళ పోలీస్ స్టేషన్ హెచ్ సి 1893 జే. శ్రీనివాసరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో మెరుగైన కవాతు నిర్వహించండి: ఎస్పీ సూచన

ప్రభాతవార్త–ఏలూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. గురువారం ఏలూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించే 75వ భారత గణతంత్ర దినోత్సవానికి ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించే కవాతును ఎస్పీ మేరీ ప్రశాంతి పరిశీలన చేసి సిబ్బంది మెరుగైన కవాతును నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ సిబ్బంది నిర్వహించే కవాతు రాష్ట్రంలోనే మెరుగైనదిగా ఉండాలని ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో గౌరవాన్ని పెంపొందించే విధంగా ఉండాలని, దాని కోసం ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కవాతు నిర్వహించాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ హితవు పలికారు.



# మహిళలు ఆర్ధిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం.బీ మంత్రి కారుమూరి.

అత్తిలి– జనవరి25 ( ప్రభాత వార్త): మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అవినీతికి తావులేకుండా ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు నాలుగు విడతల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా రుణమాఫీ చేసారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు ఆగకుండా ప్రజలకు అందించామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు కల్లబొల్లి హామీలు ఇచ్చి డ్వాక్రా మహిళలను మోసం చేస్తే, నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి అదే మహిళలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నారని చెప్పారు. మనస్సులో ఎటువంటి కల్మషం లేకుండా ప్రతీపేదవాడ సంతోషంగా జీవించాలన్న తపనతో సీఎం స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డీబీటీ రూపంలో లబ్దిదారుల ఖాతాలో నేరుగా నగదు జమ చేయడంతో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందాయన్నారు. నాల్గవ విడత ఆసరా కార్యక్రమం ద్వారా అత్తిలి మండలంలో గల 1,355 స్వయం సహాయక సంఘాలకు రూ. 13,74,37,605లు రుణమాఫీ జరిగిందన్నారు. , ప్రతిపక్షపార్టీలు ఏకమై అసత్యప్రచారాలు చేస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. మీఇళ్లకు రెండు కండువాలు కప్పుకుని ఓట్లు అడగడానివస్తుంటారని, వారికి ఓటీపీలు చెప్పవద్దని తెలిపారు. ఉ ంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సీఎం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య, అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్,



ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జిల్లా ప్రచార కమిటి అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కూనపరెడ్డి జయరాజు, అత్తిలి, తణుకుటౌన మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, నూకల కనకదుర్గ, రాష్ట్రమైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ. వైస్ ఎంపీపీ దారం శిరీషా, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, మండలపార్టీ నాయకులు గంటా నాగరాజు, తమ్మాబత్తుల రాము. రంభ సూరిబాబు, తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు. ఎంపీడీఓ అమీలుజమా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు విలువను ప్రతి పౌరుడు గుర్తించాలి – ఆర్డీవో అంబరీష్

నరసాపురం ప్రభాతవార్త : ఓటు హక్కు విలువను బాధ్యతను ప్రతి పౌరుడు తెలుసుకుని ఓటును వినియోగించుకోవాలని నరసాపురం ఆర్డీవో అచ్యుత అంబారిష్ అన్నారు 14.వ జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ఆర్డీవో అచ్యుత అంబరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కమిషనర్ డా:కె వెంకటేశ్వరరావు తో కలిసి ర్యాలీను జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుండి ప్రధాన జాతీయ రహదారి గుండా వెళ్లి థామస్ బ్రిడ్జి వద్ద మానవహారం నిర్వహించి ఓటు హక్కు అవగాహన పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత అంబారీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25,వ తేదీన భారతదేశ వ్యాప్తంగా ఓటర్ల దినోత్సవం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు ప్రకారం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఓటు హక్కు పైన ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలకు విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఈ అవగాహన ర్యాలీను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఓటు అనేది ప్రతి పౌరుడు హక్కు మన ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. యువత ,ప్రజలు ఎటువంటి రాజకీయ ఒత్తిడి లకు ప్రలోభాలకు లొంగకుండా ధైర్యముగా ఓటు అనే ఆయుధమును వినియోగించుకోవాలని ఆర్డీవో అచ్యుత అంబారీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా:కె వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఎన్నికలపై యువతి యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18 ఏళ్ళు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా జనవరి 25,వ తేదీన జాతీయ ఓటర్ల జాతీయ జరుపుకుంటున్న మన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు ఒక్క విలువను ప్రాధాన్యతను తెలుసుకొని ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం నేషనల్ ఓటర్ల డే సందర్భంగా నిర్వహించిన కాంపిటేషన్ పోటీల్లో గెలుపొందిన వారికి



ఆర్డీవో అచ్యుత అంబారీష్ మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ మౌలానా పజిల్, ఎంపీడీవో ఎం.వి.రమణారావు,డి.టి నాగదేవి, మున్సిపల్ ,రెవిన్యూ శాఖ సిబ్బంది సూర్య కాలేజీ, లెనిన్ హై స్కూల్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి బూత్ ఇన్చార్జులు ఎన్నికలకు సిద్ధంకండి
## తోట సీతారామలక్ష్మి.



భీమవరం జనవరి 25 ప్రభాతవార్త :భీమవరం నియోజకవర్గ టీడీపీ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం భీమవరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో క్లస్టర్ వారీగా వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈకార్యక్రమలాలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ ద్వారా ప్రజలలో మంచి స్పందన వచ్చిందని ఎన్నికల కమిషన్ విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాలను బూత్ యూనిట్ క్లస్టర్ ఇన్చార్జీలు తనిఖీ చేసి ఓటు కోల్పోయిన వారికి ఆన్లైన్లో ఓటు దరఖాస్తు నమోదు చేయించాలని దొంగ ఓట్ల గుర్తించి సంబంధిత ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని 235 బూత్ లలో ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికారక సారధులను నియమించి త్వరితగతిన జాబితాను అందించాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులకు భవిష్యత్తుగ్యారెంటీ,కుటుంబ సాధికారిక సారధుల నియామకం, ఓటర్ల జాబితా పరిశీలన, వై టిడిపి యాప్లపై అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ట్రైనర్స్ సిరా బాలాజీ బాలం దుర్గాప్రసాద్ దొంగ పద్మారావు జక్కం బాలాజీ ఉప్పులూరి చంద్రశేఖర్ మరపట్ల శ్యాంబాబులు పూడి నాగరాజు క్లస్టర్ ఇన్చార్జులు మెరగాని నారాయణమ్మ వీరవల్లి చంద్రశేఖర్ యరకరాజు గోపాలకృష్ణరాజు కౌరు పృధ్వీశంకర్ బొడ్డు మోహన్ పామర్తి వెంకటరామయ్య భూపతిరాజు బుజ్జిరాజు మెంటే గోపి ఎండి నౌషాద్ ఎద్దు ఏసుపాదం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల అధ్యక్షుడు రేవు వెంకన్న భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు ఐటీడీపీ ట్రైనర్స్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో న్యాయవాదులు బైక్ ర్యాలీ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్టైటిలింగ్ యాక్ట్ను నిరసిస్తూ జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జంగారెడ్డిగూడెంలో న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణ పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్లో యాక్టు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి, పాశం సాయిప్రతాప్, విత్తనాల రత్నరాజు, మానికల సూరిబాబు, టీఎస్ఎన్.మూర్తి, పీఎస్ఆర్కే.లక్ష్మణరావు, పీవీ కృష్ణారెడ్డి, ముళ్ళపూడి శ్రీనివాస్, ఉద్దండం ఏసుబాబు, ఎం.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా ఆధ్వర్యాన నూతన ఓటర్ల సమ్మేళనం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో గురువారం నూతన ఓటర్ల సమ్మేళనం కార్యక్రమం స్థానిక సూర్య డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి అయ్యప్ప అధ్యక్షత వహించారు. ఏలూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి, ప్రధాని నరేంద్రమోడీ యువ ఓటర్లను ఉద్దేశించి ఓటు ప్రాధాన్యత, ఓటు ఎందుకు నమోదు చేసుకోవాలి అనే ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని సూర్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటు విశిష్టతను వివరించారు. పట్టణ యువమోర్చా అధ్యక్షులు సాయిసింగ్ తివారీ, ప్రధాన కార్యదర్శి సతీష్, మాడా రామ్మోహన్‌రావు, మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దారుల సమస్యలను పరిష్కరించాలి



పెనుమంట్ర, జనవరి-25, ప్రభాతవార్త: పెనుమంట్ర తహసీల్దార్ కార్యాలయము వద్ద రాష్ట్ర పింఛనుదారుల సంఘము పిలుపును మేరకు పింఛందారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తామాడ సత్యనారాయణ మాట్లాడుతూ 11వ పిఆర్ సి, డి. ఆర్ బకాయిలను చెల్లించాలని, అడిషనల్ క్వాంటం ను యధావిధిగా కొనసాగించాలని, హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు ఉచిత వైద్యము అందించాలని, మెడికల్ రీఇంబర్సమెంటును రెండులక్షల నుండి రూ.5.00 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం స్థానిక తహసిల్దార్ కు, పెనుగొండ సబ్ ట్రెజరీ ఆఫీసర్ కు మెమొరాండమ్ సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాలా నాగ వర ప్రసాదరావు, కేశవరెడ్డి, నందన్ కుమార్, వెంకటలక్ష్మి, జ్యోతి, గణపతి, మల్లికార్జునరావు, లక్ష్మినారాయణ, రామకృష్ణ, నర్సిరెడ్డి, పాల్, అమరనాధరెడ్డి పాల్గొన్నారు

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని పెదవేగి మండలం న్యాయంపల్లి గ్రామంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ (అర్ఓ) ను తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, రేణుక దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. న్యాయంపల్లి గ్రామంలోని రామాలయం ప్రక్కన సుమారు రెండు లక్షలకు రూపాయలకుపైగా విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామస్తుల కోరిక మేరకు తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గారపాటి చౌదరి దంపతులను ఘనంగా సత్కరించారు. ఒక రైతు బిడ్డగా గ్రామాల్లో సమస్యలు తనకు తెలుసుకొని అందుకే 2008లో తపన ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా తమ వంతు సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతోందని అన్నారు. రానున్న రోజుల్లో తమ సేవా కార్యక్రమాలను ఇంకా విస్తృతం చేయనున్నామని గారపాటి చౌదరి అన్నారు. జిల్లాలో ఇప్పటికే 20 పైగా వాటర్ ట్యాంకర్లు నీటి ఎద్దడి ఉన్నా మండలాల్లో సేవలందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి వెంకట్రావు, కొమ్మిన ఎర్రబాబు, కొమ్మిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్‌గా సరిత



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు పంపించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షురాలిగా రెండవ పర్యాయం కామవరపుకోట మండలం జలపావారిగూడెం గ్రామానికి చెందిన కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గత పాలకమండలిలో ఉన్న సభ్యులు అందరినీ నూతన ధర్మకర్తల మండలిలో నియమింపబడ్డారు. శ్రీస్వామివారి ఆలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షురాలిగా కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి ప్రప్రథమంగా 2021 సెప్టెంబరు 16న ప్రమాణ స్వీకారం చేసి, రెండేళ్ళు పదవి కాలంలో ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. 1976 నుంచి ఇప్పటి వరకు 13మంది మద్ది చైర్మన్లు పదవిలో ఉన్నారు. 13వ చైర్‌పర్సన్‌గా తొలిసారిగా మద్ది ఆలయ చరిత్రలో ఒక మహిళ పదవి చేపట్టారు. ఈమె దేవాలయానికి చేసిన సేవలను గుర్తించి తిరిగి రెండవ పర్యాయం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్‌గా సరిత విజయభాస్కర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేవాలయం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావుతో సహా అర్చక బృందం, కార్యాలయ సిబ్బంది ఘనంగా అభినందించారు.

## విన్నూత్న రీతిలో గణతంత్ర దినోత్సవం జరుపుకున్న తేతలి విద్యార్థులు



అత్తిలి - జనవరి 25( ప్రభాత వార్త ):75వ గణతంత్ర దినోత్సవానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తేతలి విద్యార్థులు విన్నూత్నంగా స్వాగతం పలికారు. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలు చేబూని, 75 ఆకారంలో ఒదిగి, భారతదేశ ఔన్నత్యం తెలుపుతూ నినాదాలు చేశారు. దేశనాయకులకు నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు కె.వి.రంగయ్య ఆధ్వర్యాన, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బి.యం.గోపాల రెడ్డి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కె.పుల్లారెడ్డి, జి.సుధారాణి, యు.అనూరాధ, పి.గంగాభవాని, యస్.రామకృష్ణ, పి.ప్రశాంతి, కె.యస్.వి.ప్రకాశ రావు, పి.మాధవి లక్ష్మి, జె.బుచ్చియ్య, జె.రాజకుమారి, జి.దుర్గా రావు, వి.లక్ష్మి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఉచిత గ్యాస్ హెల్త్ కార్డు

ఆగిరిపల్లి జనవరి 25ప్రభాత వార్త : ఆగిరిపల్లి మండలం ఎస్. ఏ. పేట, వడ్లమానులలో గురువారం వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ను ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్స్ హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి ప్రియాంక ఈవోపీఆర్ఈడి సిహెచ్ శేఖర్ ఇండియన్ గ్యాస్ కంపెనీ అధినేత పాలడుగు శ్రీనివాసరావు, సర్పంచ్ జల సూత్రం లక్ష్మీ కుమారి, ఎంపీటీసీ లాయర్ సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు కొవ్వలి బాబురావు, రెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీలకి అభినందన సభ



ఆగిరిపల్లి జనవరి 25 ప్రభాత వార్త : అంగనవాడి వారుగత 42రోజులుగా చేస్తున్న సమ్మెవిజయ వంతం అయిన సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పట్టుదలతో ఒత్తిడి లకు లొంగకుండా పోరాడిన అంగన్వాడీలను పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అన్నమ్మ, పుల్లమ్మ ,,అనురాధ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాజకుమారి, రాజ్యలక్ష్మి , సిఐటియు జిల్లా కార్యదర్శి జి రాజు ఆగిరిపల్లి మండల కార్యదర్శి రాజులపాటి చంటి సిపిఎం మండల కార్యదర్శి శివ నాగరాజు వ్యవసాయ సంఘం నాయకులు ప్రతి కోటేశ్వరరావు కార్మిక సంఘం నాయకులు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
### శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప అప్పారావు



ఆగిరిపల్లి జనవరి 25 ప్రభాత వార్త : ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి అని, డ్వాక్రా అక్క చెల్లెమ్మ లహామీ నెరవేర్చి నాలుగో విడత రుణమాఫీ చేయడం జరిగింది అని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాపఅప్పారావు అన్నారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఆయన పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందాలంటే మరొకసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని అన్నారు. ఆగిరిపల్లి మండలంలో నాలుగో విడతగా 1237 స్వయం సహాయ సంఘాలకు 12 కోట్ల 55 లక్షల 67 వేల 440 రూపాయలు జమ చేయడం జరిగినది ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో గెలవడం తధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్రావు ,ఎమ్మార్వో ఉదయభాస్కర్ రావు, ఎంపీపీ అనూష, ఇస్నాకు జడ్పిటిసి వీరబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, నండూరు భాస్కర్ ప్రసాద్, వైసీపీ నాయకులు అధికారులు ,స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్ అందచేసిన ఎస్బిఐమేనేజర్ సునీల్.



ఆగిరిపల్లి జనవరి 25 ప్రభాత వార్త : ప్రతి ఖాతాదారుడు తన కుటుంబ రక్షణకు బీమా చేయడం అవసరమని ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సునీల్ అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు లారీ యాక్సిడెంట్లో చనిపోయిన కూరాకుల వెంకట సుబ్రహ్మణ్యం ప్రమాద బీమా 100 రూపాయలు కట్టడం జరిగింది. నామినిఅయిన అతని భార్య చంద్రావతికిప్రమాద భీమా క్రింద 2 లక్షల రూపాయలు చెక్కునుగురువారము మేనేజర్ సునీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి
### కె.శ్రీనివాస్ డిమాండ్



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లో రైతు సంఘం నాయకులు పర్యటన చేసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు వలన ఆయిల్ పామ్ రైతులు నష్టపోతున్నారని చెప్పారు. 46 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని కేంద్రం పూర్తిగా ఎత్తివేయడం వలన క్రూడ్ పామాయిల్ దిగుమతి అవడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గిపోయి రైతులు నష్టపోతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత ఏడాది టన్ను గెలల ధర రూ.23 వేలు ఉండగా రూ.12,400 లకు పడిపోయిందన్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రీత్యా రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర కోసం అయిల్ పామ్ రైతులు ఆందోళనలకు సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, బోయపాటి సత్యనారాయణ, తుంపాటి మురళీ, నీలప్రోలు కృష్ణ, నల్లూరి గాంధీ, టి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిగట్టు పనులపై నిరాహార దీక్షకు సిద్ధమ్.
### - టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం వద్ద పొన్నపల్లిలో జరుగుతున్న ఏటిగట్టు పనులను గురువారం నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఏటిగట్టు పనులను బినామీ కాంట్రాక్టర్ పేరుతో నిర్వహిస్తూ అవినీతికి పాల్పడరన్నారు. ఇప్పటికే నాణ్యత లేకుండా పనులు చేస్తూనే, ఇలా జారిపోతున్న ఉంటుంది అంటే దీని అర్థం ఏమిటని అన్నారు. ఎమ్మెల్యే ఏటిగట్టు పనులు అంచనాలను ఇంకా పెంచి ఏటీఎం లా ఉపయోగించుకుంటున్నారని . విమర్శించారు. ఏటిగట్టు పనుల్లో నాణ్యత లేదని ఆరు నెలలు క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయం పై అధికారులు వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. రూ.26.32 కోట్ల తో చేపట్టిన ఏటిగట్టు మరమ్మతుల పనులు మొదలు పెట్టిన ఆరు నెలలోనే నాణ్యత లోపంతో గోదావరి పాలు అయ్యిందన్నారు. పనులు జరుగుతుండగానే ఫౌండేషన్ లో నాసిరకం రాళ్లు వాడటం, నాణ్యత లోపంతో ఏటిగట్టు జారిపోయిందన్నారు. ఏటిగట్టు పనుల్లో అవినీతి జరిగిందని విజిలెన్స్ మరియు ఉన్నత అధికారులకు వరకు పిర్యాదు చేసిన ఏ ఒక్క ఉన్నతాధికారి కూడా పట్టించుకోలేదంటే చీఫ్ విప్ ముదునూరి ప్రమేయం ఏ మేరకు ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నాణ్యత లోపం పై పనులలో అవినీతి ని నిలదీయకుండా ఎమ్మెల్యే ప్రసాదరాజు కు అధికారులు వత్తాసు పలుకుతున్నారన్నారు. పనుల్లో జరిగిన అవినీతి, నాణ్యత లోపం తేల్చకుండా పనులు చేస్తా మరోసారి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ పనుల్లో జరిగిన అవకతవకలు పై గతంలో నే అధికారులకు పిర్యాదు చేశామన్నారు. ఏటి గట్టు పనుల నాణ్యత లోపం పై విజిలెన్స్ మరియు ఉన్నత అధికారులు స్పందించక పోతే ఫిబ్రవరి ఒకటి నుండి ఏటిగట్టు పనులు లో జరిగిన అవినీతి పై ఉద్యమిస్తాం అని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు.

## మహిళలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం



ఆరిమిల్లి . అత్తిలి - జనవరి 25( ప్రభాత వార్త ):వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా మహిళలకుఎటువంటి ఆశలు కల్పించలేదనికల్లబొల్లి కబుర్లతో అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారని తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడని. జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్షకట్టి ఉక్కుపాదం మోపిన జగన్ రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్దరిస్తాననడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ 5 లక్షల రూపాయల వరకు వర్తింపజేశార ని అధికారంలోకి వస్తే రూ.10 లక్షలకు పెంచుతానని నమ్మించి తీరా అధికారంలోకి రాగానే రూ.3 లక్షలకు కుదించి మహిళలను మోసం చేశాడని అన్నారు. టీడీపీ రుణమాఫీ చేయలేదంటూ జగన్ రెడ్డి ప్రచారం చేయడం దుర్మార్గపుచర్య అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తున్న ప్రగతి పథానికి తెలుగుదేశం ప్రభుత్వం వేసిన పునాదులే కారణం అని మహిళలకు ఆస్తిహక్కు, రాజకీయంగా 9 శాతం రిజర్వేషన్లు, స్త్రీ అభ్యున్నతికి పద్మావతీ మహిళా వర్సిటీ ఏర్పాటు, స్థానిక సంస్థలు, కళాశాలలు, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసింది తెలుగుదేశ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అని అన్నారు. విద్యార్థులకు ఉచిత సైకిళ్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం అన్న అమృతహస్తం, బాలామృతం, గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, ఎన్టీఆర్ బేబీ కిట్లు, తల్లీబిడ్డా ఎక్స్ప్రెస్ ఘనత చంద్రన్నదేనని అన్నారు. పెళ్లి కానుక పథకాన్ని రద్దు చేసి, కళ్యాణ మిత్రల్ని రోడ్డున పడేశాడని అన్నారు.ఐదేళ్లలో కేంద్ర నివేదికల ప్రకారమే 2లక్షలకు పైగా నేరాలు జరిగాయని,ఏ కేసులోనూ సరైన చర్యల్లేవని ఇదేనా వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామారపు రమణమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కకిలేటీ సత్యవాణి, 31వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పీతాని సత్యదేవి, 26వ వార్డ్ అధక్షురాలు అంగరరాజు మధులత,30వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కొమ్మిరెడ్డి రమాదేవి, విజ్జు సావిత్రి, 12వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బట్టవిల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పరిచయ వేదికలో పాల్గొన్న
### రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి తానేటి వనిత






ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం గోపాలపురం నియోజకవర్గానికి నూతన ఇంచార్జిగా నియమించబడిన రాష్ట్ర హెూంశాఖ శాఖ మంత్రి తానేటి వనిత కు ఘన స్వాగతం పలికిన మండల ఎంపిపిబొండాడ మోహిని వెంకన్నబాబు ఆధ్వర్యంలో మండల లోని అన్ని గ్రామల వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పోలసానిపల్లి హైవే వద్ద ఘన స్వాగతం పలికారు. అంతరం ద్వారకాతిరుమల వరకు భారీ బైక్ కారుల ర్యాలీతో బయలుదేరి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రహానికి, వైయస్ రాజశేఖర్ రెడ్డి కి విగ్రహాలకు పూలమాలవేసి అనంతరం సభలో పాల్గొని నియోజకవర్గంలో ఇంచార్జ్ తానేటి వనిత పరిచయవేదికు ముఖ్యఅతిథిగా మంత్రి ఎంపీ మిధున రెడ్డి,జగ్గంపూడి రాజా,ఎమ్మెల్సీ కవరు శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు (జివి ) గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఈ సభలో పాల్గొన్నారు. కాపు కళ్యాణ మండపం ఎదురుగా వున్న స్థలంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ పరిచయ వేదికకు భారీగా సుమారు 5వేల మంది వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు సభలో నాయకులు మాట్లాడుతూ పుట్టింటికి వచ్చిన వనితమ్మ అని సంబోధిస్తూ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వనిత ప్రసంగిస్తూ జగనన్న ప్రభుత్వంలో జరుగు పథకాలు నవరత్నాలను సభలో హాజరైన వారికి వివరించారు. సభకు హాజరైన వారికి విందును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని మండలాలు గ్రామాలు నుండి నాయకులు వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న లోకాయుక్త న్యాయమూర్తి లక్ష్మణ్ రెడ్డి దంపతులు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని గురువారం ఉదయం లోకాయుక్త న్యాయమూర్తి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ రెడ్డి దంపతులకు ఆలయ అధికారులు పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ముందుగా వారు ఆలయంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రదక్షిణలు నిర్వహించి,అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజించారు. ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలను కప్పి,వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ఈ ఓ వేంద్ర త్రినాధరావు వారికి స్వామివారి జ్ఞాపికలను, ప్రసాదాలను అందజేశారు.

## దిగమర్రు లో 12 కోట్లతో మంచినీటి పథకం







పాలకొల్లు నియోజకవర్గం దిగమర్రు గ్రామంలో 12 కోట్ల రూపాయల నిధులతో మంచినీటి సరఫరా అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు , పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల గోపి. వైసిపి నాయకులు గ్రామ నాయకులు. పాలకొల్లు ప్రభాతవార్త

## నిడదవోలు టౌన్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన పులపా అప్పారావు



నిడదవోలు జనవరి 25 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణ ఎస్సైగా పులపా అప్పారావు ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఈయన రాజమండ్రి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు ఎప్పటి వరకు నిడదవోలు ఎస్సైగా పనిచేసిన నాగరాజు చాగల్లు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తనను కలిసిన పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య క్రమబద్ధీకరణకు శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. సంఘవిద్రోహ శక్తుల పట్ల ఎవరికి ఏ విధమైన అనుమానం ఉన్న వెంటనే తనకు సమాచారం అందించి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# నిడదవోలులో పెన్షనర్ల ధర్నా



నిడదవోలు జనవరి 25 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేసిన పలువురు పెన్షనర్లు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బలగం అప్పారావు కార్యదర్శి కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఆర్ బకాయిలు వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డుల ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు హాస్పిటల్లో వైద్యం అందించాలని మెడికల్ రీయంబర్స్మెంట్ పరిమితి రెండు లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో ఎలిపిన శేషగిరిరావు, ఎస్ ఎం షరీఫ్, పాండురంగారావు, విశ్వామిత్ర, కొండా నిర్మల, కే రంగాచార్యులు, పోన్న సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 635 తెలంగాణ మద్యం సీసాలు పట్టివేత



వేలేరుపాడు, జనవరి 25 ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలో గురువారం నాడు భారీగా అక్రమ మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన ముత్తబోయిన రాంబాబు (37), తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో ఊట్లపల్లి గ్రామంలో గల సమ్మక్క సారక్క బ్రాందీ షాపు నుండి బుధవారం రాత్రి రాంబాబు మద్యాన్ని కొనుగోలు చేసి వాటిని అద్దె వాహనంలో వేలేరుపాడు మండలంలో గల మేడేపల్లి గ్రామంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ మీదుగా పోలీస్ సిబ్బంది ఎవరూ లేని సమయంలో అక్రమంగా మద్యం రవాణా చేసి కట్కూరు లో తన ఇంటికి తరలించాడు, అక్కడ గోదావరిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు, గ్రామస్తులకు అమ్ముకుంటున్నాడు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది మూకుమ్మడిగ దాడి చేసి నిందితుడిని అదుపులో తీసుకోగా అతడి వద్ద నుండి, మ్యాన్షన్ హౌస్-144 బాటిల్స్, ఓ ఏ బి-120 బాటిల్స్, నాకౌట్ బీర్-371 బాటిల్స్ ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు ? 99,440 రూపాయలుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



గణపవరం ప్రభాత జనవరి 25: గణపవరం మండలం గణపవరం ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం గణపవరం గ్రామం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణం రాజు అధ్యక్షతన జరిగిన క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్ చార్జ్ ల సమావేశం లో ముఖ్య అతిధిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు ముఖ్యంగా గ్రామాల్లో బూత్ ఇన్చార్జులు బాధ్యత తీసుకోవాలని అప్పుడే పార్టీ విజయానికి కృషి జరుగుతుందని అన్నారు ప్రతి ఓటమి పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు యాళ్ల సుబ్బారావు గణపవరం పట్టణ అధ్యక్షుడు కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు తెలుగుదేశం నాయకులు నాయుడు శ్రీను మరియు క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్ చార్జ్ లు, వివిధ హోదాలలో ఉన్న నియోజకవర్గ, మండల మరియు గ్రామ తెలుగుదేశం కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ ను సద్వినియోగం చేసుకోవాలి



పోడూరు, జనవరి-25, ప్రభాతవార్త: పాలకొల్లు మండలం దిగ్గమర్రు, పోడూరు మండలం జిన్నూరు లో జరిగిన జలజీవన్ మిషన్ శంకుస్థాపన కార్యక్రమంలో గురువారం పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా తాగునీటి సౌకర్యానికి డోకా లేదని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు ప్రజలకు అందించడం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, జడ్పీటీసీ లు గుంటూరి పెద్దిరాజు, నడపన గోవింద రాజులు నాయుడు, గ్రామ సర్పంచ్లు జమ్మూ బేబీ మహాలక్ష్మి బుజ్జి, రాపాక నగేష్ కరుణాకర్, వైస్సార్సీపీ మండల కన్వీనర్ పితాని చిన్న, గ్రామ అధ్యక్షులు కొండేటి మల్లికార్జున రావు, ఛాంబర్ అధ్యక్షులు గుమ్మపు పెద్ది రాజు, జిల్లా యూత్ అధ్యక్షులు విన్సెన్ బాబు, జిల్లా యువజన జాయింట్ సెక్రెటరీ పెచ్చేటి కృష్ణా జీ, ఎంపీటీసీ పెద్దపాటి వెంకటరత్నం మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



పోడూరు, జనవరి-25, ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం జాతీయ వాటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్స్ ని సన్మానించడం, యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, విద్యార్థినులకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్ వి కృష్ణారావు మాట్లాడుతూ . ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ డి.రాజేష్, ఆర్ ఐ కె. రాంబాబు, వీఆర్వోలు కుమార్ కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉంది : తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు : దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని ప్రలోభాలకు లొంగకుండా వజ్రాయుధం లాంటి ఓటు హక్కు వినియోగించుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. జిల్లాలోని పెదపాడు మండలం వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బిజెవైఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నమో నవ మత్దత సమ్మేళనం కార్యక్రమం ( తొలిసారి ఓటు వినియోగించుకునే ఓటర్లతో సమావేశం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ బాధ్యతను సమగ్రంగా నిర్వర్తించేందుకు, ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిన బూనాలని యువ ఓటర్లకు మార్గనిర్దేశం చేశారు. భారతదేశ అభివృద్ధి యువత చేతిలోనే ఉందని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడే వాళ్ళకి తమ ఓటు వేసి మద్దతుగా నిలవాలని గారపాటి చౌదరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో అతి పెద్దదైన భారత ప్రజాస్వామ్య సౌధానికి ఓటు హక్కే ఆయువు పట్టు అని ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా అని ఆయన అన్నారు. ఓటు హక్కు ద్వారా తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే సదవకాశాన్ని ప్రతి యువ ఓటరు వినియోగించుకోవాలని రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు అన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ యువ ఓటర్లతో వర్చువల్ విధానం ద్వారా చేసిన ప్రసంగాన్ని ఎల్ఈడి స్క్రీన్ పై లైవ్ లో విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అదపాక నాగసురేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్, ఎన్ఎస్ఎస్ అధికారి కుమార్, కాలేజీ డిన్ సుబ్రమణ్య శర్మ, ప్రసూన, రఘు తదితరులు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో మండలానికి ప్రధమ, ద్వితీయ స్థానాలు: ఎం.పీ.డీ.వో. ప్రభాకర్

కాళ్ల జనవరి, 25 (ప్రభాతవార్త) :నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో మండలానికి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాట్మెంటన్, కోకో ఆటలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించారని ఎం.పి.డి.ఓ ప్రభాకర్ తెలిపారు. వాలీబాల్ కోపల్లే జట్టు పాలకోడేరు మండలం పెన్నడ అగ్రహారం 2 జట్టు పై విజయం సాధించి మొదటి స్థానంలో, కబడ్డీ కోపల్లే జట్టు ఉండి మండలం ఎన్.ఆర్.పి. అగ్రహారం జట్టుపై విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది కోకోలో దొడ్డనపూడి జట్టు రెండో స్థానంలో గెలుపొందారన్నారు.

## వేల్పూర్ శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ.



అత్తిలి - జనవరి 25( ప్రభాత వార్త ): దేశవ్యాప్తంగా డిసెంబర్ 10 వ తేదీన జరిగిన రెండో దశ క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో నాలుగు నగదు బహుమతులను వేల్పూర్ శ్రీ చైతన్య విద్యార్థులు పొందారు. రెండవ దశకు అర్హత సాధించిన 90 మంది విద్యార్థులలో 62 మంది కి బంగారు పతకాలు ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు లభించాయి. ఎనిమిదో తరగతికి చెందిన బాల అరుణ సోమేష్ కు రెండు వేల రూపాయల నగదు, 9వ తరగతి చెందిన సిద్ధార్థ రెడ్డి ,ఏడవ తరగతి కి చెందిన అభిజిత్ ,లక్ష్మీ ప్రణతి లకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులు సాధించారు. మరో 22 మంది కి బంగారు పథకాలు , ప్రశంసా పత్రాలు సాధించారు. 40 మందికి ప్రశంసా పత్రాలు లభించాయి.వీరందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంపెల్ల పుష్పలత నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి, రీజనల్ ఇంచార్జి రాజ్ కుమార్, కోఆర్డినేటర్ కిరణ్ పాండే , సి బ్యాచ్ ఇంచార్జ్ రాము ,ప్రైమరీ ఇంచార్జ్ వాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## త్రాగునీటికి ధర్మరాజు సాయం



నిడమర్రు ప్రభాతవార్త :నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామ ప్రజలు త్రాగునీరు సమస్యతో ఇబ్బందిపడుతున్నారని జనసేన నాయకులు తెలియజేయగా వెంటనే స్పందించి లక్ష్మీనారాయణ ఫౌండేషన్ వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేసినఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ పి.ధర్మరాజు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వార్డ్ నెంబర్ గంధం పుల్లయ్య గారు మరియు గ్రామ జనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



పోడూరు, జనవరి-25, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయం నందు స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు విద్యార్థులకు గురువారం ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆంగ్ల విద్య బోధన తో పాటు సీబీఎస్ఈ సిలబస్ తో కూడిన పాఠాలు ట్యాబులలో నిక్షిప్తం అయి ఉన్నాయన్నారు. విద్యార్థులంతా ఈ ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ రంగనాథరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, జగన్నాథపురం ఆలయ కమిటీ చైర్మన్ గుడాల చంటి, నాయకులూ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### వీధి వీధుల బెల్ట్ షాపుల నిర్వాహకం తో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి తొలగించండి



కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 26 :రాష్ట్రంలో మద్యం ఏరులై ప్రవహిస్తుందని మద్యపాన నిషేధం చేపట్టాలని కోరుతూ కొయ్యలగూడెం తాసిల్దార్ కార్యాలయం వద్ద జంగారెడ్డిగూడెం డివిజనల్ రెవెన్యూ అధికారి అద్దయ్య కు, తాసిల్దార్ పి నాగమణికి ఏలూరు జిల్లా మహిళా కార్యదర్శి మన్నవ యామిని, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరక శ్యామల మహిళలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య( ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు ) జిల్లా కార్యదర్శి మన్నవ యామిని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తామని నమ్మపలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన తరువాత మద్యపాన నిషేధం మాటనే మరిచారని అన్నారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి ప్రధాన ఆదాయ వనరుగా చూస్తున్నారని తెలిపారు. మద్యపానం వలన చిన్న వయసులోనే మహిళలు భర్తలను కోల్పోతున్నారని, కుటుంబ పోషణ కోసం ఆర్థిక భారాన్ని పూర్తిగా మోయవలసి వస్తుందని, మద్యం వలన మహిళలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల మాట్లాడుతూ మద్యం బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న కుటుంబాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయని బతుకు బండిని ఇద్చడం కోసం మహిళలు సతమతమవుతున్నారని తమ జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న మద్యాన్ని ఎత్తివేయాలని, మద్యం నియంత్రణ ద్వారా మహిళల జీవితాలలో మార్పులు తెస్తామన్న జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఎల్లిబోయిన లక్ష్మి, మండల కార్యదర్శి షేక్ సైదాని, ఆకుల విశాలాక్షి, అయినపూడి పార్వతి, దొరెపల్లి సుజాత, తొంట మరియమ్మ, షేక్ ఆశ, షేక్ షాకీలా, బిరదా చిన్నారి, మిండియాల రాజేశ్వరి, సుంకరి వెంకటలక్ష్మి, బల్లె అచీయమ్మ, సంపంగి లక్ష్మి,పాల్గొన్నారు.

# ఓటరు దినోత్సవ వేడుక



ప్రభాత వార్త నిడమర్రు : నిడమర్రు మండలకేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ లో 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు%ణ%. రాజేశ్వరి అధ్యక్షతన 14వ జాతీయ వాటర్ దినోత్సవం సందర్భముగా రంగవల్లి ముగ్గులు. వకృత్వ పోటీలు. వ్యాసరచన పోటీలను నిర్వహించారు పోటీలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు నిడమర్రు తహశీల్దార్ మండలం తహసిల్దార్ బి సాయిరాజ్ 14 వాటర్ దినోత్సవం పురస్కరించుకొని హై స్కూల్లో నవ శకం ఓటర్లను వృద్ధాప్య ఓటర్లను పోలింగ్ కేంద్రం నిడమర్రు హై స్కూల్ ఈ సందర్భంగా వారిని దు స్తాలువ కప్పి పూలమాలవేసి తాసిల్దార్ సన్మానించారు అలాగే128, 129, 130, 131 వద్ద ఓటర్ ప్రతిజ్ఞ చేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి పొట్లూరి ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు నిడమర్రు.ఆరైసుబ్బారావు వీఆర్వో. మనోజ్ శాంతి. మోహన్ రావు ఉపాధ్యాయులు సానం శ్రీనివాసరావు కృష్ణ ప్రసాద్. సంకు శ్రీను దాసరి అప్పారావు ఉపాధ్యాయులు ఉన్నారు

# మెండుగా మామిడి పూత

## - మండలంలో పిందె దశకు చేరుతున్న మామిడి



ప్రభాతవార్త చాట్రాయి : ఇప్పుడిప్పుడే మామిడి పూత మరి కొంత పిందె మొదలైంది. ఉద్యానవన శాఖ అధికారిని హేమ పలుమార్లు మండలంలో పర్యటించి మామిడి తోటల పరిస్థితిని పరిశీలించడంతో రైతులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదైనా మామిడికాయ మంచి రోజులు వస్తాయనే ఆశతో మామిడి రైతులు ఉన్నారు. నూజివీడు ప్రాంతంలో పండిన మామిడి పంటకు మంచి డిమాండ్ ఉండగా ఏడాదికి ఏడాది మామిడి సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతుంది. గతంలో మామిడి సాగు ఈ ప్రాంతంలో 30 వేల ఎకరాలు వరకు ఉండగా ప్రస్తుతం 10 నుండి 12వేల ఎకరాలకు తగ్గిపోయింది. కాపు సరిగ్గా లేకపోవడంతో పాటు తెగుళ్లు కూడా విపరీతంగా వస్తుండటంతో మామిడి సాగు రైతులకు కష్టాసాధ్యమవుతుంది. ప్రతి ఏడాది డిసెంబర్ మొదటి వారం నుండి మామిడి పూత పూయాల్సి ఉండగా ఇప్పుడిప్పుడే కొన్ని తోటలో పూత కనపడుతుండగా మరికొన్ని తోటల్లో పిందే కూడా కనబడుతోంది. మామిడి రైతులు ప్రతి ఏటా మంగు వల్ల దెబ్బ తినటం లేక ధర స్థిరంగా లేకపోవడం వల్ల కూడా రైతులు నష్టపోవాల్సి వస్తోంది. మామిడి పంటపై ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో దళారులే రాజు మేలు తో వారికి నచ్చిన ధరకే కొనుగోలు చేస్తూ ఉంటారు. దీనివల్ల మామిడి రైతులు వచ్చిన కాడికి అమ్ముకుని నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. లక్షలాది రూపాయలు టర్న్ అవర్ అయ్యే మామిడి పంటపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూడాల్సిన అవసరం ఉందని దీనిపై గతం నుండి పాలకులను రైతులు వేడుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పురుగు మందులు కూడా రేటు రెట్టింపు అవుతుండటంతో రైతులు అధిక మొత్తంలో పిచికారికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. గతంలో మామిడి రైతులు వాడే మందులపై సబ్సిడీ ఇస్తూ ప్రభుత్వమే సరఫరా చేసేది. కానీ గత 15 ఏళ్లుగా సబ్సిడీకి స్వస్తి పలకడంతో మామిడి రైతులు బోరున విలపిస్తున్నారు.దీంతో మామిడిరైతులు పురుగుమందుల దుకాణం యజమానులు చెప్పిన మందులోనే పిచికారి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాట్రాయి మండలంలో మామిడి పెద్ద రైతులను కలిసి తోటలను పరిశీలించే విధానమే లేకుండా పోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులు చాట్రాయి మండలంలో పర్యటన చేసి రైతులకు సస్యరక్షణ గురించి సదస్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ సబ్సిడీపై క్రిమిసంహారక మందులు సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు.

# వైస్సార్ , వంగవీటి విగ్రహాలు ఆవిష్కరణ .



అత్తిలి - జనవరి 25( ప్రభాత వార్త ):కులమతాలకు అతీతంగా పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడి మహనీయులైన స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి, స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహాలను ఒకేచోట నెలకొల్పడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర పౌరసరఫరాల ,వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి సంతమార్కెట్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, వంగవీటి మోహనరంగా విగ్రహాలను ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతో కలిసి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి, వంగవీటి మోహనరంగా లేనిలోటు ప్రజలకు తీరనిదన్నారు. ఇద్దరు పేద పక్షన ఉండి, వారి అభ్యున్నతికి పాటుపడిన మహనీయులని, వారు మన మధ్య భౌతికంగా లేకపోయినా వారి విగ్రహాలను నెలకొల్పడం ద్వారా భవిష్యత్ తరాల వారు చేసిన మంచిపనులను తెలుసుకుంటారని చెప్పారు. తణుకు నియోజకవర్గంలో స్వాతంత్ర్య సమరయోధులు. పలువురు ప్రముఖులు విగ్రహాలను నెలకొల్పానని తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా కాపుల నాయకుడు కాదని, బడుగు, బలహీన, అణగారిన వర్గాల నాయకుడని, ఆయన పేదల కోసం నిరాహార దీక్ష చేస్తుంటే ఆనాటి ప్రభుత్వం రంగాను ఏవిధంగా హత్య చేయించిందో అందరికి తెలుసునని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నాడు అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య. అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, తణుకు నియోకవర్గ పరిశీలకుడు జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్, వైఎస్సార్సీపీ మండల నాయకులు పోలినాటి చంద్రరావు, తమ్మాబత్తుల రాము, గారపాటి నాగరాజు, యడ్లపల్లి మణికంత, సుంకర నాగేశ్వరరావు, దారంశిరీషా, కాకర్ల విశాలాక్షి, నూకల కనకదుర్గ, మెహర్ అన్సారీ, కంకటాల సతీష్ పలువురు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో జగన్ కు దళితులంతా బుద్ధి చెప్పాలి

పోడూరు, జనవరి-25, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దళితులంతా తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం, జనసేన ఎస్సీ నాయకులు ఆరోపించారు. గురువారం పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో పెద పేట, చిన్న పేట, మైజర్ గుంట, ఏరియాలలో 27 దళిత స్కీములు అమలు చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ జగన్ నమ్మి ఒకసారి ఓటు వేస్తే దళితుల బ్రతుకుల్ని చిన్నభిన్నం చేశాడని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ ప్రజల 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి పేద వర్గాలకు మరింత నష్టం మిగిల్చాడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీతల శ్రీను, కాకిలేటి రామారావు, దాసరి రత్నం రాజు, కోటి మధు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, వర్ధనపు వెంకటపతి, గొల్ల రాజబాబు, విప్పర్తి నన్ని, ముప్పిరి సత్యనారాయణ, సరేళ్ళ వెంకటేశ్వరరావు, చొప్పల శ్రీనివాసు మేడిది జాన్ రాజు, మేడిది అబెల్ రాజు, సోడదాసి శేఖర్, విప్పర్తి చిరంజీవి, మేడిది జాన్ మోసెస్ మైల బత్తుల బాబులు మైల బత్తుల భూషణం, ఉంగరాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీడర్ సర్వీస్ అథారిటీస్ ఆదేశాల మేరకు మహిళపై జరుగుతున్న

## అత్యాచార్యులపై అవగాహన సదస్సు

చింతలపూడి ప్రభాకర్ జనవరి 25.... స్టేట్ లీగల్సర్వీస్ అథారిటీస్ అమరావతి వారి ఆదేశాల ప్రకారం విద్యార్థిని విద్యార్థినులకు మంచి చెడు అలవాట్లకు, లింగ వివక్ష, పోక్సో చట్టం, పనిచేయు ప్రదేశములో మహిళలపై జరుగుతున్న దాడులు గురించి అవగాహన సదస్సు ది 27.1.2024 శనివారము ఉదయం 11 గంటలకు హయగ్రీవ విద్య సంస్థ లు, నాగిరెడ్డి గూడెం రోడ్, చింతలపూడి నందు న్యాయవాదులతో, పోలీస్ అధికారులతో, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు నామినేటెడ్ మెంబెర్స్ చే గౌరవ జడ్జి సి. మధు బాబు ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి చింతలపూడి వారు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నారు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరు

## శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యునిగా ఏడుకొండలు.



లింగపాలెం ప్రభాతవార్త జనవరి 25....ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని గురవాయిగూడెం లో వేంచేసి యున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమద్ది ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యునిగా నూజివీటి ఏడుకొండలు నియమితులయ్యారు. లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామానికి చెందిన ఏడుకొండలు ను మద్దిఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఏడుకొండలు నియామకం పట్ల లింగపాలెం మండలం లోని వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హార్షం వ్యక్తం చేసారు. తనను మద్ది ఆలయధర్మకర్తల మండలి సభ్యునిగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి, ఏలూరు పార్లమెంట్ సభ్యులు, చింతలపూడి శాసన సభ్యులు, మైత్రి దవలపర్స్ అధినేత బీవిఎస్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 26.న ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం జరుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు ప్రజలలో ఆధ్యాత్మిక భావాలు పెంచే విధంగా కృషిచేస్తానన్నారు.

# మహిళా డ్రైవర్లకు శిక్షణ



అమృత

అమ్మాయిలకు వాహనాలు నడపడం రాదు..రోడ్డు మీదకి వస్తే ప్రమాదం ఖాయం.. ఈ కామెంట్లు ఎన్నిసార్లు వినింటాం? వాళ్లకు సరిగా నేర్పేవారే లేరు. ఎలాగోలా నేర్చుకున్నా ఇలాంటి మాటలు.. ఈ తీరునే మార్చాలనుకున్నారు వీళ్లు. ఈ నిర్ణయం ఎంతోమంది మహిళలకి ఉపాధినీ చూపిస్తోంది.


ఓ రోజు రోడ్డు మీద వెళ్తున్న అమృతని ఓ సంఘటన ఆకర్షించింది భర్త.. భార్యకి బండి నేర్పుతున్నాడు. నేర్పేది తక్కువ, రావడం లేదంటూ కోప్పడటం ఎక్కువ. భయంతో మరింత బిగుసుకుపోతోందామె. అది ఈ ముంబయి అమ్మాయిని ఆలోచనలో పడేసింది. అబ్బాయిలతో పోటీపడి ఆడటం.. అన్నయ్య ప్రభావం వల్ల వాహనాలంటే పిచ్చి ఏర్పడింది. తన సాయంతోనే నేర్చుకున్నా. సాహసయాత్రలూ చేస్తుంటా. సినిమాలు, సీరియళ్లకు 'బైకర్ యాక్షన్ ఆర్టిస్ట్'గానూ చేశా. బిఎస్‌సి పూర్తయ్యాక ఏదైనా సొంతంగా చేయాలనుకున్నా. ఈ సంఘటనతో డ్రైవింగ్ స్కూలు ఆలోచన వచ్చింది. బండ్లు, ముఖ్యంగా ఆడవాళ్లకు ప్రత్యేకంగా నేర్పించేవే లేవు. అందుకే ఆసక్తి ఉన్నా కొందరు భద్రత దృష్ట్యా వెనకడుగేయడం చూశా. 21 ఏళ్ల వయసులో 2018లో 'విమన్ ఆన్ వీల్స్' ప్రారంభించా. నేర్పేదీ ఆడవాళ్లే' అనే అమృత ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. 'అమ్మాయి నేర్పడం సురక్షితం కాదనేవారు. తట్టుకొని నిరూపించుకున్నా. ఇంతలో కొవిడ్. నా దగ్గర నేర్చుకున్నవారే చాలా మంది ఇన్‌స్ట్రక్టర్లుగా చేరారు. ఒక్కసారిగా ఉపాధి పోయింది. చేతిలో డబ్బు లేదు. కొన్ని బండ్లు వృథాగా పడి ఉన్నాయి. అప్పుడు కొందరు వృద్ధులు కావాల్సినవి తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడటం చూశా. కొన్ని సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని 2021లో 'వావ్ డెలివరీస్' ప్రారంభించా. మా దగ్గర నేర్చుకుని ఆసక్తి ఉన్నవారికి దీనిలో అవకాశమిస్తున్నా. మూడేళ్లలో పెద్దగా ఫిర్యాదులేం లేకుండా సాగుతున్నాం సరిగా నడపలేరన్న పేరును చెరిపేస్తూ.. సకాలంలో అందిస్తున్నారన్న గుర్తింపు తెచ్చుకోవడం ఆనందంగా ఉంది' అంటోన్న అమృత వేలమందికి నేర్పింది. 'షీ కెన్ రైడ్' పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2022లో 'ఇన్‌స్పైరింగ్ ఉమన్' సహా పలు పురస్కారాలు అందుకున్న తను మోటివేషనల్ స్పీకర్ కూడా. ఈ సేవలను దేశవ్యాప్తం చేయాలన్నది ఆమె కల అట!

బైకర్నీగా బండి మీద దూసుకెళ్లడం తనకు సాధారణ విషయమే! కానీ చాలామంది అమ్మాయిలకు రాదని గ్రహించారు జయభారతి. నేర్చుకోవాలనుండీ వీలు లేనివారికి సాయం చేయాలనుకున్నారీ హైదరాబాదీ. 'బైకు మీద దేశవిదేశీలు ప్రయాణించా. ఓసారి వియత్నాం వెళ్లినప్పుడు ఇద్దరు మహిళాలు బైక్ ట్యాక్సీ డ్రైవర్లను చూశా. మన దగ్గర నలభయ్యేళ్ల మహిళలు ఇలాంటి వృత్తులను చేయడం ఊహిస్తామా? ఇక్కడా అలా ఉంటే బాగుంటుంది అనిపించింది. అందుకే 2019లో 'మోవో' (మూవింగ్ విమెన్) ప్రారంభించా. వాహనాలు మావే. ఉచితంగా నేర్పిస్తాం. అయితే లైసెన్స్ తీసుకోవాలి. ఇన్‌స్ట్రక్టర్లను నియమించుకొని ఏడాదిలోనే 1200 మందికి నేర్పా. ఇంతలో కొవిడ్ రావడంతో శిక్షణ ఆపాల్సొచ్చింది. లాక్‌డౌన్ సడలించాక అమ్మాయిలు వాహనాలు నడపడంపై ప్రచారం కల్పించాలనుకున్నా. దేశంలోని పలు ప్రాంతాలను కలుపుతూ 40 రోజుల్లో 11000 కి.మీ. రైడ్ ప్లాన్ చేశా. ఆ విశేషాలన్నీ సోషల్ మీడియాలో పంచుకుని చాలామందికి చేరువయ్యాం. కొన్ని సంస్థలూ వాహనాలిచ్చాయి. ఈసారి నేర్పడమే కాదు. తమ కాళ్లపై తాము నిలవాలనుకునే మహిళలకు ఉపాధిని చూపించాలని 'మోవో ఫ్లీట్' ప్రారంభించా. బ్లూడార్ట్. ఈటివో మోటార్స్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నాం. పరిశోధన చేసి, అంతా బాగున్నాకే సంస్థను సిఫారసు చేస్తాం. అలా 200 మందికి పైగా ఉపాధి చూపించాం. ప్రస్తుతం కూకట్‌పల్లి



జయభారతి.

మహిళా శిశువికాస కేంద్రం ప్రాంగణంలో శిక్షణిస్తున్నాం. క్యాంపులూ నిర్వహిస్తుంటాం. ఎలక్ట్రిక్ ఆటోలు నడపడమూ నేర్పుతున్నాం. ఇప్పటివరకూ 3 వేల మందికిపైగా మెలకువలు అందించాం. హైదరాబాద్ బిట్స్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, చిరు ఉద్యోగులతోపాటు, ఢిల్లీలోని ఓ యూనివర్సిటీలోనూ నేర్పాం. చార్మినార్‌లో మావద్ద శిక్షణ తీసుకున్న కొందరు మహిళలు ఎలక్ట్రిక్ ఆటోలను నడుపుతున్నారు. ఇన్‌స్ట్రక్టర్లూ అయ్యారు. 2030కల్లా పది లక్షల మంది మహిళలను డ్రైవర్లుగా చూడాలన్నది కోరిక అంటారీమె. ❑



# జెండా రంగుల పుట్టు

**పొరుగు రుచి:** తమ పార్టీ జెండా రంగుకు జతయ్యేలా దుస్తులను ధరించే కార్యకర్తలను చూసుంటారు. కానీ కేరళలో జెండాకు జతయ్యే రంగులున్న 'పొలిటికల్ పుట్టు'ను ఎంతో ఇష్టంగా తింటున్నారు. పుట్టు తెలుసుగానీ కొత్తగా ఈ పొలిటికల్ పుట్టేంటని అనుకుంటున్నారు కదూ.. తిరువనంతపురంలోని హోటల్ యజ మాని జుల్ఫికర్ రంగురంగుల పుట్టును ప్రత్యేకంగా అందిస్తున్నాడు. మిగతా వారికంటే భిన్నంగా పుట్టును అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు. క్యారెట్, బీట్‌రూట్, బీన్స్, రాగి, మొక్కజొన్నల సహజ సిద్ధమైన రంగులనే పుట్టుకు ఉపయో గిస్తాడు. భార్య సహకారంతో ఆరు రకాల పుట్టులనురుచికరంగా వండి వడ్డిస్తున్నాడు. రేటు కూడా ఇరవై నుంచి నలభై రూపాయలే. ❑

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పనివేళల్లో మార్పులు.. కారణాలు ఏమైనా కావొచ్చు. బరువు పెరగడం పెద్ద సమస్యగా మారిపోయింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ దీని బారిన పడుతున్నారు. బరువు తగ్గాలనుకునే చాలామంది ఆడవాళ్లు చేసేపని నోరు కట్టేసుకోవడమే! బదులుగా ఈ త్రియాక కటి ఆసనం వేయండి. సులువుగా తగ్గొచ్చు.

# బరువు తగ్గించే ఆసనాలు



**ఎలా చేయాలి?** ముందుగా నిలబడి రెండు కాళ్లను కాస్త వెడల్పు చేసి ఉంచాలి. నిటారుగా నిలబడినప్పుడు కాళ్లు భుజాలకి సమాంతరంగా కాకుండా, కాస్త దూరంగా ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు ఎడమచేతిని ఎడమవైపను నడుముపై ఉంచి, కుడిచేతిని ముందుకు చాపాలి. నెమ్మదిగా శ్వాస వదులుతూ ఫొటోలో చూపిన విధంగా ఎడమవైపునలకు తిరగేలా చూసుకోవాలి. ఈ ప్రక్రియలో నడుము, శరీరమంతా ఎడమ వైపునకు తిరగాలి. ఎడమ మోకాలిని ముందుకు నెడుతూ.. కుడి కాలిని వెనక ఆధారంగా చేసుకోవాలి. ఈ భంగిమలో వీలైనంతసేపు ఉండాలి. తర్వాత నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ యథాస్థితికి రావాలి. అదే పద్ధతిలో కుడివైపునకీ ప్రయత్నించాలి. ఇలా రోజుకి 20 సార్లు చేయాలి. అలవాటయ్యాక సంఖ్య పెంచుకుంటూ వెళ్లొచ్చు.

**ఉపయోగాలు ...** నడుము, పొట్ట, తొడలు, చేతుల దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది. కావాల్సిన దానికంటే అధికంగా బరువు ఉన్నవాళ్లు ఈ ఆసనంతో వేగంగా తగ్గుతారు.

**జాగ్రత్తలు ..** ఆసనంతోపాటు కొన్ని ఆహార నియమాలు పాటించాలి. రోజుకి రెండుసార్లు భోజనం తినాలి. అదీ ఉదయం 10 గంటలలోపు, రాత్రి భోజనం 7గం.లోపు ముగించాలి. మధ్యాహ్నం కూరగాయలతో చేసిన సూప్, పల్చటి మజ్జిగ తీసుకోవాలి. శరీరం డీహైడ్రేషన్‌కి గురి కాకుండా బార్లీ, మంచి నీటిని తీసుకుంటూ ఉండాలి. నియమాలు పాటిస్తూ ఈ ఆసనం వేస్తే తప్పక బరువు తగ్గుతారు అనారోగ్య సమస్యలూ దరిచేరవు. ❑

## సురక్షితమైన వాటర్‌బాటిల్

భిన్న రంగులు, ఆకారాల్లో దొరుకుతాయి. మోయడమూ తేలిక అని ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను వాడుతుంటాం. వేడి చేస్తేనే ప్రమాదం అనుకుంటున్నాం కానీ.. సాధారణంగా వాడినా ప్లాస్టిక్ రేణువులు పొట్టలోకి చేరుతున్నాయంటున్నాయి అధ్యయనాలు. కాబట్టి.. ప్రత్యామ్నాయాలన



**కాపర్..** ఆరోగ్యానికి మంచిదని చాలామంది వీటిని ఎంచుకుంటున్నారు. దీనిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేగరా గుణాలు రోగనిరోధ కతను పెంచడంలో సాయపడతాయి. కాపర్ సీసాలో ఉంచిన నీళ్లు జీర్ణవ్యవస్థ సవ్యంగాసాగేలానూ చూస్తాయి. అయితే దీనిలో ఎసిడిక్ గుణాలున్నవి పోయకూడదు. అనారోగ్యాలు కొని తెచ్చుకున్నట్లు అవుతుంది.

**స్టీల్..** నాన్ రియాక్టివ్ దీంతో హాని కలిగించేవా ఏవీ పొట్టలోకి చేరవు. వేడివి, ఎసిడిక్ పానీయాలు వేటిని పోసినా ఏమీకాదు. ఎక్కువ కాలం మన్నుతాయి కూడా, కాకపోతే శుభ్రత విషయంలోనే కాస్త జాగ్రత్త వహించాలి. ఇంకా.. స్టీల్ కదా అని ఏది పడితే అది తీసుకోవద్దు.. ఫుడ్ గ్రేడ్‌వే ఎంచుకోవాలి.

**గ్లాస్..** నీటిని తాజాగా ఉంచుతాయి. చర్య, ప్రతిచర్యలకు ఆస్కారమే ఉండదు. కొంతవరకూ వేడినీ తట్టుకుంటాయి. శుభ్రత ఎక్కడికైనా తీసుకెళ్లేప్పుడే కాస్త జాగ్రత్తగా ఉండాలి. నిజానికి వాటిని సురక్షితంగా ఉంచేలా బ్యాగులూ, ఇతర అమరికలూ దొరుకుతున్నాయి. వాటిని ప్రయత్నిస్తే సరి. ❑

# ఒత్తైన కురులకు ఉల్లి నూనె !

వాతావరణ మార్పులు, కాలుష్యం, తీసుకునే ఆహారం, తెలియకుండానే చేసే కొన్ని పొరపాట్ల కారణంగా జుట్టు రాలిపోవడం, పొడిబారిపోవడం, నెరిసిపోవడం, చుండ్రు, ఇలా పలు రకాల సమస్యలు తలెత్తుతుంటాయి. ఫలితంగా జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ క్రమంలో కొంతమంది బయటి ఉత్పత్తుల కంటే సహజ చిట్కాలకే అధిక ప్రాధాన్యమిస్తుంటారు. ఉల్లిపాయ నూనె కూడా ఇదే కోవలోకి వస్తుంది. జుట్టుకు ఎన్నో ప్రయోజనాలను అందించే ఈ నూనెను తయారుచేసుకోవడం కూడా ఎంతో సులువు.

**ఇలా తయారుచేసుకోవచ్చు....**

**కావాల్సినవి :** ఎర్ర ఉల్లిపాయలు-2 , కొబ్బరినూనె-కప్పు, నువ్వుల నూనె-కప్పు, **తయారీ ..** ముందుగా ఉల్లిపాయలపై పొట్టు తొలగించి పెద్ద పెద్ద ముక్కలు చేసుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ క్రమలో కావాలంటే కొద్ది కొబ్బరి నూనెను వేసుకోవచ్చు.

- ఇప్పుడు స్టౌ మీద ప్యాన్ పెట్టి.. అందులో ఈ ఉల్లిపాయ పేస్ట్, మిగతా కొబ్బరి నూనె, నువ్వుల నూనె వేసి బాగా కలుపుకోవాలి.
- పెద్ద మంట పైన పెట్టి ఒక పొంగు వచ్చాక.. సిమ్ చేసి ఓ అరగంట పాటు మరిగించుకోవాలి. తద్వారా ఉల్లిపాయలోని సుగుణాలన్నీ నూనెలోకి చేరతాయి.
- ఆపై ఒక శుభ్రమైన క్లాత్ సహాయంతో ఈ నూనెను వడకట్టు కోవాలి. దీన్ని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే ఆరు నెలల పాటు ఉపయోగించు కోవచ్చు.



**కుదుళ్లు దృఢంగా జుట్టు ఒత్తుగా...**


- ఉల్లిపాయ నూనెను కుదుళ్లపై వేసి మునివేళ్లతో గుండ్రంగా తిప్పుతూ మర్దన చేసుకోవాలి. తద్వారా కుదుళ్లలో రక్తప్రసరణ మెరుగవుతుంది. నూనెలోని పోషకాలూ కుదుళ్లలోకి ఇంకుతాయి. ఫలితంగా కుదుళ్లు దృఢమై జుట్టు రాలే సమస్య తగ్గు ముఖం పడుతుంది. ఉల్లిపాయలో అధికంగా ఉండే సల్ఫర్ జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది.
- కుదుళ్లు పొడిబారిపోవడం, అక్కడి చర్మం ప్యాచుల్లాగా రాలిపోవడం, చుండ్రు.. వంటి సమస్యల నుంచి విముక్తి పొందాలంటే ఉల్లిపాయ నూనె ఉపయోగించాల్సిందే. ఈ నూనెలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇలాంటి కుదుళ్ల సమస్యల్ని తగ్గించి జుట్టుఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం ఇప్పుడు చాలామందిలో కామనైపోయింది. అయితే ఉల్లిపాయ నూనె వాడిగే ఈ సమస్య తగ్గుతుందంటున్నారు నిపుణులు. ఈ నూనెలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లే దీనికి కారణమంటున్నారు.
- ఉల్లిపాయ నూనె క్యారియర్ ఆయిల్‌లా ఉపయోగపడుతుంది. అంటే ఏదైనా అత్యవసర నూనె వాడాలనుకున్నప్పుడు దాన్ని ఈ నూనెలో చేర్చుకొని ఉపయోగిస్తే.. రెండు నూనెల్లో ఉన్న సుగుణాలు కుదుళ్లకు, జుట్టుకు సంపూర్ణంగా అందుతాయి.
- ఉల్లిపాయ నూనె జుట్టుకు కండిషనర్‌లా కూడా ఉపయోగపడుతుంది. రోజూ ఈ నూనెతో మర్దన చేసుకుంటే కేశాలు పొడిబారిపోవడం, నిర్జీవమైపోవడం, గడ్డిలా మారిపోవడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టచ్చు.
- పేల సమస్య ఉన్న వారికీ ఈ నూనె మేలు చేస్తుందుంటున్నారు సౌందర్య నిపుణులు. అలాగే కుదుళ్లలో వచ్చేచ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లనూ ఈ నూనెతో తగ్గించుకోవచ్చుట.
- ఉదయాన్నే తలస్నానం చేయాలనుకున్న వారు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను కుదుళ్లు. జుట్టుకు పట్టించి రాత్రంతా అలాగే ఉంచుకోవాలి. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ❑

## చెలి చిట్కా

గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళదుంపలని ఉడికించిన నీటిని వేసి కడిగితే మెరిసిపోతాయి. ❑

# ఆవాకుతో ఆరోగ్యం

తాలింపులో వేసే అర చెంచా ఆవాలు కూర, చారుల రుచిని అమాంతం పెంచేస్తాయి. ఆవాల పొడి వేయడం వల్లే ఊరగాయ పచ్చళ్లు గొప్పగా ఘుమాయిస్తాయి. ఇలా మన ప్రాంతాల్లో ఆఆనలు ఎక్కువగానే ఉపయోగిస్తాం. కానీ ఆవాకు తినే అలవాటు పెద్దగా లేదు. నిజపానికి ఇది చాలా మంచిదంటున్నారు ఆహార నిపుణులు, పాలకూర, మెంతికూరల్లా ఆవాకు కూడా శ్రేష్ఠమైందని, వీలైనప్పుడల్లా ఏదో ఒక రూపంలో తినేందుకు ప్రయత్నించమని చెబుతున్నారు. ఆవాకును కంది, పెసర, శనగ పప్పులతో కలిపి వండొచ్చు. దీన్ని ఆలివ్ నూనెలో వేయించి.. కారం, ఉప్పు, వెల్లుల్లి, నిమ్మరసం వేస్తే సైడ్ డిస్ అయిపోతుంది. సలాడ్ రూపంలో అయి పిల్లలూ పెద్దలూ అందరికీ నచ్చేస్తుంది. ఉడికించి, ఉప్పు, నిమ్మరసంకలిపి తాగితే రుచికి రుచి, బలానికి బలం దీంతో చేసే బజ్జీలు పాలకూర పకోడీల్లానే ఘుమాయిస్తాయి. ఆవాకులో ఎ,బి1, బి3, బి6, సి,ఇ,కె విటమిన్లు, ప్రొటీన్లు, కాపర్.ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరరుగుతుంది. వ్యాధులను తరిమికొట్టే యాటీఆక్సిడెంట్స్ ఆవాకులో విస్తారంగా ఉన్నాయి. ఇది టైప్-2 డయాబెటిస్, గుండెజబ్బులను నిరోధిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తం గడ్డకుండా చేస్తుంది. ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కంటిచూపును మరుగుపరుస్తుంది. ఆవాకు మతిమరపును కూడా తగ్గిస్తుందని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. ఇన్ని లాభాలున్న ఈ ఆకును మనమూ తిందామా! ❑




# అల్యూమినియం ఫాయిల్‌తో ఉపయోగాలు

సిల్వర్ రోల్ లేదా పేపర్‌ని ఆహారాన్ని ప్యాక్ చేయడానికి మాత్రమే వినియోగిస్తున్నారా? దీంతో చాలా ప్రయోజనాలున్నాయి. అవేంటో తెలుసుకుందామా?

- కిచెన్‌లో కత్తెరలు, చాకులు కొంతకాలానికి అవి పదును కోల్పోతాయి. తిరిగి పదునెక్కాలంటేన ఈ సిల్వర్ కాగితాలని పొరలుగా ఉంచి.. వాటిని కత్తిరించడం లేదా కోస్తే సరి.
- వంటగట్టు బాగా జిడ్డుగా ఉందా? అల్యూమినియం ఫాయిల్‌ను ఉండలా చుట్టి జిడ్డుగా ఉన్న చోట రుద్దితే సరి.
- వైఫై యాంటీనా నుంచి సిగ్నల్ అందక ఇబ్బంది పడుతున్నారా? అయితే అల్యూమినియం పేపరును యాంటీనా దగ్గర ఉంచితే వైర్‌లెస్ సిగ్నల్స్ మెరుగుపడతాయి. పనికి అంతరాయం ఏర్పడదు.
- వంటగదిలో వంట యుపుటప్పుడె నూనె మరకలు పడి జిడ్డు పట్టేస్తుంటాయి. స్టౌ వెనక భాగంలో, పై సీలింగుకు కూడా దీనిని అంటించాలి. ఇది జిడ్డును గ్రహించడంలో సాయపడుతుంది. కొన్ని రోజుల తర్వాత మార్చుకుంటే సరి గోడలు పాడవకుండా ఉంటాయి.






- గార్డెన్‌లో ఎలుకల బెడద ఎక్కువగా ఉంటే అల్యూమినియం కవరును ముక్కలుగా కత్తిరించి, కుండీలోని మట్టిలో చుట్టూ పెట్టాలి. ఇలా చేస్తే ఎలుకలు, కీటకాలు మొక్కల దరికి చేరవు.
- వెండి వస్తువులను శుభ్రం చేయడానికి ఒక గిన్నెలో నీటిని వేసి అందులోనే చెంచా ఉప్పువేసి అల్యూమినియం కవర్‌ను కప్పి నీటిని మరగనివ్వాలి. తర్వాత ఆ నీటిలో వెండి పాత్రలను ఐదునిమిషాలు నాననిచ్చి మెత్తని స్క్రబ్బర్‌తో తుడిస్తే సరి. మెరుస్తాయి. ❑

ఆధ్యాత్మికం

# అరిషడ్వర్గాలు..



కామ, క్రోధ, లోభ, మద్య, మోహ, మాత్సర్యం ఈ ఆరు మనిషికి అసలైన శత్రువులు. ఈ అరిషడ్వర్గాలు మనిషిని ఎదగనీయకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచిస్తే మన ఇతరులతో పెంచుకుంటున్న వైరానికి, వ్యతిరేకతలకు కారణం మనమే అనిపిస్తుంది. మనలో ఏదో లోపం లేనిదే ఎవరితోనూ మనకు వైరుధ్యం ఏర్పడదు. కామ, క్రోధ, లోభ, మోహాల్ని వదలినవారే ఆత్మను తలుసుకోగలరు. ఆత్మజ్ఞానం లేనివారు నరకబాధలను అనుభవిస్తారు. అందుకే అరిషడ్వర్గాలను అదుపులో పెట్టుకోవాలి. కామం వల్ల రావణుడు నేల కూలాడు. క్రోధం వలన దుర్వాసుడు చెడిపోయాడు. లోభం వల్ల హిరణ్యాక్షుడు మరణించాడు. మొహం వలన భస్మాసురుడు బ్మమయ్యాడు. మదం వల్ల హిరణ్యకశిపుడు మట్టి కరిచాడు. మాతర్యం వల్ల దుర్యోదనుడు మరణిచాడు. అందుచేత ఈ ఆరింటినీ అదుపులో ఉంచుకోవాలి. మనిషి మనస్సుకు ఈ ఆరుగురే ప్రధాన శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులను చేసి చూపెడుతున్నాయి. మానవత్వం ఉన్న మనిషిలో రాక్షసత్వం నింపుతున్నాయి.

- కాయల నాగేంద్ర,



# తొలిరోజు ఆటలో జైస్వాల్ దూకుడు!

## ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించినయువబ్యాటర్

## ఆటముగిసే సరికి భారత్ 126 పరుగుల వెనుకబాటు

**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లాండ్‌కు భారత బ్యాటర్ యశస్విజైస్వాల్ బజ్‌బాల్ ఆటేంటో చూపించాడు. ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మొదటిరోజు ఇంగ్లండ్‌పై భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. పర్యాటక జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్‌చేసిన టీమిండియా ఆటముగిసే సమయానికి తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 23 ఓవర్లలో 119 పరుగులుచేసింది. క్రీజులో యశస్విజైస్వాల్ 76 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 70 బంతుల్లోనే తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. శుభ్‌మన్‌గిల్ 14 పరుగులతో క్రీజులో కొనసాగారు. ఓపెనక్ భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 24 పర్వాలేదనిపించాడు. తొలి బంతినుంచేయశస్వి దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. చాతడిని కట్టడిచేయడం ఇంగ్లండ్ బౌలర్ల వల్లకాలేదు. రోహిత్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేసాడు. భారత్ ఇంకా 127 పరుగులు మాత్రమే వెనకబడి ఉంది. ఇప్పటికే ఇంగ్లండ్ మూడు డిఆర్‌ఎస్‌లను వినియోగించుకోవడంగమనార్హం. అవన్నీ వృధా కావడంతో ఆజట్టు ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. యువబ్యాటర్ ఆపై ఇంగ్లండ్‌వంటిక ఠినమైన ప్రత్యర్థి అయినా సరే తన టి20 ఫారునమలాతో పర్యాటక జట్టు బజ్‌బాల్‌క్రికెట్‌కు సవాల్ విసిరాడు. తొలి రెండు ఓవర్లలో ఒక్క బంతినికూడా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఎదుర్కోనీయకుండా యశస్వినే ఆడేశాడు. రెండో ఓవర్‌లోనే రెండు సిక్స్‌లు కొట్టి తన ఉద్దేశ్యం ఏమిటో చెప్పేసాడు. అదేదూకుడు ఆటముగిసేవరకూ కొనసాగింది. జట్టుస్కోరు 80కి చేరుకుంటే అందులో యశస్వివే 53 పరుగులు కావడం విశేషం. రోహిత్ ఔట్ అయిన తర్వాత కఠినమైన బంతులను వదిలేసూనత అడపాదడపా బౌండరీలతో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. రెండోరోజు తొలిసెషన్‌లో కాసేపు క్రీజ్‌లో ఉంటే సెంచరీ కొంట్టడం ఆతడికి పెద్ద కష్టమేం కాదు. ఇక హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని పేరు. రెండోరోఎజు లేదా మూడోరెఓజునుంచి స్పిన్‌కు అనుకూలంగా మారుతుందని అంతా భావించారు. కానీ తొలిసెషన్‌నుంచేస్పిన్నర్ల ప్రభావంచూపించారు. అశ్విన్ 68 పరుగులిచ్చి మూడు, జడేజా 88 పరుగులతో మూడు వికెట్లు, అక్షర్‌పటేల్ 33 పరుగులిచ్చి రెండు వికెట్లు మొత్తంఎనిమిది వికెట్లు పడేసారు. ఇంగ్లండ్‌ఓపెనర్లు డకెట్ 35, జాక్‌నరకాలే 20, తొలివికెట్‌కు 55పరుగులుజోడించారు. దీనితో రంగంలోకి స్పిన్నర్లను దించిన రోహిత్‌మంచి ఫలితంసాధించాడు. అశ్విన్, జడేజా స్వల్ప వ్యవధుల్లో వికెట్లు తీసి భారత్‌కు బ్రేక్ అందించారు. బెయిర్‌స్టో 37, రూట్ 29 కుదురుకుని పరుగులుచేయడంతో ఒకదశలో ఇంగ్లండ్ 120/3 స్కోరుతో ఉంది. మళ్లీ స్పిన్నర్లు విజృంబించి వికెట్లుతీసారు. ఒక పక్క క్రీజులో పాతుకుపోయిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ 70 పరుగులచేసి అర్ధశతకం అధిగమించాడు. దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాడు. చివరికి బుమ్రా 28 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసి అద్భుతమైన బంతితో స్టోక్స్‌ను బౌల్డ్‌చేసి ఇన్నింగ్స్ ముగించాడు.

# ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు కోహ్లీ







**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ టీమ్ మాజీ సారధి, రన్నింగ్ మిషన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. ఇప్పటికే లెక్కలేనన్ని రికార్డులను తన పేరిట కైవసం చేసుకున్నాడు. సుమారు దశాబ్దంన్నర కాలంగా భారత క్రికెట్ బ్యాటింగ్‌కు వెన్నుముకగా ఉండి రికార్డుల సునామీ సృష్టిస్తున్న కింగ్ కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడుగా అరుదైన గౌవరాన్ని సంపాదించాడు. గత ఏడాదికి గాను కోహ్లీ ఐసీసీ మెన్స్ ఓడీఐ (వన్డే) క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) గురువారం ట్విట్టర్ ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన చేసింది. కోహ్లీకి ఈ అవార్డు రావడం ఇది నాలుగోసారి. తద్వారా కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో నాలుగు సార్లు ఈ అవార్డును సొంత చేసుకున్న తొలి క్రికెటర్‌గా నిలిచాడు.

గతంలో కోహ్లీ 2012, 2017, 2018 సంవత్సరాల్లో కూడా ఈ అవార్డును సంపాదించాడు. భారత్ క్రికెటర్లు శుభమన్ గిల్, మహ్మద్ షమీల నుండి గట్టి పోటీ ఎదుర్కొన్నా చివరికి అంతర్జాతీయ క్రికెట్ మండలి కోహ్లీకే ఈ అవార్డుకు ఎంపిక చేసింది. కాగా 2023లో కోహ్లీ వన్డేలో తన విశ్వరూపాన్ని చూపాడు. 27 మ్యాచ్‌లు ఆడిన విరాట్ 24 ఇన్నింగ్స్‌లలో 1,377 పరుగులు చేశాడు. బౌలర్‌గా ఒక వికెట్ తీయడంతో పాటు, ఫీల్డర్‌గా 12 క్యాచ్‌లు అందుకున్నాడు. అక్టోబరు, నవంబరు నెలో భారత్ వేదికగా ముగిసిన వడ్డే వరల్డ్ కప్‌లో అయితే కోహ్లీ ఆట నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఈ టోర్నీలో 11 ఇన్నింగ్స్‌లలో కోహ్లీ ఏకంగా 765 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో కోహ్లీ మూడు సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో అతడి బ్యాటింగ్ సగటు ఏకంగా 95.62గా ఉంది. ఈ టోర్నీలో కోహ్లీ వన్డేలలో సచిన్ ఖాతాలో ఉన్న 49 సెంచరీల రికార్డును అధిగమించి 50 సెంచరీలు పూర్తి చేశాడు.

**కిమిన్స్‌కు క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు**

కాగా కోహ్లీతో పాటు, మిగిలిన అవారులనూ అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించింది. గత ఏడాది ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు, యాషెస్ ట్రోఫీని అందించడంలో కీలక భూమిక పోషించిన ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్ సారధి పాట్ కమిన్స్‌కు ఐసీసీ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు దక్కింది. ఈ రేసులో కోహ్లీ కూడా నిలిచినా కమిన్స్‌కే వరించింది. ఆసిస్‌కే చెందిన టెస్ట్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు వరించింది. 2023లో ఖవాజా 13 మ్యాచ్‌లలో 1,210 పరుగులు సాధించాడు. రవిచంద్రన్ అశ్విన్, జో రూట్, ట్రావిస్ హెడ్ వంటి క్రికెటర్ల నుండి పోటీని తట్టుకుని ఖవాజా ఈ వార్డును సొంతం చేసుకోవడ విశేషం.

## డోప్ పరీక్షల్లో క్రికెటర్లపై నిషేధం విధించిన జింబాబ్వే

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** డోప్ పరీక్షలో దొరికిన ఇద్దరు ఆటగాళ్లపై జింబాబ్వే క్రికెట్ బోర్డు నిషేధం విధించింది. డోప్ పరీక్షలో పట్టుపడిన ఆల్ రౌండర్‌లు వెస్లీ మధేవెరె, బ్రాండన్ మవుతాపై నాలుగు నెలల పాటు నిషేధం విధస్తూ జింబాబ్వే క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా వీళ్ల మూడు నెలల జీతంలో సగం కోత వేయనున్నట్లు తెలిపింది. ఈ నెల నుండి నిషేధం అమల్లోకి వస్తుందని క్రికెట్ బోర్డు వెల్లడించింది. డోప్ పరీక్షలో దొరికపోయిన మరో ఆటగాడు కెవిన్ కసుంజాను ఇప్పటికే అన్న క్రికెట్ కార్యకలాపాల నుండి తప్పించింది. అతడు త్వరలోనే క్రమ శిక్షణ కమిటీ ముందు హాజరుకానున్నాడు. ఆ తర్వాతే అతడిపై నిషేధం విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం వెస్లీ, మవుతా లు రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. అక్కడ ఈ ఇద్దరినీ జింబాబ్వే క్రికెట్ వైద్య సిబ్బంది పర్యవేక్షించనున్నారు. అక్కడ ఈ ఇద్దరు క్రికెటర్లు కఠినమైన శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వీళ్లు ఆ నిషేధిత డ్రగ్ వాడడం మానేశారు. అందుకని వాళ్లపై కొన్ని నెలల మాత్రమే నిషేధ విధించామని ఈ సందర్భంగా జింబాబ్వే క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. వెస్లీ జింబాబ్వే తరపున అన్ని ఫార్మట్లలో కలిపి 98 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఆల్ రౌండర్ స్వదేశంలో డిసెంబరు నెల 10వ తేదీన ఐర్లాండ్‌తో చివరి టీ 20 ఆడాడు. ఇక యంగ్‌స్టర్ మవుతా మాత్రం 26 వన్డే మ్యాచ్‌ల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడంతే.



## నేనెక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదు

### బాక్సర్ మేరీకోమ్ క్లారిటీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తాను ఆటకు ఎక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదని స్టార్ బాక్సర్ మేరీకోమ్ స్పష్టం చేసింది. తాను రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు వస్తున్న వార్తలపై స్పందిస్తూ వాటిలో నిజం లేదని వెల్లడించింది. ఆటకు వీడ్కోలు పలికినట్లు తాను ఎక్కడా చెప్పలేదని పేర్కొంది. "నేను రిటైర్మెంట్ ప్రకటించినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అవన్నీ అబద్ధం. నేను అటువంటి ప్రకటన ఏదీ చేయలేదు. ఆటకు గుడ్ బై చెప్పాలనుకున్నప్పుడు నేనే మీడియా ముందుకు వచ్చి చెబుతా. రీసెంట్‌గా ఓ స్కూల్ ఈ వెంట్‌లో పాల్గొన్నప్పుడు పిల్లలను ప్రోత్సహిస్తూ నాకు స్పోర్ట్స్‌లో ఇంకా అనేక ఘనతలు సాధించాలని ఉంది. కానీ ఏజ్ లిమిట్ వల్ల నేను ఒలింపిక్స్‌లో పాల్గొనే చాన్స్ లేదు. అయినప్పటికీ నేను నా ఫిట్‌నెస్‌పైనే దృష్టి సారిస్తున్నా అని చెప్పారు. దాన్ని ఈ విధంగా అర్థం చేసుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించాల్సి వచ్చినప్పుడు అందరికీ చెబుతా" అని మేరీకోమ్ చెప్పింది. కాగా 41 ఏళ్ల మేరీ కోమ్ రెండు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో కొనసాగుతోంది. 2001లో అరంగేట్రం చేసిన ఈ మణిపూర్ బాక్సర్ తన కెరీర్‌లో పలు అత్యుత్తమ పురస్కారాలు అందుకుంది. 2003లో అర్జునా అవార్డు అందుకున్న మేరీకోమ్ 2009లో భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డుతో సత్కరించింది. దీంతోపాటు 2006లో పద్మ శ్రీ అవార్డు, 2013లో పద్మ భూషణ్, 2020లో పద్మ విభూషన్ అవార్డులు దక్కాయి. మరోపక్క బాక్సింగ్‌లో ఎవరికీ సాధ్యం కాని రీతిలో మేరీకోమ్ విజయాలు సాధించింది. కెరీర్‌లో ఏకంగా ఐదుసార్లు ఆసియా చాంపియన్, ఆరుసార్లు 2005, 2006, 2008, 2010, 2018 సంవత్సరాల్లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. 2014 ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలిసారి పసిడి పతకానిన సాధించి పెట్టింది. 2010 తర్వాత కెరీర్‌లో చినన బ్రేక్ తీసుకున్న మేరీ 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గి సత్తా చాటింది. 2022 కమాన్‌వెల్త్ పోటీల సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీకోమ్ గాయపడింది. ప్రాక్టీస్‌లో ఆమె మోకాలికి గాయమైంది. ఇక అప్పటి నుండి మేరీ బరిలోకి దిగ లేదు.

# వాణిజ్యం

## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జనవరి 25:** గడచిన నాలుగు రోజులుగా పసిడి ధరలు దేశంలో క్షీణతను నమోదు చేస్తున్నాయి. దీంతో పసిడి ప్రియులు పెళ్లిళ్ల వంటి శుభకారానయలకు అవసరమైన ఆభరణాలను షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. గురువారం 22క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.50 మేర తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,300, ముంబైలో రూ57,700, ఢిల్లీలో రూ.57,850, కోల్‌కతాలో రూ.57,700, కేరళలో రూ.57,700, వడోదరలో రూ.,57,700, జైపూర్‌లో రూ.57,850, కోయం బత్తూరులో రూ.58,300, మంగళూరులో రూ.57,700, నాసిక్‌లో రూ.57,730, బళ్లారలో రూ.57,700,గురుగావ్‌లో రూ.57,850, నోయిడాలో రూ.57,850, అయోధ్యలో రూ.57,850గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.50 మేర తగ్గుదలను నమోదు చేసింది. చెన్నైలో రూ.63,600, ముంబైలో రూ.62,950, ఢిల్లీలో రూ.63,100, కోల్‌కతాలో రూ.62,950, కేరళలో రూ.62,950, వడోదరలో రూ.63వేలు, జైపూర్‌లో రూ.63,100, కోయం బత్తూరులో రూ.63,600, మంగళూరులో రూ.62,950, నాసిక్‌లో రూ.62,980, బళ్లారిలో రూ.62,950, గురుగావ్‌లో రూ.63,100, నోయిడాలో రూ.63,100, అయోధ్యలో రూ.63,100గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,700గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.62,950గా ఉంది. ఇదే క్రమంలో వెండి కేజీ ధర రూ.77,500గా కొనసాగుతోంది.



## సెన్సెక్స్, నిఫ్టీలకు మరోసారి నష్టాలు

**ముంబై, జనవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్,నిఫ్టీల్లో అమ్మకాల ఒత్తిడి పెరిగి మరో సారి నష్టాలు చవిచూసాయి. ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు సూచీల నష్టాలకు కారణమయ్యాయి. టెక్ మహీంద్రా నిరాశాజనక ఫలితాలు ఇతర ఐటిషేర్లపైనా ప్రభావంచూపించింది. ఒకదశలో భారీ నష్టాల్లోకి వెళ్లిన సూచీలు చివరిలో కొనుగోళ్ల మద్దతుతో గట్టెక్కాయి. ఉదయం 71,022.10 పాయింట్ల వద్ద ప్రారంభం అయిన సూచీలు సెన్సెక్స్‌పరంగా రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 70,319.04 వద్ద కనిష్టం సూచించిన సూచి చివరిలో కొనుగోళ్ల మద్దతుతో కొంత మెరుగుపడింది. చివరికి 3590.64 పాయింట్ల నష్టంతో 70,700.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 101.35 పాయింట్ల నష్టంతో 21,352.60 వద్ద ముగిసింది. ఇక డాలరుతో రూపాయి విలువ 83.12గా ఉంది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్‌షేర్లు లాభపడ్డాయి. బలహీన ఫలితాలు వెల్లడించిన టెక్ మహీంద్రా షేర్లు ఒక దశలో ఆరు శాతం మేర క్షీణించాయి. ఇతర ఐటి స్టాక్స్ ప్రభావం కూడా ఉంది. మరో వైపు అమెరికా బాండ్ రాబడులు పెరగడం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు కొనసాగడం సూచీలపై ప్రభావం చూపింది. డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేటితో ముగుస్తున్నా లాంగ్ వీకెండ్ కారణంగా ట్రేడర్లు పొజిషన్లు తీసుకోడంతో అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మరో కారణంగా నిలిచింది. ఆసియా మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిసాయి. యూరోప్ మార్కెట్లలో కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్‌క్రూడ్ 81.13 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 2018 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## రూ.500 కోట్లు విలువైన షేర్లు గిఫ్ట్ విప్రో!

**ముంబై, జనవరి 25:** విప్రో ప్రస్తుతం దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న సంస్థ ఇతర వ్యాపారాలను కూడా కొనసాగిస్తోంది. ఐటి కంపెనీ స్థాపించిన వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ తాజాగా సంచలననిర్ణయం తీసుకున్నారు. రూ.500 కోట్లు విలువైన షేర్లను బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇది కంపెనీ మొత్తం ఈక్విటీ షేర్లలో దాదాపు 0.2 శాతం మాత్రమే. వీటిని తన ఇద్దరు కుమారులైన రిషద్, తారిఖ్‌లకు అందిస్తున్నట్లు స్టాక్ మార్కెట్లకు వెల్లడించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రేమ్‌జీ తన ఇద్దరు కుమారులకు ఒక్కొక్కరికి 51 లక్షల విప్రో ఈక్విటీ షేర్లను తాజా గిఫ్ట్ రూపంలో అందించినట్లు వెల్లడైంది. ప్రస్తుతం కుమారులు రిషద్ ప్రేమ్‌జీ విప్రోచైర్మన్‌గా కొనసాగుతుండగా, విప్రో ఎంటర్‌ప్రైజెస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తారిఖ్‌ప్రేమ్‌జీ ఉన్నారు. తాజా బదిలీ తర్వాత అజీమ్‌ప్రేమ్‌జీకి కంపెనీలో 4.3శాతం, రిషద్ అండ్ తారిఖ్‌లకు 0.03శాతం చొప్పునవాటాలున్నాయి. గతవారం విప్రోకంపెనీ తన మూడోత్రైమాసిక ఆర్థికఫలితాలను వెలువరించింది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న వ్యాపారమందగమనం నేపథ్యంలో కంపెనీ మార్కెట్లు ఊహించిన అంచనాలను అందుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం స్టాక్ ధర ఎన్‌ఎస్‌ఇలో స్వల్ప నష్టంతో రూ.473.80 వద్ద ట్రేడింగ్ కొనసాగించింది.

## 3 లక్షల కోట్ల డాలర్ల క్లబ్‌లోకి మైక్రోసాఫ్ట్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు దాటింది. ప్రపంచంలో ఈ కీలక మైలురాయిని దాటిన రెండో కంపెనీ ఇది. కంపెనీ షేరు విలువ బుధవారం 1.3 శాతానికిపైగా పెరిగి 404 డాలర్లకు చేరడంతో ఈ రికార్డు నమోదైంది. ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ గతేడాది జూన్‌లో మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ సాధించిన తొలి కంపెనీగా నిలిచింది. బుధవారం ఓ దశలో ఆపిల్‌ను దాటేసిన మైక్రోసాఫ్ట్, షేర్లు కుంగడంతో తిరిగి దిగొచ్చింది. 2023లో మైక్రోసాఫ్ట్ షేరు ధర 57శాతానికిపైగా పుంజుకుంది. ఆ జోరు ఈ యేడాది కూడా కొనసాగుతోంది. జనవరిలో ఇప్పటి వరకు ఏడు శాతానికిపైగా లాభపడింది. అదే సమయంలో నాస్‌డాక్ 100 సూచీ 4.6శాతం పెరిగింది. కృత్రిమ మేధపై మైక్రోసాఫ్ట్ పెట్టుబడులే స్టాక్ రాణించడానికి కారణమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఓపెన్ ఏఐతో కలిసి ఇప్పటికే ఈ కంపెనీ కొత్త ఏఐ టూల్స్‌ను తీసుకొచ్చిన విషయం విదితమే. రానున్న రోజుల్లో మరిన్ని అత్యాధునిక ఏఐ ఆవిష్కరణలపైనా పరిశోధనలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కంపెనీ పనితీరుపై బలమైన విశ్వాసంతో ఉన్నారని నిపుణుల అంచనా. త్వరలో మైక్రోసాఫ్ట్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనుంది.





## మూడు రెట్లు పెరిగిన పిఎన్‌బి నికరలాభం

**ముంబై, జనవరి 25:** పంజాబ్ నేషనల్ బ్యాంకు మూడోత్రైమాసికంలో మంచి లాభాలు ఆర్జించింది. మూడురెట్లు పెరిగి 2223 కోట్ల రూపాయలు ఆర్జించినట్లు బ్యాంకు ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో బ్యాంకు కేవలం 629 కోట్లు మాత్రమే ఆర్జిస్తే ఈఏడాది మూడురెట్లు పెరిగాయి. బ్యాంకు మొత్తం ఆదాయం 29,962 కోట్ల రూపాయలుగా ఉంది. అదేగత ఏడాది ఇదే కాలంలో 25,722 కోట్లరూపాయలకు చేరింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం కూడా 22,384 కోట్లనుంచి 27,289 కోట్ల రూపాయలకు పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 6.24శాతంపెరిగి డిసెంబరు త్రైమాసికంలో మంచి పరిపుష్టినిసూచించాయి. అదే గత ఏడాది మూడో త్రైమాసికంలో 9.76 శాతంగా ఉంది. అలాగే నికర నిరర్థక ఆస్తులు లేదా రానిబాకీలు కూడా 3.30 శాతం నుంచి 0.96 శాతానికి దిగివచ్చాయని బ్యాంకు తెలిపింది. బ్యాంకు చేపట్టిన ఆర్థిక క్రమశిక్షణ, హేతుబద్ధీకరణ కార్యాచరణ మంచి ఫలితాల నిచ్చింది.




## జెఎస్‌డబ్ల్యు నికరలాభం రూ.2450 కోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 25:** ప్రైవేటు రంగంలోని ఉక్కుకర్మాగారం జెఎస్‌డబ్ల్యు నికర లాభాలు మూడో త్రైమాసికంలో ఐదురెట్లు పెరిగాయి. సజ్జన్ జిందాల్ ఆధ్వర్యంలోని కంపెనీ 417శాతం పెరిగి 2450 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణులు 2170.4 కోట్లకుపైగా రాబడుతుందన్న అంచనాలను అధిగమించి కంపెనీ లాభాలు నమోదుచేసింది. కార్యకలాపాల ద్వారా రాబడులు 7.2శాతం పెరిగి 41,940 కోట్లకు చేరాయి. అదే ప్రైవేటు నిపుణులు 42,774.5 కోట్ల వరకూ రావచ్చుని అంచనా వేస్తే రమారమి సమీపంలోకి వచ్చాయి. నిర్వహణ లాభాలు 57.9శాతం పెరిగి 7180 కోట్లకు చేరాయి. వడ్డీ, తరుగుదల ఇతరత్రా తీసివేయక ముందు మార్జిన్ 550బేసిస్ పాయింట్లు పెరిగి 17.11శాతంకు చేరింది. గతఏడాది ఇదేకాలంలో 11.61శాతంగా ఉంది. నికరలాభం 4176శాతం పెరిగి 2450 కోట్లకు చేరింది.




కంపెనీ ఆర్థికఫలితాలు వెల్లడించడంతో బెంచ్‌మార్క్ బిఎస్‌సి షేర్లు జెఎస్‌డబ్ల్యు పరంగాచూసేనత 0.68శాతం పెరిగాయి.

## 6% పెరిగిన ఎస్‌బిఐ లైఫ్ నికర లాభం

**ముంబయి, జనవరి 25:** ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీమూడో త్రైమాసికంలో నిపుణుల అంచనాలను మిస్ అయింది. కంపెనీ కొత్త బిజినెస్ మార్జిన్ 40 బేసిస్ పాయింట్లు తగ్గింది. ప్రైవేటు బీమా కంపెనీ నికర లాభం ఆరుశాతం పెరిగి 322కోట్లకు చేరింది. మార్కెట్‌నిపుణులు మాత్రం 430 కోట్ల వరకూ రావచ్చుని అంచనాలువేసారు. కంపెనీ నికర ప్రీమియం 22,316 కోట్ల రూపాయలు ఆర్జించింది. గత ఏడాది కంటే 16శాతం పెరిగింది. రాబడులు 46శాతం పెరిగి 38,803 కోట్లకు చేరాయి. కొత్త బిజినెస్‌పరంగా చూస్తే భవిష్యత్తు లాభాలు కొత్త వ్యాపారపరంగా ఈ కాలంలో 11శాతంపెరిగి 1680 కోట్లుగా ఉంటుందని అంచనా. విఎన్‌బి మార్జిన్ 27.8 నుంచి 27.4శాతానికి క్షీణించింది. తొమ్మిదినెలల కాలానికిగాను నిర్వహణ వ్యయాల నిష్పత్తి 5.2 శాతం నుంచి 5.1శాతంగా ఉంది. కమిషన్ నిష్పత్తి 4.5శాతం నుంచి 4.8శాతానికి పెరిగింది. మొత్తంగా చూస్తే వ్యయనిష్పత్తి 20 బేసిస్ పాయింట్లుపెరిగి 9.9శాతానికి చేరింది. ఈక్విటీపై రిటర్నులు 10.4శాతం నుంచి 10.5శాతానికి పెరిగింది. ఇక నిర్వహణలో ఉన్న ఆస్తులు కూడా 24శాతం పెరిగి 3.7 లక్షల కోట్లకు చేరాయి. ఎస్‌బిఐ లైఫ్ షేర్లు 3.15శాతం దిగువన అంటే 1366.55 చొప్పున ట్రేడ్ అయ్యాయి.

## హెచ్‌పిసిఎల్ లాభం రూ.529 కోట్లు

**ముంబై, జనవరి 25:** ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు సంస్థ హెచ్‌పిసిఎల్ తాజాగా గురువారం తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదలచేసింది. ఈ క్రమంలో కంపెనీ తన ఇన్వెస్టర్లను పూర్తిగా నిరాశకు గురిచేసింది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ కంపెనీ. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలంలో కంపెనీ నికర లాభం రూ.529కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఇది సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.5,118 కోట్ల కంటే 89.6 శాతం తక్కువ కావడం విశేషం. దీంతో పెట్టుబడిదారులు కంపెనీ పనితీరుపై పూర్తి నిరాశను వ్యక్తం చేస్తున్నారు. అయితే గత యేడాది ఇదే కాలంలో కంపెనీ నికరలాభం రూ.172కోట్లతో పోలిస్తే ప్రస్తుతం 207 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడైంది. 2024 త్రైమాసికంలో హెచ్‌పిసిఎల్ ఇండిపెండెంట్ మొత్తం ఆదాయం 15.5 శాతం పెరిగి రూ.1.02 లక్షల కోట్ల నుంచి రూ.1.18 లక్షలకోట్లకు చేరుకుంది. యేడా ప్రాతిపదికన ఆదాయ వృద్ధి 2శాతం పెరిగి రూ.1.16 లక్షల కోట్లకు చేరుకుంది. త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం అంటే వడ్డీ పన్ను లకు ముందు ఆదాయాలు 73.7శాతం క్షీణించి రూ.8,217 కోట్ల నుంచి రూ.2,163కోట్లకు తగ్గింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.